# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

శుక్రవారం, మార్చి 20, 2015

**FRIDAY, THE 20TH MARCH, 2015**

14వ శాసన సభ 4వ సమావేశం, వాల్యూం- 7 నంబరు-5

**14TH L.A. IV SESSION, VOL-7 NO.-5**

శక సంవత్సరం-1936, ఫాల్గుణ -30

**30- Phalguna, 1936 – S.E.**

శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు- 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS, NAMPALLY**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | : | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | : | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>డా. వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

– – –

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**(14వ శాసన సభ)**
**(నాల్గవ సమావేశము: పదవ రోజు)**

**శుక్రవారం, మార్చి 20, 2015**
**సభ ఉ.గం.09.00.లకు ప్రారంభమైనది**
**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

--------------

## విషయ సూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభ సమావేశం (ఉ.గం.9.00.) | ..... | 5 |
| 2. | నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు మరియు సమాధానములు | ..... | 5-29 |
| 3. | సభ సమక్షంలో ఉంచబడిన పత్రాలు | ..... | 29 & 30 |
| 4. | జీరో అవర్ | ..... | 30-50 |
| 5. | 344 నిబంధన కింద రాష్ట్రంలోని కరువు పరిస్థితులపై చర్చ | ..... | 50-88 |
| 6. | ఆర్థిక ప్రతిపాదనలు | ..... | 88-90 |
| 7. | సభ వాయిదా | ..... | 90 |

**అనుబంధం**

I) కోత ప్రతిపాదనలు సభకు సమర్పణ(1-61)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

హైదరాబాద్

**శుక్రవారం 20వ తేదీ, మార్చి 2015**

* * *

**(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

* * *

**MR.SPEAKER: Now, the Question Hour. Q.No.861 is deemed to have been answered.**

**LAQ.NO.861 (Starred) (91)** Sri Pochimareddy, MLA
Sri Ravindranath Reddy, MLA

**Will the Minister for Labour and Employment be pleased to state:**

a) The number of Beedi workers in the State;

b) Whether there is any proposal with the Government to sanction a pension of Rs.1000/- to the Beedi Workers at the age of 50 years; and

c) If so, the details thereof; and the time by which the said pension will be paid to such Beedi workers?

**MINISTER FOR LABOUR AND EMPLOYMENT DEPARTMENT (SRI K.ATCHENNAIDU GARU)**

a) 4,494.

b) No, Sir.

c) Does not arise.

**MR.SPEAKER: Q.No.923. Minister for Social Welfare and Empowerment.**

**LAQ.NO.923 (Starred) (92)** Sri Aithabathula Anandarao, MLA

**Will the Minister for Social Welfare & Empowerment and Tribal Welfare & Empowerment be pleased to state:**

a) Whether it is a fact that the maintenance of building SC Study Circle and matters relating to teaching in the said circle were neglected by the previous Government in the State.

b) Whether it is also a fact that only buildings have been constructed leaving the matters relating to teaching and men facilities to donors, and

c) If so, whether the Government will take corrective measures in this regard?

**MINISTER FOR SOCIAL WELFARE (EDN.1) DEPARTMENT (SRI K.RAVELA KISHORE BABU GARU)**

a) No, Sir.

b) No, Sir.

c) Does not arise.

శ్రీ కూన రవికుమార్ (ఆముదాలవలస): అధ్యక్షా, రాష్ట్రం విడిపోకముందు ఏ.పీ.స్టడీ సర్కిళ్ళ పరిస్థితి ఒకటైతే, రాష్ట్రం విడిపోయిన తరువాత ప్రధానంగా ఏ.పి.స్టడీ సర్కిల్‌లో చాలామంది పేద విద్యార్థులను ఐ.ఏ.ఎస్., గ్రూప్–1 సర్వీసెస్ కోసం వారిని ప్రిపేర్ చేసే విధంగా తయారు చేయాల్సినటువంటి అవసరమున్న ప్రస్తుత పరిస్థితుల్లో, ప్రభుత్వం తీసుకోబోయే చర్యలేమిటి? ఏరకంగా ఫెసిలిటేట్ చేయబోతున్నాము? ఏరకంగా విద్యార్థుల విద్యా నైపుణ్యాలను పెంచే విధంగా స్టడీ సర్కిల్స్‌ను తీర్చిదిద్దబోతున్నాం? ఆ పూర్తి వివరాలు తెలియజేయాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బగ్గు రమణమూర్తి(నర్సన్నపేట)ః అధ్యక్షా, గడచిన ప్రభుత్వాల్లో ఎస్సీ, ఎస్టీల పేర్లు చెప్పుకుని ఓట్లు సంపాదించి, రాజ్యాన్ని వెలగబెట్టారు గానీ, వాళ్ళకు మెరుగైన విద్యావకాశాలు కల్పించాలని గానీ, వాళ్ళను ఉన్నతమైన స్థానాల్లో కూర్చోబెట్టాలన్న ఆలోచన గానీ గత ప్రభుత్వాలకు లేవు. స్వర్గీయ ఎన్టీరామారావు గారు, మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్ర బాబునాయుడు గారు గతంలో ఎస్సీ, ఎస్టీలకు స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేసి, గ్రూప్-1, గ్రూప్-2 సర్వీసులలో వారికి అవకాశాలు కల్పించేందుకు వారికి సరైన కోచింగ్స్ ఇప్పించి, వారు నిలద్రొక్కు కునే విధంగా కార్యక్రమాలు చేసిన విషయం గతంలో జరిగింది. గడచిన ప్రభుత్వాలు అణగారిన వర్గాల కోసం ఉద్దేశింపబడిన స్టడీ సర్కిల్స్‌ను గాలికి వదిలేసి సక్రమంగా స్టడీ సర్కిళ్ళను నడపలే దనే విషయం వాస్తవమేనా అని మంత్రిగారిని అడుగుతూ, వాటి పనితీరుని మెరుగుపరచవల సిందిగా, తమద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వి.రామకృష్ణబాబు (విశాఖపట్నం-ఈస్ట్)ః అధ్యక్షా, విశాఖ నగరంలో ఏపీ స్టడీ సర్కిల్ గానీ, బీసీ స్టడీసర్కిల్ గానీ, అన్నీ అద్దె నివాసాల్లో ఉండడం జరిగింది. గత ప్రభుత్వంలో కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. ఏపీ స్టడీ సర్కిల్ రిషికొండ దగ్గర నాలుగు ఎకరాల స్థలం ఎన్నో సంవత్సరాలుగా ఉంది. దానిలో స్వంత భవనం నిర్మించాలని కూడా కోరడం జరిగింది. అప్పట్లో ఆ భవనం కోసం రూ.5కోట్లు కేటాయించడమే కాకుండా, టెండర్లు కూడా పిలవడం జరిగింది. మాకు తెలిసిన సమాచారం ప్రకారం, ఆ టెండరు వేసిన వ్యక్తి మరణించిన కారణంగా, ఆ పనులు మొదలు కాలేదు. దయచేసి, వెంటనే ఆ నిర్మాణాన్ని చేపట్టాలని మీద్వారా మంత్రిగారిని కోరుకుంటున్నాను.

శ్రీ బి.చిరంజీవులు(పార్వతిపురం)ః అధ్యక్షా, గౌరవ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు గారి నేతృత్వంలో ఎస్సీ, ఎస్టీ తాలూకు రెసిడెన్షియల్ స్కూల్స్, సంక్షేమ పథకాలు, స్టడీసర్కిల్స్ గానీ... ఆనాటి నుండి నేటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడి గారి వరకు కూడా కొనసాగాయి. అయితే, గత పది సంవత్సరాలుగా పరిపాలన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం దుర్నీతి వల్ల ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి పనిచేసినటువంటి రెసిడెన్షియల్ స్కూల్స్, స్టడీ సర్కిల్స్, వసతి గృహాలు నిర్వీర్యమైన పరిస్థితి కనిపిస్తోంది. అందుచేత, ప్రస్తుత గౌరవ మంత్రిగారు ఈ సాంఘిక సంక్షేమం కోసం ఏర్పాటైన స్టడీ సర్కిల్స్‌గానీ, సాంఘిక సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలేమిటని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మంత్రిగారూ.

శ్రీ రావెల కిశోర్ బాబు(ప్రత్తిపాడు)ః అధ్యక్షా, నేను కూడా హాస్టల్లో, ఏపీ స్టడీ సర్కిల్‌లో చదువుకుని, 1987వ సంవత్సరంలో ఐ.ఏ.ఎస్. పరీక్ష వ్రాసి, 25సంవత్సరాలపాటు కేంద్ర ప్రభుత్వ సర్వీసులో ఉండి, అదే ఏపీ స్టడీ సర్కిళ్ళను ఇంకా అభివృద్ధి చేసే అవకాశం గౌరవ

ముఖ్యమంత్రి గారు శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు నాకు కలుగజేసినందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ స్టడీ సర్కిళ్ళను 1980లో స్థాపించడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సివిల్ సర్వీసెస్ కోర్సులు చదవడానికి అవకాశాలు ఇవ్వడానికి ఏర్పాటు చేయబడిన ఈ స్టడీ సర్కిల్స్ ద్వారా అనేక మంది విద్యార్థినీ, విద్యార్థులు చదువుకుని, నాలాగా ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్. సర్వీసెస్‌కు ఎంపికకావడం జరిగింది. అంతేకాకుండా, బ్యాంక్ ఎగ్జామ్స్‌కి, ప్రొబేషనరీ ఆఫీసర్స్‌గా సెలక్ట్ కావడానికీ, క్లరికల్ ఎగ్జామ్స్‌గానీ, స్టాఫ్ సెలక్షన్ కమీషన్ ఎగ్జామ్స్‌కి గానీ, గ్రూప్–1 సర్వీసెస్‌కు గానీ, గ్రూప్–2ఎ గానీ.. వీటన్నిటికీ శిక్షణ ఇచ్చేందుకు గాను కొత్త రాష్ట్రంలో విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి పట్టణాల్లో మూడు స్టడీసర్కిల్స్ ఉన్నాయి.

గత ప్రభుత్వాలు అన్ని వ్యవస్థలనూ కుప్పకూల్చిన విధంగా, ఈ దళిత, గిరిజన సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన వ్యవస్థలను కూడా నాశనం చేసిన మాట వాస్తవం. అయితే గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత, ఈ విషయం గురించి కూలంకషంగా అధ్యయనం చేసి, చర్చించి, విశ్లేషించి, అనేక సమీక్షలు, సమావేశాలు జరిపించి ఒక చారిత్రాత్మకమైనటువంటి నిర్ణయం తీసుకుని ఒక కొత్త పథకాన్ని అమలులోకి తీసుకువచ్చినటువంటి ఘనత గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి దక్కింది.

...

ఇది భారతదేశంలోనే వినూత్నమైన ప్రయోగం. గతంలో ఏపీ స్టడీ సర్కిల్స్‌లో నేను చదువుతున్నప్పుడు కోచింగ్ ఇచ్చే మేధావి 'రావు' గారు అనే వ్యక్తి ఉండేవారు. ఆయన చనిపోయిన తరువాత ఏపీ స్టడీ సర్కిల్స్‌లో సరైన సిబ్బంది లేరు. ఏపీ స్టడీ సర్కిల్స్‌కు భవనాలు, విద్యార్థులకు స్టైపెండ్ ఇస్తున్నారు, అన్ని వసతులూ ఉన్నాయి. శిక్షణ ఇచ్చే నిష్ణాతులు లేక ఏపీ స్టడీ సర్కిల్స్ ఫలితాలు సాధించిలేని పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు 'ఎన్టీఆర్ విద్యోన్నతి' అనే నూతన పథకాన్ని ప్రవేశపెట్టారు. ఇది చారిత్రాత్మకమైన, భారతదేశంలో ఏ రాష్ట్రం అమలు చేయలేనటువంటి పథకం. ఈ పథకాన్ని మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలో అమలులోకి తీసుకొచ్చాం. ఈ పథకం ముఖ్య ఉద్దేశం భారతదేశంలోనున్న ఢిల్లీ, బాంబే, అలహాబాద్, చెన్నై, హైదరాబాద్ రాష్ట్రాలలో ప్రఖ్యాతిగాంచిన ఐఏఎస్, ఐపీఎస్ కోచింగ్ సెంటర్లలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలనే గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకున్నారు. భారతదేశంలో ఈ పథకం ఉదాహరణతో కూడిన స్ఫూర్తిదాయకం.

ఈ పథకం వివరాలు ఏమంటే భారతదేశంలో ప్రఖ్యాతిగాంచిన సివిల్ సర్వీసెస్ సెంటర్స్‌లలో ఉదాహరణకు, వాజీరాం సెంటర్, విశాఖపట్నంలోనున్న డిక్ ఇన్స్టిట్యూషన్, హైదరాబాదులోనున్న హైదరాబాద్ స్టడీ సర్కిల్, ట్రీ స్టడీ సర్కిల్, రావుస్ స్టడీ సర్కిల్, ఉపేంద్ర ఐఏఎస్ స్టడీ సర్కిల్‌లలో మన విద్యార్థులకు కోచింగ్, స్టైపెండ్ ఇప్పించి, ఫీజులుకట్టి అవసరమైతే

ఢిల్లీకి వెళ్ళిరావడానికి విమాన ఖర్చులు ఇవ్వడం లాంటి వివరాలు ఈ పథకంలో పొందుపరచడం జరిగింది.

గౌరవ శాసనసభ్యులు రామకృష్ణుడు గారు అడిగినట్లు విశాఖపట్నంలో స్టడీ సర్కిల్ భవన నిర్మాణానికి నాలుగున్నర కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయి. కాంట్రాక్టర్ చనిపోవడం వల్ల టెండర్ రద్దు అయింది. త్వరలోనే టెండర్‌ను మరలా పిలిచి నాలుగున్నర కోట్ల రూపాయలతో స్టడీ సర్కిల్‌ను నిర్మిస్తాం.

ఏపీ స్టడీ సర్కిల్స్ పునర్వ్యవస్థీకరణ చట్టం పదవ షెడ్యూల్‌లో ఉన్నది. హైదరాబాదు బంజారాహిల్స్‌లో ఏపీ స్టడీ సర్కిల్‌ఉంది. దాని ప్రక్కనే బాలికలకు స్టడీ సర్కిల్ నిర్మాణం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 130 మంది విద్యార్థులకు ఏపీ స్టడీ సర్కిల్‌లో ప్రవేశం దొరికింది. దళిత, గిరిజనుల అభివృద్ధికి, సంక్షేమానికి అన్ని రకాల చర్యలు తీసుకొని ఈ సమాజంలో వారిని గౌరవప్రదంగా, వారి జీవన ప్రమాణాలు పెంపొందించి అభివృద్ధి పథంలో, ప్రగతిపథంలో ముందుకు తీసుకువెళ్ళాలనే చిత్తశుద్ధితో చంద్రబాబు గారి నాయకత్వంలో ప్రభుత్వం కృషిచేస్తుంది.

MR.SPEAKER: Ravi Kumar Garu.

శ్రీ కూన రవికుమార్(ఆముదాలవలస): అధ్యక్షా, ఏపీ స్టడీ సర్కిల్ హైదరాబాదులో ఉండిపోయింది. రాష్ట్ర విభజన తరువాత పదవ షెడ్యూల్‌లో ఉన్న వాటికి సంబంధించి జరగాల్సిన ప్రక్రియ మనం ఎప్పటిలోగా పూర్తిచేసుకుంటాము? ఏపీ స్టడీ సర్కిల్స్‌ను ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుకొనే విధంగా ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా? ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏపీ స్టడీ సర్కిల్స్‌ను ఏ ప్రాంతంలో పెట్టబోతున్నారు. ఉత్తరాంధ్రలో ఏపీ స్టడీ సర్కిల్‌ను ప్రారంభించుకుంటే బాగుంటుందని ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను. ఎందుకంటే విశాఖపట్నం ఆర్థిక రాజధాని కాబోతున్నది కనుక విశాఖపట్నంలో ప్రారంభించుకుంటే బాగుంటుంది. దీనిని ప్రభుత్వం పరిశీలించాలని నేను కోరుతున్నాను.

MR.SPEAKER: Minister Garu.

శ్రీ రావెల కిశోర్‌బాబు(ప్రత్తిపాడు): అధ్యక్షా, పదవ షెడ్యూల్‌లో ఉన్న ఏపీ స్టడీ సర్కిల్ హైదరాబాదులో ఉంది. రాష్ట్ర విభజన జరగకముందే విశాఖపట్నంలో నాలుగున్నర కోట్ల రూపాయలతో కట్టబోయే ఏపీ స్టడీ సర్కిల్స్‌ను పూర్తి స్థాయి ఏపీ స్టడీ సర్కిల్‌గా ఏర్పాటుచేసుకొని మంచి ఫ్యాకల్టీని నియమించి ఎస్సీ, ఎస్టీ విద్యార్థినీ విద్యార్థులను ఐఏఎస్, ఐపీఎస్‌లుగా తీర్చిదిద్దడానికి అన్ని చర్యలు తీసుకుంటాం.

**MR.SPEAKER: Question Nos.841, 938, 132-C are postponed at the request of the Members.**

**MR.SPEAKER: Now, Next question No. 899 Minister for Social Welfare and Empowerment**.

**LAQ.NO.899 (Starred) (96)**

Sri Gollapalli Surya Rao,
MLA

**Will the Minister for Social Welfare Empowerment & Tribal Welfare Empowerment pleased to state:**

a) Whether it is a fact that Chenchu Tribes etc. are leading their lives nearby Roads and Canals, as there is no proper accommodation provided to them?

b) If so whether there are any proposals with the Government to provide accommodation for their better living?

**MINISTER FOR TRIBAL WELFARE (GCC) DEPARTMENT**
**(SRI RAVELA KISHORE BABU GARU)**

a) No, Sir.

b) Does not arise

As per 2001 census, the Number of families of Chenchus is 6,912 out of total population of 27,857. A total Number of 6,122 houses were constructed so far. Sanction was accorded for construction of 1,657 houses with a unit cost of Rs.1.05 lakhs under Tribal Sub Plan through Housing Department.

శ్రీ పి.రామాంజనేయులు(భీమవరం)ః అధ్యక్షా, సంచార జాతులు జంగాలు, గంగిరెద్దుల వారు, వివిధ జాతులు ఒక నెల రోజులు ఒక ప్రాంతంలో, ఇంకొక నెల రోజులు ఇంకో ప్రాంతంలో ఉండి జీవనం సాగిస్తుంటారు. వాస్తవంగా వీరిని ఎస్టీలలో చేర్చాలని గతంలో ఒక వాదన వచ్చింది. వీరికి నివాసాల కోసం ఇళ్ల స్థలాలు ఇచ్చిన దాఖలాలు ఎక్కడా లేవు. వీరు

కాలువగట్లపై, రోడ్డు ప్రక్కన మార్జిన్స్‌లోను చాలా ఇబ్బందులు పడుతూ జీవనం సాగిస్తున్నారు. యాచకవృత్తి వీరి జీవనాధారం. మన జనజీవన స్రవంతిలో సుఖంగా బ్రతకడానికి అన్ని ఏర్పాట్లు చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. వీరికి వసతి గృహాలు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ రావెల కిశోర్‌బాబు (ప్రత్తిపాడు)ః అధ్యక్షా, గిరిజనాభివృద్ధి అనగానే నాటి గౌరవ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారు జ్ఞాపకం వస్తారు. తెలుగుజాతి ఆత్మగౌరవం, తెలుగుజాతి అభివృద్ధి, గుర్తింపు, సంక్షేమం కోసం ఆనాడు గిరిజన ప్రాంతాల్లో పర్యటించి, గిరిజనుల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు గారిదే. గిరిజన తెగలకు చెందిన Integrated Tribal Development Authorities (ITDA) వాటికి మొట్టమొదటి ఐఏఎస్ అధికారులను నియమించాలని, single line administration తీసుకురావాలని, గిరిజనులను సమగ్రంగా అభివృద్ధి చేయాలనే ఒక దార్శినికతతో, ఆదర్శంతో ఆనాటి ముఖ్యమంత్రి చేపట్టిన విధానాలు ఈనాటికి కూడా కొనసాగుతున్నాయి.

చెంచులు, బుడగజంగాల అభివృద్ధి గురించి గౌరవ శాసనసభ్యులు అడిగారు. బుడగ జంగాల కోసం single man judge తో ఒక కమీషన్ వేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారు నిర్ణయం తీసుకున్నారు. ఆ కమీషన్ రిపోర్ట్ ప్రకారం బుడగజంగాల గుర్తింపు గాని, అభివృద్ధి గురించి గాని పరిశీలించి తగు సిఫార్సులను కేంద్ర ప్రభుత్వానికి పంపుతాం.

చెంచులకు సంబంధించినంత వరకు శ్రీశైలంలో ఒక ప్రత్యేక ఐటీడీఏ ఉంది. ఇటీవల నేను శ్రీశైలంకు వెళ్ళి చెంచుల ఉత్సవాలను జరపడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి వచ్చాను. చెంచుల సమగ్ర అభివృద్ధికి అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకోంటుంది. ఇందులో భాగంగా వారికి పక్కా ఇళ్ల నిర్మాణాలు, అక్షరాస్యత పెంచడం, వారికి అటవీ చట్టం క్రింద భూములను పంపిణీ చేయడం, భూ కొనుగోలు పథకం క్రింద వారికి భూమి కొనుగోలు చేసి ఇవ్వడంలో, ఇచ్చిన భూమిని సాగులోకి తీసుకొని రావడంలో ప్రభుత్వం సకల చర్యలు తీసుకోంటుంది.

...

"ఇందిర జలప్రభ" పథకం ద్వారా వారికి బోర్‌లు వేసే కార్యక్రమాన్ని చేపడుతున్నాం. ఈ సంవత్సరం ట్రైకార్ పథకం ద్వారా ప్రభుత్వం రూ.3.29 కోట్లు రుణాలు మంజూరు చేయడం జరిగింది. 5 గురుకుల పాఠశాలలు, 2 జూనియర్ కళాశాలలు, 11 కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలు, 3 మినీ గురుకులాలు, 65 ఏకోపాధ్యాయ పాఠశాలలను ప్రత్యేకంగా వారి కోసం ఏర్పాటు చెయ్యడం జరిగింది. చెంచులకు కానీ, గిరిజనులకు కానీ స్వర్గీయ ఎన్.టి.రామారావుగారి ఆదర్శాలను, ఆశయాలను గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడుగారు ముందుకు తీసుకువెళ్తూ, వారిని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే

విధంగా, జన జీవన స్రవంతిలో కలిపే విధంగా, మిగతా సామాజిక వర్గాలతో సమానంగా అభివృద్ధి చేయడానికి సకల చర్యలు తీసుకోవడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సభ ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః విష్ణుకుమార్ రాజు గారూ.

శ్రీ పి.విష్ణు కుమార్ రాజు (విశాఖపట్నం–నార్త్)ః అధ్యక్షా, గౌరవమంత్రివర్యులు చెప్పిన దాన్ని బట్టి చూస్తే చెంచులు, బుడగజంగాల వారికి అన్ని సదుపాయాలూ ఏర్పరచే పరిస్థితిలో ఉన్నామని, చాలా బ్రహ్మాండంగా అభివృద్ధిచెందే దిశగా చేస్తున్నామని చెబుతున్నారు. అది వాస్తవం కాదు. రోడ్డు పక్కన జీవనం సాగిస్తున్నారా? అని అంటే, అందుకు సమాధానంగా మంత్రివర్యులు అలా లేదు అని చెప్పారు. మంత్రివర్యులు ఒకసారి విశాఖపట్టణం వస్తే, అక్కడ ఉండే చెంచుల పరిస్థితి ఎలా ఉందో నేను చూపిస్తాను. నేను గెలిచిన తరువాత మొట్టమొదటిసారిగా వారు ఉంటున్న ప్రదేశాలను చూస్తే, నా మనసు చాలా వికలమైంది. అంత దుర్భరమైన స్థితిలో వారు ఉంటున్నప్పుడు, మంత్రివర్యులు చెప్పేది వాస్తవానికి విరుద్ధంగా ఉందని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. దయచేసి మంత్రివర్యులు ఒకసారి విశాఖపట్నం వచ్చి, అక్కడ చెంచులు, బుడగ జంగాలు, వివిధ వర్గాలకు చెందిన వారు నివసించే ప్రదేశాలను చూడటం కోసం కనీసం ఒకరోజు కేటాయించవలసిందిగా కోరుతున్నాను. మంత్రివర్యులు వస్తున్నారు, వెంటనే వెళ్లిపోతున్నారు. విశాఖపట్టణం జిల్లా మీద ప్రతి ఒక్కరికీ చిన్నచూపే ఉంది. మాటలు మాత్రం కోటలు దాటిపోతున్నాయి. మంత్రిగారు వస్తున్నారని మాకు మేసేజ్‌లు వస్తుంటాయి. ఉదయం వస్తారు, సాయంత్రం తిరిగి వెళ్లిపోతారు. ప్రాక్టికల్‌గా మనం గ్రౌండ్ రియాల్టీలోకి వెళ్లవలసిన అవసరం ఉంది. దయచేసి కిషోర్‌బాబుగారిని తప్పనిసరిగా, కనీసం నెలకి ఒకరోజు వచ్చి వారు ఎదుర్కొంటున్న సమస్యలను, వ్యక్తిగతంగా పరిశీలిస్తే అన్ని విషయాలు వారికి తెలుస్తాయని మీద్వారా విన్నవించుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః అప్పలనాయుడు గారూ.

శ్రీ కె.అప్పలనాయుడు(గజపతినగరం)ః అధ్యక్షా, చెంచు జాతులు, అలాగే సంచార జాతులు చాలా ఉన్నాయి. ఈరోజు స్వాతంత్ర్యం వచ్చి ఆరు పదులు దాటినా కూడా ఈ సంచార జాతులకు చాలా చోట్ల వసతి గృహాలు కానీ, రేషన్‌కార్డులు కానీ, వారి పిల్లలు చదువుకోవటానికి సదుపాయాలు కానీ ఎక్కడా లేవు. ప్రతీ గ్రామంలో 10 నుంచి 12 కుటుంబాలు ఉన్నాయి. మీ ద్వారా మంత్రిగారికి విన్నవించుకుంటున్నాను. ఈ సంచార జాతులు ఉండడానికి హౌసింగ్ స్కీమ్‌లో వసతి గృహాలు కల్పించి, రేషన్ కార్డులు ఇప్పించాలని, అలాగే చాలా కుటుంబాలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడానికి కూడా చాలా సమస్యలు వస్తున్నాయి. ఎందుకంటే కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చేటప్పుడు వారి రెసిడెన్స్ ప్రూఫ్స్ ఇవ్వాల్సిన అవసరముంది. అవి కూడా

వీరికి లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి మీ ద్వారా మంత్రిగారిని వాళ్ల ఉండడానికి ఇళ్ళూ, వారి పిల్లలు చదువుకోడానికి వసతులూ కల్పించాలని కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః డా.జయనాగేశ్వరరెడ్డి

డా.బి.జయనాగేశ్వరరెడ్డి(ఎమ్మిగనూరు)ః అధ్యక్షా, ఈ బుడగజంగాల విషయం వచ్చినపుడు గత శాసనసభలో కూడా ఈ విషయాన్ని ప్రస్తావించాం. వారి కుల ధ్రువీకరణ పత్రాలు ముఖ్యంగా వారి బిడ్డల భవిష్యత్తు ఈరోజు అగమ్యగోచరంగా ఉన్న సమయంలో మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లినపుడు ముఖ్యమంత్రిగారి చొరవతో వన్ మ్యాన్ కమీషన్ ఏర్పాటు చేశారని చెప్పారు. దాని మీద ఏదైనా బడ్జెట్ కేటాయింపు చేసి త్వరితగితిన ఈ ప్రతిపాదనను కేంద్రానికి పంపిస్తే, వాళ్ల భవిష్యత్తు కోసం కుల ధ్రువీకరణ పత్రాల మీద వెంటనే నిర్ణయం తీసుకోవడానికి అనకూలంగా ఉంటుందని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః పోలంరెడ్డి శ్రీనివాసుల రెడ్డిగారూ.

శ్రీ పి.శ్రీనివాసుల రెడ్డి (కొవ్వూరు)ః అధ్యక్షా, ఈ సంచార జాతుల విషయంలో మాప్రాంతానికి సంబంధించిన గిరిజనులలో ప్రధానంగా చల్లాయానాదులు అనే గిరిజనులు ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారు. వాళ్లు నిత్యం కాలువ గట్లమీద, మారుమూల ప్రాంతాలలో గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్న పరిస్థితులలో ఖచ్చితంగా ప్రభుత్వం గిరిజన ప్రాంతంలో ఉండే గిరిజనులకు 35కేజీల బియ్యం ఇచ్చి ఆదుకుంటున్నా, వారి బిడ్డలకి కావలసిన చదువు విషయంలో కూడా నా నియోజకవర్గంలో జరుగుతున్న ప్రత్యేకంగా గిరిజనుల బాలికలకు సంబంధించి గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశాం. సంచార జాతులకు సంబంధించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారికి కావలసిన గృహ సముదాయాలు, వారి పిల్లల విద్యపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసినవసరం ఉందని తమరి ద్వారా గౌరవమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తూ, ఈ సమాజంలో అత్యంత బాధాకరమైన పరిస్థితులలో వారి జీవన ప్రమాణాలు సాగుతున్నాయి. కాబట్టి వారి జీవన ప్రమాణాలను మార్చడానికి, ఎస్సి, ఎస్టి సబ్‌ప్లాన్ ద్వారా గానీ, ఇతరత్రా కార్యక్రమాల ద్వారా గానీ వారి జీవనవిధానం మెరుగుపడే విధంగా చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః లక్ష్మీదేవి గారూ.

శ్రీమతి గుండ లక్ష్మీదేవి(శ్రీకాకుళం)ఃనమస్కారం అధ్యక్షా, మా శ్రీకాకుళం జిల్లాలో సంచార జాతుల వాళ్లు చాలా మంది ఉన్నారు. వారికి ఎటువంటి వసతులూ లేవు. వారికి అన్ని వసతులూ కల్పించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా యానాది జాతుల

వారికి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదు. వాటిమీద కూడా మంత్రిగారు నిర్ణయం తీసుకోవాలని తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ.

శ్రీ రావెల కిషోర్‌బాబు(ప్రత్తిపాడు)ః అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు అందరూ కూడా చెప్పినటువంటి అభిప్రాయాలు గానీ, ప్రశ్నలు గానీ, గిరిజన తెగల అభివృద్ధి పట్ల వారి తపన అద్దం పడుతుంది. చాలా సంతోషం. మన విశాఖపట్టణం ఎం.ఎల్.ఏ. శ్రీ పి. విష్ణు కుమార్‌రాజు గారు చెంచులు గురించి మాట్లాడుతూ, విశాఖపట్నంలో చెంచులున్నారని చెప్పారు. బహుశా వారు గిరిజన తెగల చెంచులకి, మిగతా వారికి తేడాను గమనించినట్టు లేదు. (నవ్వుతూ) హుద్ హుద్ తుపాను వచ్చినపుడు నా శ్రమనంతా దోచుకున్నారు. వారి నియోజక వర్గంలో నీరు రాకపోతే పని చేయించడానికి నాచేత నిద్రాహారాలు మాన్పించి, నన్ను మొత్తం పిండేశారు. కనీసం థ్యాంక్స్ కూడా చెప్పలేదు. వారికి చెంచుల పట్ల ఉన్న దార్శనీకత, తపన, చెంచులు అభివృద్ధి చెందాలన్న కోరిక చాలా మంచిది. చెంచులకు సంబంధించినంతవరకూ మూడు జిల్లాలలో ఉన్నారు. ప్రకాశం జిల్లాలో 13,321మంది, కర్నూలు జిల్లాలో 8,160మంది, గుంటూరు జిల్లాలో 6,376 మంది ఉన్నారు.

...

చాలా మంది సంచార జీవులు అంతరించి పోతున్నారనే అపోహ కూడా ఉంది. వాళ్లు సంచార జీవనం చాలా వరకు మానివేశారు. సంచార జీవులు అంతరించి పోతున్నారనేది కూడా అవాస్తవం. 1961లో వాళ్ళ పాపులేషన్ 17,609గా ఉంది. 1971కి 24,178కు పెరిగింది. 1981లో 4వేలు పెరిగి 28,434 వారి జనాభా పెరిగింది. 1991కి 33,127కి పెరిగారు. 2001కి సెన్సస్ ప్రకారం 42,032మంది ఉన్నారు. చెంచులు, సంచార జీవులు అంతరించి పోతున్నారనేది అపోహ మాత్రమే. వారు కూడా ఈ మూడు జిల్లాలలో స్థిర నివాసం ఏర్పరచుకొని ఉన్నారు. గుంటూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో వారు జన జీవన స్రవంతిలో కలవడానికి అన్ని రకాలుగా అభివృద్ధి చెందడానికి, చెంచుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శ్రీశైలం ఐ.టి.డి.ఎ. అన్ని రకాలుగా అభివృద్ధి చర్యలు తీసుకుంటోంది. సభ్యులు చెప్పిన బుడగజంగాల విషయానికి వస్తే, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు సింగిల్‌జడ్జ్ కమీషన్ వేస్తున్నారు. ఆ కమీషన్ వేసిన వెంటనే వాళ్ల యొక్క గుర్తింపు విషయం కేంద్ర ప్రభుత్వాకి సిఫార్సు చేస్తాము. చాలాసార్లు మన శాసనసభ్యుల ద్వారా కలవడం జరిగింది. చెంచుల కొరకు ప్రత్యేక ఐ.టి.డి.ఎ శ్రీశైలంలో ఉంది. యానాదులకి నెల్లూరులో ప్రత్యేక ఐ.టి.డి.ఎ. ఉంది. యానాదుల సమగ్రాభివృద్ధికి నెల్లూరు ఐ.టి.డి.ఎ. ద్వారా చంద్రబాబు గారి ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తోంది. గతంలో గౌరవ శాసన సభ్యులు సబ్ ప్లాన్ గురించి మాట్లాడుతూ... గత కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కొన్ని వేల కోట్ల రూపాయలు ఎస్.సి, ఎస్.టి. ఉపప్రణాళిక నిధులను దారి మళ్ళించి, అవినీతి

కుంభకోణాల ద్వారా స్వాహా చేసిన సందర్భాలు తలుచుకుంటే చాలా బాధ అనిపిస్తోంది. ఒక దొంగ ధనవంతుడి ఇల్లు దోచేసుకుని, పోతూ, పోతూ ఒక పూరి గుడిసెను చూశాడు. చూసి అనుకున్నాడంట, ఈ పూరి గుడిసెను కూడా ఎందుకు దొంగలించకూడదు. ధనవంతుడి ఇల్లు దోచుకోవడంతోపాటు పూరి గుడిసెలో ఉన్న మంచం, దుప్పటి దోచేసుకుని వెళ్ళినటువంటి చరిత్ర రాజశేఖర్‌రెడ్డి గారిది. రాష్ట్రంలో మొత్తం వ్యవస్థలన్నిటినీ కుప్ప కూల్చేసి, కుంభకోణాలమయం చేసి చివరికి గిరిజనులకు సంబంధించిన అభివృద్ధి సంక్షేమ పథకాల నుంచి వచ్చిన నిధులను కూడా దిగమింగేసిన వారిని కూడా దోచుకున్నారు. ఈ సమాజంలో అట్టడుగున ఉన్న ప్రజలకు సేవ చేయాల్సిన ప్రథమ కర్తవ్యం, గురుతర బాధ్యత ప్రభుత్వాల మీద ఉంది. సబ్ ప్లాన్ ద్వారా కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా కోట్లాది రూపాయలు వెచ్చిస్తుంటే వాళ్లకి అందకుండా చేసిన ప్రయత్నం ఏదైతే ఉందో ఇది మానవ హక్కుల ఉల్లంఘన ఇంతకంటే దారుణం మరొకటి లేదు. ఆ దారి తప్పినటువంటి పరిపాలన, అసమర్థత, అవినీతితో కూడుకున్నటువంటి కుప్పకూలిన వ్యవస్థలని ముఖ్యమంత్రిగారు ఎప్పటికప్పుడు సమీక్షించి గాడిలో పెట్టి, వ్యవస్థలన్నీ కూడా సరిచేసి దారికి తీసుకువస్తున్నారు. ఇందులో భాగంగా సబ్ ప్లాన్ నిధులను కూడా గిరిజన సంక్షేమానికి ఖర్చు పెట్టి, వారి సమగ్ర అభివృద్ధికి తప్పకుండా రాచబాట వేసి, సకల చర్యలు తీసుకుని, జన జీవన స్రవంతిలో వారిని కూడా కలపడానికి మేము ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. అశోక్ (ఇచ్ఛాపురం): అధ్యక్షా, ఈ రోజు సంచార జాతులకి సంబంధించిన ఒక ముఖ్య విషయం. శ్రీకాకుళం జిల్లాలో "ఏనేటి కొండ" అనే గిరిజన జాతి ఉంది. ఇచ్ఛాపురం నియోజక వర్గానికి సంబంధించి బెంతోర్యాస్ అనే కమ్యూనిటీ ఉంది. దాదాపు 20వేల మంది నా నియోజక వర్గంలో ఉన్నారు. సర్టిఫికేషన్ విషయంలో ప్రక్క రాష్ట్రంలో వాళ్లకి ఎస్.టి సర్టిఫికేషన్ ఉంటుంది. దానికి సంబంధించిన అదే ప్రజలు మన ఆంధ్రాలో ఉన్నావాళ్లకి సర్టిఫికేషన్ ఉండటం లేదు. దీనికి ఒక చిన్న ఉదాహరణ ఏమిటంటే : మొన్న ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఆఖరికి బెంతోరియాస్ క్లైయిమ్ చేసిన వాళ్లు కూడా Nativity Certificate కోసం దర్నా చేయవలసిన పరిస్థితి వచ్చింది. Nativity Certificate ఒక Integrated Certificate రూపంలో ఇవ్వడం వల్ల వాళ్లకి Caste mention చేయడానికి అవకాశం లేకపోవడం వలన Nativity Certificate కూడా రావడం లేదు. వాళ్లు అసలు ఏ కమ్యూనిటీకి చెందుతారో కూడా తెలియనటువంటి పరిస్థితి వచ్చింది. ప్రక్కన ఉన్న రాష్ట్రాలలో ఎస్.టిలుగా గుర్తిస్తున్నారు. ఆంధ్రాకి వచ్చేసరికి ఎటువంటి సర్టిఫికేషన్ కూడా ఇవ్వకపోవడం వలన ముఖ్యంగా స్టూడెంట్స్ విషయంలో వాళ్లకి చాలా అన్యాయం జరుగుతుంది. ప్రభుత్వం ఇస్తున్న ఎటువంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలు కూడా వాళ్లు తీసుకోలేని పరిస్థితులు ఉన్నారు. కాబట్టి తమ ద్వారా గౌరవ మంత్రి వర్యులను తెలియచేసుకుంటున్నది ఏమిటంటే అసలు ఈ సర్టిఫికేషన్ commonality గురించి ప్రతిపాదన గవర్నమెంట్ ఆలోచిస్తుందా? ప్రక్కన ఉన్న రాష్ట్రాలలో మనకి సర్టిఫికేషన్ ఉన్నప్పుడు, ఇక్కడ ఉన్న వాళ్లకి అదే సర్టిఫికేషన్ లేకపోవడం వలన వాళ్లు పడుతున్నటువంటి

బాధలు చాలా ఘోరంగా ఉన్నాయి. కాబట్టి ప్రభుత్వం ఒక మంచి ప్రతిపాదన తీసుకువచ్చి అన్ని దగ్గర్ల కూడా ఈ సర్టిఫికేషన్ విషయంలో ఒక commonality చేసే విధంగా తగిన చర్యలు తీసుకుంటే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : ప్రభాకర్ చౌదరి గారూ.

శ్రీ ప్రభాకర్ చౌదరి (అనంతపురం–అర్బన్): అధ్యక్షా, ఈరోజు సంచార జాతుల గురించి మంత్రివర్యులు వివరించారు. మా నియోజకవర్గంలో మహారాష్ట్ర నుంచి 3దశాబ్దాలు పైబడి ఈ సంచార జాతి వాళ్లు వచ్చారు. ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క పేరుతో పిలిచే పరిస్థితి ఉంది. National Highway (NH44) Kashmir to Kanya Kumari longest Highway. సంచార జాతులు 30సంవత్సరాల నుండి ఈ బ్రిడ్జ్ దగ్గర అసరా తీసుకొని వాళ్ల జీవన శైలిని, జీవన విధానాన్ని కొనసాగిస్తున్నారు. ఒకొక్క రాజకీయ నాయకుడు 5, 10 ఇళ్లు తీసుకొని బంగ్లాలు నిర్మించుకునే పరిస్థితి ఉంది. ఆ ప్రాంతంలో సంచార జాతులకి గృహ వసతి కల్పించి రేషన్ కార్డు, పెన్షన్ లాంటి పథకాలు కల్పిస్తే వాళ్ల జీవన విధానంలో మార్పు వచ్చే పరిస్థితి ఉంటుంది. ఆ సంచార జాతులు నిజమైన అర్హులు అవుతారు. ఈ సభ ద్వారా, మీ ద్వారా వివిధ శాఖలను ఆదేశించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ.

శ్రీ బగ్గు రమణ మూర్తి (నర్సన్నపేట): అధ్యక్షా, మా నర్సన్నపేట నియోజకవర్గంలోని 'ఏనేటి కొండ' అనే కమ్యూనిటీ ఉంది. వాళ్ళకి గిరిజనుల క్రింద సర్టిఫికేట్స్ ఇచ్చాము. వాళ్లు గిరిజనులతోటి జీవనం సాగిస్తున్నారు. ఆ గిరిజనులు తెగకి, వాళ్లకి ఆచార, వ్యవహారాలలో ఎటువంటి తేడాలు లేవు. "వాలుకలిపి కొండ" వాగు ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. గతంలో రెస్సిడెన్షియల్ పాఠశాలలను ఇచ్చే ఏర్పాట్లు చేశాము. గౌరవ మంత్రిగారి నియోజకవర్గంలో, నా నియోజకవర్గంలో, మా శ్రీకాకుళం ఎమ్.ఎల్.ఏ. నియోజకవర్గంలో ఆ తెగలు ఉన్నారు. ఎక్కువ మా నియోజకవర్గంలో ఉన్నారు. వాళ్ళకి ఎస్.టి. సర్టిఫికేట్ ఇవ్వడంలో గిరిజనుల నుంచి ఎటువంటి వ్యతిరేకత లేదు. కారణం గిరిజనులు మరియు వాళ్ళు ఒకే ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. వాళ్లకి ఎటువంటి caste certificate ఇవ్వడం లేదు. వాళ్ళు చాలా ఇబ్బందులలో ఉన్నారు. ఆ తెగల మీద ప్రత్యేకమైన దృష్టి పెట్టి, కమిషన్ ద్వారా పరిశీలన జరిపి, వాళ్లని ఎస్టీలుగా గుర్తించాలని కోరుతున్నాను. వాళ్ళని గుర్తించడంలో గిరిజన తెగల నుంచి ఎటువంటి వ్యతిరేకత లేదు. వాళ్ళకి ఇవ్వమనే గిరిజన తెగలు కోరుతున్నాయి. ఇదే రాష్ట్రంలో శ్రీశైలం ప్రాంతంలో ఎస్టీ సర్టిఫికేట్స్ ఇచ్చారు. కానీ, మా శ్రీకాకుళం జిల్లాకు వచ్చేటప్పటికి గతంలో సర్టిఫికేట్‌లు ఇచ్చి, గడిచిన 5, 6 సంవత్సరాల నుండి మాత్రం ఎటువంటి సర్టిఫికేట్‌లు ఇవ్వడం లేదు. దానిపైన

ప్రత్యేకమైన శ్రద్ధ వహించి తగిన న్యాయం చేకూర్చమని తమ ద్వారా గౌరవ మంత్రి గారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బి.చిరంజీవులు(పార్వతీపురం): అధ్యక్షా, మా నియోజకవర్గంలో పార్వతీపురం మండలం నందు సుమారు 2,3 సంవత్సరాలుగా బాలగుడవ గ్రామం నందు 50 సంచార జాతుల కుటుంబాలవాళ్లు వచ్చి నివసిస్తున్నారు. మా ప్రాంతంలో అయితే ఈటేవాలు అంటారు. రోడ్డు మీద తీగ కట్టి, డప్పు కొడుతూ, ఆ తీగ మీద డాన్స్ చేయడం. వారి పిల్లలకు చదువులు గానీ, గృహాలు గానీ, caste certificate గానీ వారు ఏ జాతికి చెందిన వారిగా కూడా కూలంకషంగా లేనందున, సుమారు మూడు సంవత్సరాలనుండి వారు ఇబ్బందిపడుతున్నారు. ఆ కుటుంబాలను ఆదుకోవాలనీ, గృహ అవసరాలు కల్పించాలనీ, కుల ధృవీకరణ పత్రాలు ఇప్పించడానికి అవకాశం కల్పించవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారికి కోరుతున్నాను.

...

శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్ (విశాఖపట్నం-సౌత్): అధ్యక్షా, ధన్యవాదాలు. మా గాజువాక నియోజకవర్గంలో గిరిజన కాలనీ వుంది. చాలా రోజుల క్రితం గిరిజన ప్రాంతాల నుంచి వచ్చిన వారంతా అక్కడ స్థిరపడ్డారు. వారిని “మందల” వారంటారు. వారిని ఎస్టీలుగా గుర్తించాలని చాలా రోజులుగా అభ్యర్థిస్తున్నారు. అయితే వాళ్ల ఆచారవ్యవహారాలు వేరేగా ఉన్నందున ఎస్టీలుగా గుర్తించలేమని ఎప్పటికప్పుడు వాళ్లకు సమాధానం చెప్పటం జరుగుతున్నది. అయితే వాళ్లు మాత్రం కొండవాలు ప్రాంతాల నుంచే వచ్చిన వాళ్లు కాబట్టి వాళ్లను ఎస్టీలుగా గుర్తించాలని నేను మీ ద్వారా ఈ సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ కూన రవి కుమార్(ప్రత్తిపాడు): అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వానికి ఒక సూచన. ప్రతి ఒక్క మనిషి జన్మించేటప్పుడు ఏదో ఒక కులానికి చెందిన, ఆచారవ్యవహారాలున్న కుటుంబంలో పుడతాడు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 60/65 సంవత్సరాలు గడిచిపోయినప్పటికీ ఇంకా కొన్ని వర్గాల వారిని ఏయే కులాలన్నది నిర్ధారణ చేయలేకపోతున్నాము. ఇంకా అట్టడుగు వర్గాలుగా ఉన్న ఎస్సీలు కానీ, ఎస్టీలు కానీ, బీసీలు కానీ, వాళ్ల కులాల/ వర్గాల నిర్ధారణలో ఇంకా స్పష్టత లేకపోవడం చాలా దురదృష్టం. సంచార జాతుల గురించి ఇందాక గౌరవ సభ్యులు ప్రస్తావించారు. బ్రిటీష్ హయాం నుంచి మన దేశంలో డీనోటిఫైడ్ ట్రైబ్స్ అని ఒక జాబితా ఉండేది. డీనోటిఫైడ్ జాబితాలో పేర్కొన్న సంచార జాతుల వారిని అప్పట్లో కొన్నింటిని ఎస్టీల్లో, కొన్నింటిని ఎస్సీల్లో చేర్చారు. మిగతా వాటిని బీసీ “ఏ” కింద చేర్చారు. వంద/రెండు వందల సంవత్సరాల క్రితం బ్రిటీష్ హయాంలోనే డీనోటిఫైడ్ ట్రైబ్స్ జాబితా కింద గుర్తించిన కులాలను స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య ఫలాలను అందించాల్సిన బాధ్యత ఉన్న ఈ దశలో కూడా ఆ ట్రైబ్స్ జాబితాలోని కొన్ని కులాలను తొలగించటం లేదా మళ్లీ అందులో చేర్చడం లాంటివి ఇంకా ఎందుకు జరుగుతున్నాయి? ఎందుకు ఈ ప్రక్రియ జరుగుతోంది? అసలు లోపం ఎక్కడుంది? ఇలాంటి విషయాలను ప్రభుత్వం నిశితంగా

పరిశీలించాల్సిన అవసరముంది. దీనిపై నేను గౌ.మంత్రి గారికి ఒకటే సూచన చేస్తున్నాను. అసలు డీనోటిఫైడ్ ట్రైబ్స్ జాబితా అనేది మన రాష్ట్ర పరిధిలో వుందా లేదా? ఇది ఒక ప్రధానమైన అంశం. ఎందుకంటే ఈ రాష్ట్రంలో డీనోటిఫైడ్ ట్రైబ్స్ కింద సంచార జాతుల వారి జాబితాను ఇంకా అప్‌డేట్ చేయకపోవడం చాలా దురదృష్టకరం. తక్షణమే మీరు డీనోటిఫైడ్ ట్రైబ్స్ జాబితా తెప్పించండి. ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వం సంచార జాతుల జాబితాలో కొన్ని కులాలను పెట్టింది.

కాబట్టి దానిని ప్రాతిపదికగా తీసుకొనైనా తక్షణమే కులధృవీకరణ పత్రాలను ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని మీ ద్వారా గౌ. మంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ కాలువ శ్రీనివాసులు(రాయదుర్గం): అధ్యక్షా, మిత్రులు రవి గారు చెప్పిన దానికి చిన్న యాడింగ్. ఈ రాష్ట్రంలో బ్రిటీష్ కాలం నుంచి అటవీ ఉత్పత్తుల సేకరణే జీవనాధారంగా బతికిన వివిధ సామాజిక తెగలు ఆ రోజున్న కొన్ని రాజకీయ శక్తుల కారణంగా బీసీ ఏ జాబితాలోకి రావడం జరిగింది. అలాంటి దురుదృష్టకర సామాజిక వర్గమైన వాల్మీకి బోయ సామాజిక వర్గానికి చెందిన వాడిని నేను. వాల్మీకి బోయలు అటవీ ఉత్పత్తుల సేకరణే జీవనాధారంగా తరతరాలుగా బతికారు. బతుకుతున్నారు. ఈరోజున కూడా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అత్యంత వెనుకబడిన సామాజిక వర్గం ఈ వాల్మీకి బోయ సామాజిక వర్గం. అలాంటి ఈ సామాజిక వర్గం దేశంలోని అనేక రాష్ట్రాలలో ఎస్సీ జాబితాలో వుంది. ఇదే సామాజిక వర్గం ఈ రాష్ట్రంలో రెండు వర్గాల కింద గుర్తింపబడింది. ఏజెన్సీ ప్రాంతాలలో వాల్మీకులు షెడ్యూల్డ్ తెగల కింద గుర్తింపబడ్డారు. మైదాన ప్రాంతాలలో మాత్రం వాల్మీకులు బీసీ ఏ జాబితా కింద గుర్తింపబడుతున్నారు. దశాబ్దాల కాలంగా పోరాటాలు చేస్తున్నా, అనేకమంది ముఖ్యమంత్రుల దగ్గరికి ప్రతినిధులను పంపిస్తున్నా, విజ్ఞప్తులు చేసుకున్నా ఈనాటికీ సమస్య సమస్యగానే ఉంది. గతంలో మహానుభావుడు యన్‌టీ రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్న కాలంలో ఈ రాష్ట్రంలో వాల్మీకి బోయలు ఎక్కడున్నా వాళ్లందరినీ ఎస్టీలుగా గుర్తించాల్సిందేనని చెప్పిన మహానుభావుడు ఎన్‌టిరామారావు గారు. తరువాత చంద్రబాబు నాయుడు గారు 2003వ సంవత్సరంలో ఈ ఇష్యూను టేకప్ చేసి దురదృష్టవశాత్తూ అప్పట్లో ముందుగానే తన ప్రభుత్వాన్ని రద్దు చేసి ముఖ్యమంత్రి పదవిని వదులుకోవాల్సి రావడంతో ఆ సమస్య ఇంత వరకు పరిష్కారం కాలేదు. మొన్న కూడా ఎన్నికల ముందు వాల్మీకి బోయ సామాజికవర్గానికి చెందిన సామాజిక హోదా మార్పు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో మన ముఖ్యమంత్రి గారు చేర్చడం జరిగింది. తగిన సమయంలో సామాజిక హోదా మార్పు చేస్తామని ఆయన చెబుతున్నారు కాబట్టి ప్రభుత్వానికి నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. సలహా ఇస్తున్నాను. ఇది అత్యంత వెనుకబడిన సామాజికవర్గం యొక్క అనేక దశాబ్దాల కల. దీనిని నెరవేర్చవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది కాబట్టి తప్పకుండా సాధ్యమైనంత త్వరలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని వాల్మీకి బోయలను ఎక్కడున్నా సరే ఎస్టీలుగా పరిగణించాలని కోరుతూ కేంద్రానికి

సిఫారసు చేయాలని, అందుకు ప్రభుత్వపరంగా తగిన చర్యలు తీసుకోవాలని నేను ప్రభుత్వానికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ రావెల కిశోర్ బాబు(ప్రత్తిపాడు)ః అధ్యక్షా, చాలా సంతోషం. సభ సజావుగా జరిగితే ఎన్ని సూచనలు, ఎన్ని సలహాలు, ఎన్ని విషయాలు బయటికి వస్తాయో నిజంగా తెలుస్తున్నది. అరాచక ప్రతిపక్షం లేకపోవటం వల్ల సభ్యులందరూ వారి వారి ఆవేదన, ఆలోచన తపనలను ఎంత చక్కగా చెబుతున్నారంటే నిజంగా చాలా సంతోషంగా వుంది.

మిస్టర్ స్పీకర్ః ప్రతిపక్షం కూడా వుండాలి......

శ్రీ రావెల కిశోర్ బాబు(ప్రత్తిపాడు)ఃఅధ్యక్షా, తెగలు అంటే మనం ముఖ్యంగా గుర్తుంచుకోవలసింది మన చీఫ్ విప్ గారు చెప్పినట్లు ఎన్‌టి రామారావు గారిని. కొద్దిగా గతంలోకెళితే అసలు ఈ సమస్య ఎట్లా ఉత్పన్నమైంది, ఎందుకు కన్ఫ్యూజన్ వస్తుంది, ఒకే జాతి మహారాష్ట్రలో అయితే బీసీలు, ఆంధ్రప్రదేశ్‌లో ఎస్టీలు, ఒక రాష్ట్రంలో ఎస్సీలు, మరొక రాష్ట్రంలో ఓసీలు.... ఇలా ఎందుకు ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కోరకంగా విభిన్నంగా గుర్తింపులున్నాయి, కొన్ని జాతులను ఇంకా ఎందుకు గుర్తించలేకపోతున్నారు, ఈ వైవిధ్యాలు, వైరుధ్యాలు ఎందుకని ఒక్కసారి మనం గతంలోకి వెళితే బ్రిటిష్ వారిని వెళ్లగొట్టి మనలను మనం పరిపాలించుకోవటానికి మహాత్మాగాంధీ గారి నేతృత్వంలో స్వాతంత్ర్యోద్యమం జరుగుతున్న రోజుల్లో ఇంకా చాలా మంది సంచార జాతుల వారు, అంటరాని కులాలవారు, ఊరి వెలుపల వున్న కులాలవారు, నోటికి ముంత, నడుముకు చీపురు, మెడకు గంత కట్టుకున్న వారిని ఏ విధంగా జన జీవన స్రవంతిలోకి తీసుకురావాలన్న ధ్యేయంతో సమాంతరంగా మరొక ఉద్యమం జరిగింది. మహానుభావులు డాక్టర్ అంబేడ్కర్, మహాత్మాగాంధీ తదితర అనేకమంది మహానుభావులు చేసిన కృషి ఫలితంగా 1950లో షెడ్యూల్డ్ కులాల ఆర్డర్ వచ్చింది. కాన్‌స్టిట్యూషన్‌లో 1950 ఆర్డర్ ప్రకారం షెడ్యూల్‌లో చేర్చిన కులాలను షెడ్యూల్డ్ క్యాస్ట్స్ అన్నారు. మరొక షెడ్యూల్‌లో చేర్చిన కులాలను షెడ్యూల్డ్ ట్రైబ్స్ అన్నారు. రాజ్యాంగం రాకముందు ఈ పదం లేదు. అప్పట్లో బ్రిటీష్ వారు కూడా 1931లో సెన్సస్ తీసుకున్నారు. అనేకసార్లు తీసుకున్నారు. ఈ సమస్య అప్పుడు కూడా వుంది. ఎవరిని ఏ కులంగా, ఏ జాతిగా గుర్తించాలి, ఎవర్ని ఏ మతంగా గుర్తించాలి, ఎవరిని మైనారిటీలుగా గుర్తించాలి, ఎవర్ని బీసీలుగా గుర్తించాలి, ఎవర్ని ఓసీలుగా గుర్తించాలి అన్న సమస్య బ్రిటీష్ ప్రభుత్వంలోనూ వుంది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సమస్య పరిష్కారమయింది. అయితే అక్కడక్కడా ఇంకా ఈ సమస్య అపరిష్కృతంగా వున్న మాట వాస్తవమే.

...

బెంతోరియా, ఏనేటికొండ కులాలకు సంబంధించి, ఇతర చిన్న చిన్న సమూహాల గురించి గౌరవ శాసనసభ్యులు చెప్పారో, వారికి కూడా గుర్తింపు ఇచ్చి వారు ఎస్సీలా, ఎస్టీలా,

అసలు వారి ఉనికి ఏమిటి, జాతి ఏమిటి, కులం, మతం ఏమిటి, వీరిని ప్రభుత్వం ఏ విధంగా ఆదుకోవాలనే రీతిలో సమస్యలన్నీ కూలంకషంగా తప్పకుండా పరిశీలన చేస్తాం. ఒక కులాన్ని, జాతిని, మతాన్ని గుర్తించి రాజ్యాంగంలో పొందుపరచాలంటే రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరముంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ పరిధి ఏమిటంటే మన రాష్ట్రంలో ఆయా కులాల ఆర్థిక, సామాజిక జీవనస్థితిగతుల ఆధారంగా ethnography ఆధారంగా, ప్రస్తుత జనజీవన స్రవంతిలో వారి స్థానం ఆధారంగా మనం ఎవాల్యుయేషన్ స్టడీ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించవచ్చు. అదొక మార్గం. మరొక మార్గమేమంటే కమీషన్ ద్వారా ఒక జాతి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీనా అని పరిశీలిస్తాం. బుడగజంగాల విషయంలో ముఖ్యమంత్రిగారు ఏకసభ్య కమిషన్ వేశారు. ఆ కమిషన్ ప్రక్రియలో ఉంది. ఆ కమిషన్ నుంచి రిపోర్టు రాగానే కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తాం. మిగతా సమూహాలకు సంబంధించి అనగా వాల్మీకి కులానికి సంబంధించిన విషయాన్ని కూడా తప్పకుండా పరిశీలిస్తాం.

వెనుకబడిన కులాలను ఏ పార్టీ అయినా గుర్తించినదంటే అది కేవలం తెలుగుదేశం పార్టీ. తెలుగుదేశం పార్టీ రాకముందు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో కొద్ది కుటుంబాలకే, కొన్ని కులాలకే రాజకీయాలు పరిమితమయ్యాయి. తెలుగుదేశం పార్టీ వచ్చిన తరవాత ఒక పక్క తెలుగుజాతి ఔన్నత్యం, అభివృద్ధి, సంక్షేమం కోసం మాత్రమే కాకుండా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు అన్ని కులాలు, మతాలు, జాతులకు చెందినవారికి రాజకీయాధికారంలో, ఆర్థిక ప్రగతిలో భాగస్వామ్యం లేదో వారందరికీ గుర్తింపు, ప్రాధాన్యత ఇచ్చి వారికి ప్రత్యేక స్థానం కల్పించి అవకాశాలు ఇచ్చి వారందరినీ జనజీవన స్రవంతిలోకి తీసుకొచ్చి నిజమైన ప్రజాస్వామ్య వ్యవస్థలను ఏర్పాటుచేసిన ఘనత ఎన్టీ రామారావుగారిదే.

గౌరవ చీఫ్ విప్ కాల్వ శ్రీనివాసులు గారు వాల్మీకి బోయ కులానికి చెందినవారు. వారిని మొట్టమొదటిసారిగా పార్లమెంట్ సభ్యులను చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కింది. అంతకు ముందు బోయ కులానికి అసలు గుర్తింపు లేదు. వారు పార్లమెంటు సభ్యులుగా ఉన్నప్పుడు నేను అప్పటి లోక్‌సభ స్పీకర్‌కు ప్రైవేట్ సెక్రటరీగా పనిచేస్తున్నాను. వారు, నేను పక్క పక్క క్వార్టర్లలో ఉండేవారం. వారు పత్రికా విలేకరిగా దిల్లీలో పనిచేస్తున్నప్పుడు రాత్రివేళ వారిని నిద్ర లేపి లోక్‌సభకు పోటీ చేయాలని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఫోన్ చేసి పిలిపించి బి ఫారమ్ ఇచ్చారు. ఆ ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కింది. తెలుగుదేశం పార్టీ ఒక్కటే బడుగు బలహీన వర్గాలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రకాలుగా గుర్తింపు ఇచ్చి నిజమైన ప్రజాస్వామ్య వ్యవస్థలలో వీరినందరినీ భాగస్వాములను చేసిన దార్శనికత, దక్షత, నిబద్ధత కేవలం తెలుగుదేశం పార్టీకి మాత్రమే ఉంది. ఆ రోజుల్లో డా.బి.ఆర్.అంబేడ్కర్ కూడా అనేవారు. Democracy is not an Institution. It is a Value System. The Values of Democracy are equality, fraternity,

sovereignty, brotherhood, socialism. The values of Democracy should become part and parcel of our life, culture and civilization. In order to bring about democratic values into all democratic Institutions, it was the Telugu Desam Party which restored the Democratic institutions in Andhra Pradesh. Telugu Desam Party tried to see that each and every caste, colour, creed; people get into the democratic system. మా తెలుగుదేశం పార్టీ ప్రజాస్వామ్య విలువలకు పూర్తిగా కట్టుబడిన పార్టీ. పేద, బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడిన పార్టీ. ఈ పార్టీ తప్పకుండా అందరికీ సమానావకాశాలు కల్పించి, గుర్తింపు ఇచ్చి అందరినీ జనజీవన స్రవంతిలోకి కలిపే ప్రయత్నం చేస్తున్నది.

గౌరవ ముఖ్యమంత్రిగారు అభివృద్ధి గురించి మాట్లాడుతూ, అభివృద్ధి ఫలాలు అట్టడుగున ఉన్న ప్రజలకు చేరిననాడే అభివృద్ధికి నిజమైన అర్థమని చెబుతుండేవారు. ఎంతో దార్శనికత కలిగిన వ్యక్తి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు. అభివృద్ధి అంటే కేవలం ఉన్నత వర్గాలలోని కొద్ది కుటుంబాలు అనగా రాజశేఖర రెడ్డిగారు, జగన్మోహన్‌రెడ్డిగారు, గాలి జనార్ధనరెడ్డి కుటుంబాలకు మాత్రమే సంపద అంతా దోచిపెట్టకుండా అందరికీ సంపద పంచే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. సమానత్వం, సౌభ్రాతృత్వం, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత, రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన బాధ్యత మన మీద ఉంది. ఆ బాధ్యతను తెలుగుదేశం పార్టీ తప్పకుండా నెరవేరుస్తుంది. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వానికి మారు పేరు తెలుగుదేశం పార్టీ. పేద, బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి అంటే గుర్తుకొచ్చేది తెలుగుదేశం పార్టీ. తప్పకుండా గిరిజనుల సంక్షేమానికి, అభివృద్ధికి మా ప్రభుత్వం, మా పార్టీ తప్పకుండా ముందుకు తీసుకెళుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అరాచక, అవినీతి ప్రతిపక్షం లేనపుడు సభ చాలా ప్రశాంతంగా ఉంది. ఈ ప్రశాంత వాతావరణం ఇలాగే కొనసాగితే అర్థవంతమైన చర్చ, విశ్లేషణ జరిగి, సలహాలు, సూచనలు ఈ విధంగా ఉంటే గౌరవ ముఖ్యమంత్రిగారు స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మించడానికి సులభమవుతుంది. ఇవాళ ముఖ్యమంత్రిగారు స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి, నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి గట్టి పునాదులు వేశారు. ఎంత గట్టి పునాదులు వేశారంటే విదేశీ పెట్టుబడులు, స్వదేశీ పెట్టుబడులు బాగా మన రాష్ట్రానికి వస్తున్నాయి. ఒకపక్క లోటు బడ్జెట్ ఉన్నా, రెవెన్యూ లోటు ఉన్నా ఆ సమస్యలన్నింటినీ సవాలుగా తీసుకొని ముఖ్యమంత్రిగారు స్వర్ణాంధ్రప్రదేశ్ సౌధాన్ని నిర్మించడానికి పునాదులు వేస్తే ప్రతిపక్షం అభివృద్ధి, సంక్షేమాన్ని అడ్డుకొనే ప్రయత్నం చేస్తున్నది. ఈ కుట్రలో భాగంగా మీమీద దాడిచేస్తున్నారు. ఎంత దారుణమంటే జైలులో ఉన్నవారు నేరస్తులు, అవాంఛనీయ వ్యక్తులు శాసనసభకు వస్తే ఎలా ఉంటుందో ప్రత్యక్షంగా చూస్తున్నాం. మీ స్థానాన్ని, మీ వయసును కూడా గౌరవించకుండా సభలో ప్రవర్తిస్తున్నారు. స్పీకర్ స్థానం అంటే ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత ఉన్నతమైన పదవి. శాసనసభ పవిత్రమైన దేవాలయం. ఇక్కడ ప్రజల గుండె చప్పుడు వినిపించాలి. మా పార్టీ శాసనసభ్యులు ప్రజల గుండె చప్పుడు

వినిపిస్తున్నారు. భారతీయ జనతా పార్టీకి చెందిన విష్ణుకుమార్ రాజు గారు వారి నియోజకవర్గం గురించి తపించిపోతున్నారు.

MR.SPEAKER: Please confine to the question.

శ్రీ రావెల కిశోర్ బాబు(ప్రత్తిపాడు)ః అధ్యక్షా, సజావుగా జరగవలసిన శాసనసభలో అరాచకం సృష్టించి, pandemonium సృష్టించి ప్రజల అభివృద్ధిని, సంక్షేమాన్ని అడ్డుకొనే పరిస్థితులు ఇపుడు సభలో లేకపోవడంతో సభ్యులు చాలా మంది చాలా విషయాలు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి అవసరమైన కమిషన్ వేసి అధ్యయనం చేసి ఎవాల్యుయేషన్ చేసిన తరవాత కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసి రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొని గిరిజనుల సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేసి ముందుకు తీసుకెళతామని మీ ద్వారా ఈ సభకు, రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః అర్థవంతమైన, సమర్థవంతమైన ప్రతిపక్షం ప్రభుత్వానికి, చట్టసభలకు అవసరం. అది వాహనానికి బ్రేక్ లాంటిది, ల్యూబ్రికెంట్ లాంటిది. హద్దులు మీరినపుడు మాత్రమే సమస్యలు వస్తాయి తప్ప, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం అవసరమని నా భావన. విష్ణుకుమార్ రాజు గారూ మాట్లాడండి.

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు(విశాఖపట్నం-నార్త్)ః అధ్యక్షా, గౌరవ మంత్రివర్యుల ప్రసంగం అనర్గళంగా ఉంది. బుల్లెట్ ట్రెయిన్ లాగా పొద్దున మొదలుపెడితే సాయంత్రంవరకు మీరు మధ్యలో బ్రేక్ వేయకపోతే అంతే వేగంగా వెళుతుంటారు. చాలా మంచి వాగ్ధాటి కలిగిన మంత్రివర్యులు ఉండడం చాలా సంతోషం. హుద్‌హుద్ తుపాను సంభవించినపుడు వారు వచ్చి సేవలు అందించినందుకు మరొకసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వారు మంచి పనులు చేశారు, చాలా సహాయ సహకారాలు అందించారు. చాలా సంతోషం. కాబట్టి వారు చేసిన మేలు ఎపుడూ మరచిపోలేం. అలాగే మందల కమ్యూనిటీ విషయం కూడా చాలా కాలం నుంచి పెండింగ్‌లో ఉన్నది. ఆ విషయం కూడా మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లాను. ఏకసభ్య కమిషన్ ఎపుడు వేస్తారో, దానిలో ఈ కులాన్ని కూడా పొందుపరచి ఆ విషయంలో నిర్ణయం తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

...

అట్లాగే ప్రతిపక్షం అనేది కూడా ఉండాలి, ఇప్పుడు ఏమైపోయిందంటే ఒక రైల్వే స్టేషన్‌లో రైల్వే ఫ్లాట్‌ఫార్మ్ ప్రక్కన ఉండే వారికి ఏ విధంగా ఉంటుందో అదే విధంగా నాకు కూడా అలవాటైపోయింది. ఇప్పుడు అంతా సైలెన్స్ అయిపోయింది. కనీసం, ఏదో కొంచెం లేకపోతే ఇబ్బందిగా ఉంది. అందుకు ప్రతిపక్షం మాట వచ్చింది కాబట్టి నేను కూడా ప్రతిపక్ష సభ్యులను, ప్రతిపక్షనేత అయిన జగన్మోహన్‌రెడ్డి గారిని కోరుతున్నాను, దయచేసి సోమవారం నుంచి తప్పనిసరిగా అసెంబ్లీకి వస్తే బాగుంటుంది. ప్రజా సమస్యల మీద స్పందించడానికి, ప్రభుత్వం

దృష్టికి తీసుకువెళ్లడానికి, చాలా మంచి అవకాశాన్ని కోల్పోతున్నారనేది నా వ్యక్తిగతమైన అభిప్రాయం. ఇది వరకు మీకు గుర్తుండే ఉంటుంది, మనకు క్లాసెస్ తీసుకున్నారు. సభ్యులందరికీ ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆ కార్యక్రమానికి కేంద్రమంత్రివర్యులు శ్రీ వెంకయ్యనాయుడు గారు, పెద్దపెద్ద నాయకులు కూడా చాలా మంది హాజరయ్యారు. తమరు కూడా హాజరయ్యారు.

(ఈ సందర్భంలో ' ప్రతిపక్ష నాయకుడు రాలేదు' అనే మాట ట్రెజరీ బెంచీల వైపు నుండి వినిపించింది)

ప్రతిపక్ష నాయకుడు రాలేదు. కానీ మిగిలిన సభ్యులు హాజరు కావడం, వారితో నేను మాట్లాడటం కూడా జరిగింది. ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డి గారు ఒక్కసారి ఆలోచించి, ప్రజలు మనల్ని ప్రజాప్రతినిధులుగా ఎంపిక చేసి ఈ సభకు పంపించారు. కాబట్టి ప్రజల సమస్యలను ఈ సభలో చెప్పవలసిన అవసరం ఉంది. వారికి తమరి ద్వారా మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే వారితో ఫోన్‌లో మాట్లాడటానికి ఆయన ఫోన్ నెంబర్ నా దగ్గర లేదు. అందుకని తమరి ద్వారా నేను తెలియజేసుకుంటున్నాను. తర్వాత మన మంత్రివర్యులు ఇంతకు ముందు మాట్లాడుతూ ఒక విషయం చెప్పారు. చంద్రబాబునాయుడుగారు పడుకున్న వారిని లేపి లోక్‌సభకు పంపించారని, మరి మేము కూడా పడుకుంటే మాకేమైనా టికెట్లు ఇస్తారేమో మాకు తెలియదు. ఎవరైనా లోక్‌సభకు వెళ్లాలంటే బాగా పడుకుంటే టికెట్లు ఇస్తారేమోననే భావన నాకైతే అర్థమైయ్యింది. బాగా పని చేసే వాళ్లకు, మెలుకువగా ఉండి చూస్తున్న వాళ్లకి ఈ టికెట్లు ఉంటాయో లేదో నాకు తెలియదు. దానిని మంత్రి గారు తర్వాత ఎప్పుడైనా క్లారిఫై చేయాల్సిందిగా తమరి ద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను. నమస్కారం అధ్యక్ష.

మిస్టర్ స్పీకర్: ఒక్క ప్రతిపక్షమే కాదు గౌరవ సభ్యులందరికీ కూడా చట్టసభలోకి రావడం ఒక హక్కు, బాధ్యత కూడా, అది వారి ఆలోచనకే ఒదిలిపెడదాం.

**MR.SPEAKER: Question Nos. 659 and 852 are postponed at the request of the Members.**

**The question No. 1021 is deemed to have been answered.**

**L.A.Q.No. 1021** | **Sri Kalamata Venkata Ramana Murthy**

a) the extent of land requested by Bharat Atomic Power Corporation to acquire in Srikakulam District for construction of Atomic Power Plant;

b) If so, of restricted zone and the extent of residential zone therein;

c) Whether land acquisition will be done as per the central land acquisition Act. 2014?

**The Minister for Energy (Sri Nara Chandrababu Naidu)**

a) 2041.27 acres Sir.

b) Restricted zone will be over a radius of 1 K.M. from the Nuclear Reactor where no activity will be allowed.

Stabilization zone will be over a radius of 5 KM from the Nuclear Reactor where normal growth is allowed and no big industries will be allowed.

c) 2041.27 acres Sir.

d) Yes Sir.

**ప్రశ్న నెం.780 (100) శ్రీ వి.ప్రభాకర్ చౌదరి, ఎం.ఎల్.ఏ.,**

**గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః-**

అ) రాష్ట్రంలోని వివిధ నగరాలలో శిల్పారామాలను ఏర్పాటు చేయడానికి సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయా?

ఆ) అయితే, అనంతపురంలో శిల్పారామాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారి తరపున కార్మిక, ఉపాధి, యూత్ సర్వీసుల శాఖ మంత్రి (శ్రీ కె.అచ్చెన్నాయుడు,టెక్కలి)**

అ) అవునండీ.

ఆ) రూ.5.00 కోట్ల వ్యయంతో 13వ ఆర్థిక సంఘం గ్రాంట్ల క్రింద అనంతపురంలో శిల్పారామాన్ని మంజూరు చేయడమైయింది. పనులన్నీ పురోగతిలో ఉన్నాయి. బహుళ ప్రయోజనాల ఫంక్షన్ హాలు, డైనింగ్ హాలు, ఓపెన్ ఎయిర్ యాంఫి థియేటర్, హస్తకళల స్టాళ్లు, శిల్పకళా పార్కు మరియు ల్యాండ్ స్కేపింగ్ వంటి అంశాలను పునఃప్రారంభించడమైనది. అవి తుది దశలో ఉన్నాయి.

శ్రీ వి.ప్రభాకర్ చౌదరి(అనంతపురం-అర్బన్): నమస్కారం అధ్యక్షా, 1996వ సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి పిలుపు మేరకు శ్రమదానం అనే మహోద్యమంలో భాగంగా అక్కడ ఉన్న ప్రజలందరినీ సమీకరించి అరకొర నిధులతో ఉన్న ఆనాటి పురపాలక సంఘం పరిధిలో జిల్లా వాసులకు, నగర ప్రజలకు ఉపయోగపడే రీతిలో, ఒక మంచి విశాలమైన, ఆహ్లాదకరమైన మానసిక ఉల్లాసాన్ని పొందడానికి, ప్రశాంతతను పొందడానికి దోహదపడే రీతిలో, శ్రమదానం ఉద్యమంలో భాగంగా ఒక సెంట్రల్ పార్కును ఏర్పాటు చేద్దామనే ఆలోచన వచ్చింది. ఆ ఆలోచనలో భాగంగా, ఈరోజు సంఘ సంస్కర్తగా అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పాలు పంచుకున్న అన్నా హజారేగారిని కొనియాడే ఈనాటి పరిస్థితుల్లో, ఆరోజు 1996లోనే అన్నా హజారే గారిని వావిలాల గోపాల కృష్ణయ్య గారి వంటి మహోన్నతులందరినీ తీసుకొచ్చి ఆ ప్రాంతంలో ఈ యొక్క ప్రజాస్వామ్య ఉద్యమ భాగస్వామ్యంతో జరిగే ఇలాంటి ప్రాజెక్టుల గురించి, అదే విధంగా ప్రజల భాగస్వామ్యంతో ఏ విధమైన కార్యక్రమాలను చేయొచ్చని ఆరోజు కూడా వారు అభినందించారు, ప్రసంశించారు.

ఈ శిల్పారామాల గురించి ప్రత్యేకమైన శ్రద్ధను సంబంధిత మంత్రిగారు, ప్రభుత్వం తీసుకోవాల్సిన అవసరం ఉంది. కారణమేమంటే ఎక్కడైనా మంచి పాలకులు వస్తే ప్రభుత్వ పరంగా మంచి జరుగుతుంది. మరి 1999-2000 సంవత్సరం తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆ రోజు సుబ్రమణ్యేశ్వర ట్రస్ట్ గానీ లేదా ఇతరత్రా అనేకమైన ట్రస్టుల ద్వారా లోకల్‌గా తీర్మానాలను చేయించి అవి అన్యాక్రాంతం చేసి, శంకుస్థాపనలు చేసిన తరుణంలో నేను ఒక పౌరుడిగా హైకోర్టులో "పిల్" వేశాను. ఆ "పిల్" ద్వారా ఇది ప్రజలకు ఉపయోగపడే రీతిలో ఉండాల్సిన ఈ ఉద్యానవనం, అన్యాక్రాంతం కాకూడదు, ఇతరుల ప్రైవేటు ఆస్తులకు, ట్రస్టులకు ఉపయోగపడదనే నిర్ణయం తీసుకున్నాం. అదృష్టవశాత్తు ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుగారు రావడం, "పిల్" ను ఉపసంహరించుకున్న మూలాన శిల్పారామంగా దానిని తీర్చిదిద్దాలని ప్రభుత్వాన్ని కోరాము. దానికి కారణం మా అనంతపురం జిల్లాలో నిమ్మలకుంట అనే గ్రామంలో తోలు బొమ్మల ప్రదర్శన ప్రపంచ వ్యాప్తంగా బహుళ ప్రచారంలో ఉంది. మంచి ప్రశంసమైన సనాతన సాంప్రదాయాలు, గ్రామీణ సంస్కృతి ఉట్టిపడే రీతిలో ఆ శిల్పకళా నైపుణ్యాన్ని ఆ సంపదను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ప్రత్యేకంగా ఉంది. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో ఫ్యాక్షన్ సంస్కృతి ఉన్న ప్రాంతంలో గ్రామీణ కక్షల్లో మానసిక ఆందోళనలు ఉన్న పరిస్థితుల్లో వారికి ప్రశాంతతను చేకూరిస్తే కుటుంబ సమేతంగా ఆ

ప్రాంతానికి వెళ్లి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదిస్తే, అనుభూతిని పొందితే కనీసం మంచి మనస్సుతో ఆ ప్రాంతంలో ఇతరత్రా ప్రజాప్రయోజనార్థమై సామాజిక హితవు కోరే వ్యక్తులుగా వారు రూపుదిద్దుకుంటారనే భావనతో ఇలాంటి శిల్పకళారామాలను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నగరాల్లో కూడా ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

నేను మొన్న ఇక్కడ వైఎస్.రాజశేఖరరెడ్డి గారి మ్యూజియానికి వెళ్లాను. నాకున్న ఆసక్తి మేరకు వెళ్లితే ఆ సనాతన సాంప్రదాయాలు ఉట్టిపడే రీతిలో ఉన్న ఆ పురావస్తు శాఖకు సంబంధించిన అనేకమైన శిల్పకళా సంపదంతా కూడా చాలా ప్రాంతాల్లో మాదిరి ఇక్కడ కూడా ఉన్న తరుణంలో, ఈ రాష్ట్ర విభజనలో భాగంగా అవి ఏవి ఎవరికి పోతాయో తెలియని పరిస్థితి. ఒకప్పుడు ప్రపంచంలోనే ఆల్‌బర్ట్ మ్యూజియం తర్వాత రెండవ స్థానంలో ఉన్న ఈ మ్యూజియం, గతంలో ఈ రాష్ట్రం తమిళనాడు నుండి విడిపోయినప్పుడు, హైదరాబాదులో విలీనమైనప్పుడు మనం సరస్వతీ లైబ్రరీని, అదేవిధంగా చెన్నై నగరంలో ఉన్న ఎగ్మోర్ మ్యూజియంను మనం పోగొట్టుకున్నాం. గౌతమ బుద్ధుని అవశేషాలు, ఇతరత్రా సనాతన ప్రాచీన సంపదను మన భావి తరాలకు మనం ఒక ప్రాచీన సంపదగా ఆ యొక్క వాస్తవికతను ప్రతిభింబించే దృశ్యాలను భావితరాలకు అందించవలసిన బాధ్యత మనందరి మీద ఉన్నది.

అలాంటి పరిస్థితుల్లో ఈ శిల్పకళారామాలను అన్ని ప్రాంతాల్లో, అన్ని పట్టణాల్లో 13 జిల్లాల్లో, జిల్లా హెడ్ క్వార్టర్లలో, నగరాల్లో ఏర్పాటు చేయాలి. దానికి నిజంగా రాష్ట్ర విభజనలో భాగంగా అరకొర నిధులు ఉన్నాయి. అటువంటి పరిస్థితుల్లో ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలు నా ఊరు బాగుండాలి, నా జిల్లా బాగుండాలి, ఇలాంటివి ఏవైనా ప్రజల భాగస్వామ్యంతో జరిగే కార్యక్రమాలకు నావంతుగా ఒక సామాజిక హితం కోరే వ్యక్తిగా, నేను ఒక ఛారిటీతో ముందుకు వస్తామనే స్వచ్ఛంద సంస్థలుగానీ, పారిశ్రామిక వేత్తలుగానీ, పెట్టుబడిదారులు గానీ, మంచి మనస్సున్న రాజకీయవేత్తలు కూడా సమాజంలో చాలా మంది ఉన్నారు. అలాంటి వాస్తవికతను గ్రహించే స్మార్ట్ విలేజ్, స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమానికి పిలుపు నివ్వడం జరిగింది. అందులో భాగంగా మనం దీనిని అవకాశంగా తీసుకొని ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా, ప్రభుత్వ నిధులపైన ఆధారపడకుండా స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు రండి, పిపిపి ద్వారా ఆ ప్రాంతాల్లో వివిధ రకాలుగా మ్యూజికల్ ఫౌంటెయిన్, పెడల్ బోటింగ్, మోటర్ బోటింగ్ ఇతరత్రా ప్రజలకు సేద తీరడానికి, ప్రజలకు మంచి జరగడానికి, కుటుంబంతో అక్కడకు వచ్చి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించడానికి దోహదపడే ఇలాంటి అనేక ప్రాజెక్టులు మన ముఖ్యమంత్రి గారి మదిలో ఉన్నాయి కాబట్టి, ఆయన మదిలో మెదిలే ఈ యొక్క కార్యక్రమాలను కార్యరూపంలోకి తీసుకురావడానికి, ఆచరణలో పెట్టడానికి ప్రభుత్వం పెద్ద పిలుపునిచ్చి అన్ని నగరాల్లో వీటిని స్థాపించండి మేము ప్రభుత్వ భూములను ఇస్తామని చెప్పాలి. ఇవి శిల్పారామాలకే ఇవ్వాలనే ఆలోచన ఎందుకంటే, ఈ యొక్క శిల్పకళను సంరక్షించడానికి అధికారాలు పోయిన తర్వాత ఎవరు వచ్చినా ఇతరత్రా ప్రయోజనాల కోసం, సిటీల పేరుతో

రకరకాలుగా ఇవి అన్యాక్రాంతం కాకుండా టూరిజం డిపార్ట్‌మెంటు ద్వారా ఇస్తే అది కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంటే, శాశ్వతంగా సూర్యచంద్రాలు ఉన్నంతవరకు ఈ రాష్ట్రంలో ఏ ఉద్దేశంతోనైతే శిల్పకళారామాలను నిర్మించారో అవి భవిష్యత్తులో భావితరాలకు ఉపయోగపడే రీతిలో తీర్చిదిద్దడానికి దోహదపడిన ఒక మంచి ప్రభుత్వంగా ప్రజల హృదయాల్లో చిరకాలం నిలిచిపోవడానికి దోహదపడుతుంది. కాబట్టి దయచేసి ప్రజల భాగస్వామ్యంతో ఇలాంటి శిల్పారామాలను ఏర్పాటు చేయాలని గౌరవ మంత్రి గారిని తమరి ద్వారా అడుగుతున్నాను. త్వరితగతిన మీరు చేయండి, ప్రజల భాగస్వామ్యంతో ఇంకా అక్కడ దాతలను కూడా మేము తీసుకురావాలనుకొంటున్నాం, దానిని 72ఎకరాలతో ప్రారంభించాం, ఇప్పుడు 85 ఎకరాలు అయ్యింది , 100 ఎకరాలు పైబడి దానిని మనం సమీకరించుకోవచ్చు, ఒక మంచి ప్రాజెక్టుగా తీర్చిదిద్దితే అనావృష్టి ప్రాంతమైన అనంతపురం జిల్లాకు విదేశీయులే గానీ ఇతరత్రా రాష్ట్రాల నుండి వచ్చిన పర్యాటకులను కూడా ఆకర్షించడానికి, తద్వారా ఆదాయం పెరగడానికి దోహదపడుతుందని, గతంలో కూడా రోజుకు లక్ష రూపాయల చొప్పున టికెట్ల రూపంలో కలెక్ట్ చేసే వాళ్లము. ఆ విధంగా దోహదపడిన ప్రాజెక్టును ప్రోత్సహించాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా అభ్యర్థిస్తున్నాను.

...

శ్రీ కె.అచ్చెన్నాయుడు(టెక్కలి): అధ్యక్షా, శిల్పారామం గతంలో హైదరాబాద్ నగరంలో ఉండేది. అయితే, శిల్పారామాలను హైదరాబాద్‌లోనే కాకుండా ప్రతి జిల్లాలో ఉన్నటువంటి సంస్కృతి, సాంప్రదాయలు, పురాతన కలలన్నీ కూడా ఇప్పుడున్నటువంటి తరాలన్నింటికి తెలియజేయాలనే ఉద్దేశంతో అనేక ప్రాంతాల్లో శిల్పారామాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే ఇప్పటికే విశాఖపట్టణం, తిరుపతి, వై.ఎస్.ఆర్.కడప జిల్లా కేంద్రమైన కడప, పులివెందుల మరియు పుట్టపర్తి నందు శిల్పారామాలను ఏర్పాటు చేయడమే కాకుండా ఇప్పటికే ప్రారంభించబడ్డాయి. అంతేగాకుండా, 13వ ఆర్థిక సంఘం నిధులతో ఒక్కో శిల్పారామం ఏర్పాటుకు ప్రభుత్వం రూ.5.00 కోట్లు మంజూరు చేసి, అదనంగా ఇప్పుడు గౌరవ సభ్యులు అడిగిన విధంగా అనంతపురం, పొట్టిశ్రీరాములు నెల్లూరు మరియు విజయవాడ నందు ఒక్కో శిల్పారామాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత మళ్లీ మొన్న కూడా 14వ ఆర్థిక సంఘం నిధులతో రూ.6.00 కోట్ల వ్యయంతో ఐదు కొత్త శిల్పారామాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. శ్రీకాకుళం, విజయనగరం, కర్నూలు, ప్రకాశం మరియు గుంటూరు జిల్లాల్లో ఒక్కో శిల్పారామం చొప్పున, ఒక్కో శిల్పారామానికి రూ.1.00కోటి చొప్పున ఖర్చుచేసి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. త్వరలోనే పనులు ప్రారంభించబడుతాయని సభాముఖంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అయితే, ఈరోజున గౌరవసభ్యులు శ్రీ వి.ప్రభాకర్ చౌదరి గారు చెప్పినట్టుగా, మొదట ఆయన్ను కూడా అభినందించాలి. 1996వ సంవత్సరంలో అనంతపురంనందు ఉన్నటువంటి

ఒక ప్రాంతాన్ని ఇతరులు కబ్జా చేయకుండా ఆ స్థలాన్ని కాపాడటమే గాకుండా ఆ స్థలాన్ని చాలా అభివృద్ధి పరిచారు. అయితే, ప్రభుత్వాలు మారిన తరువాత ఆ స్థలాన్ని ఒక ట్రస్ట్ పేరుతో స్వాధీన పర్చుకోవాలని చాలా మంది ప్రయత్నం చేస్తే, ఆరోజున ప్రభాకర్ చౌదరి గారు అనంతపురం మునిసిపల్ చైర్మన్‌గా, ఈనాడు అనంతపురం శాసనసభ్యుడిగా ఆ స్థలాన్ని కాపాడేందుకు గాను కోర్టు వరకు వెళ్లి ఆ స్థలాన్ని రక్షించుకోగలిగారు.

అధ్యక్షా, అదృష్టవశాత్తు మళ్లీ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడింది. వారిని సంప్రదించి మొన్ననే హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నటువంటి కేసులన్నింటినీ ప్రభుత్వం ఉపసంహరించుకోవడం జరిగింది. వెంటనే ప్రభుత్వం శిల్పారామాల ఏర్పాటుకు సంబంధించిన కార్యక్రమాలను ప్రారంభించిందనే విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అందరి సహకారంతో ఇంకా ప్రభుత్వం శిల్పారామాలను అభివృద్ధి పర్చాల్సినటువంటి అవసరం ఉంది. ప్రభుత్వం ఇచ్చినటువంటి రూ.5.00 కోట్లు శిల్పారామాల ఏర్పాటు పనులకు సరిపోదు కాబట్టి తప్పనిసరిగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని భావిస్తోంది. ప్రభుత్వం ఒక టార్గెట్‌ను ఎంచుకుంది. జూన్ మాసాంతం, 2015 నాటికి శిల్పారామాలను ఏర్పాటు చేయడమే గాకుండా అదనంగా ఇంకా ఏమైనా అవసరాలున్నాయని భావిస్తే ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుందనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈరోజున మనమంతా శిల్పారామాల ఏర్పాటుకు సంబంధించిన అంశంపైన దృష్టి సారించాల్సిన అవసరముంది. పురాతన కళలు గానీ, సంస్కృతి, సంప్రదాయాలు గానీ పూర్తిగా అట్టడుగుకు పోతున్నటువంటి తరుణంలో మళ్లీ భావితరాలకు వాటినన్నింటినీ తెలియజేయాల్సిన అవసరముంది కాబట్టి ప్రభుత్వం పర్యాటక రంగాన్ని ఒక ప్రాధాన్యత అంశంగా తీసుకుని ఒకే ప్రాంతంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధిపర్చకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధిపర్చాలనే ఉద్దేశంతో, ఏయే ప్రాంతాల్లో ఏయే అంశాలకు ప్రాధాన్యత ఉందో గుర్తించి అన్నింటినీ పరిశీలన చేసి పర్యాటక రంగాన్ని రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పర్చడమే గాకుండా, శిల్పారామాలను అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో కృత నిశ్చయంతో ఉందనే విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తూ, మళ్లీ మరొకసారి గౌరవ సభ్యులు, శ్రీ వి.ప్రభాకర్ చౌదరి గారికి తెలియజేస్తున్నాను, జూన్ మాసాంతం, 2015 నాటికి అనంతపురం నందు శిల్పారామం ఏర్పాటును పూర్తిచేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ వి.ప్రభాకర్ చౌదరి(అనంతపురం-అర్బన్):అధ్యక్షా, గౌరవ మంత్రి గారు జూన్, 2015 నాటికి శిల్పారామం ఏర్పాటు పనులను పూర్తిచేయడం జరుగుతుందనే విషయాన్ని తెలియజేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా మీ ద్వారా గౌరవ మంత్రి గారికి ఒక విన్నపం చేయదలిచాను. వాస్తవంగా నేను ప్రాక్టికల్‌గా అనుభవించిన విషయాన్ని ప్రస్తావిస్తున్నాను. రాష్ట్రంలో వెయ్యి సంవత్సరాల క్రిందటి ఒక ఐరన్ ఫిరంగి

బయటపడింది. అది పూర్వకాలం నాటిదని, ఏ రాజుల కాలం నాటిదో లేదా ఏ బ్రిటీషర్స్‌దో, లేదా ఇతరత్రా ఉంటుదని నేను భావిస్తున్నాను. ఒకచోట ఆలనాపాలన లేకుండా ఒక ప్రాంతంలో ఉన్నటువంటి వస్తువు అది. మేం శిల్పకళ సంపదను, పురావస్తుకు సంబంధించిన వస్తువుల సేకరణలో భాగంగా ఆ ఐరన్ ఫిరంగిని తీసుకువచ్చి ప్రస్తుతం అనంతపురం నందు శిల్పారామం ఏర్పాటు చేస్తున్న ప్రదేశంలో ఉంచడం జరిగింది. రాష్ట్రంలో ఇంకా అనేక ప్రాంతాల్లో అట్లాంటి శిల్పకళ, పురావస్తుకు సంబంధించిన వస్తువులు, ఎవరికీ తెలియకుండా రోడ్డుకు ఇరువైపుల్లో, భూముల్లో పాతుకుపోయి ఉన్నాయి. అలాంటి వాటిని ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్ వెతికితీయాల్సిన అవసరముంది. గౌరవ మంత్రి గారిని మీద్వారా ప్రత్యేకంగా కోరేదేమిటంటే, ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్‌తో మరియు రెవెన్యూ డిపార్ట్‌మెంట్లతో కోఆర్డినేట్ చేసుకుని శిల్పకళకు సంబంధించిన పురాతన వస్తువులను సమీకరించి, శిల్పారామాలను ఏర్పాటుచేసే ప్రదేశానికి చేర్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. తద్వారా పూర్వవైభవాన్ని చాటిచెప్పడానికి, పూర్వ ఔన్నత్యాన్ని చాటిచెప్పడానికి, ప్రతిబింబించే ప్రదర్శనకుగాను సనాతన సంప్రదాయాలను కూడా వెతికితీసినట్టు అవుతుంది. కాబట్టి, వాటిని పరిరక్షించే చర్యలను చేపట్టవల్సిందిగా మీద్వారా గౌరవ మంత్రి గారిని అభ్యర్థిస్తున్నాను.

శ్రీ కె.అచ్చెన్నాయుడు(టెక్కలి):అధ్యక్షా, రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో పురాతన హస్తకళలు, పూర్వకాలానికి సంబంధించిన పురావస్తు వస్తువులు చాలా బయటపడుతున్నాయి. ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్‌తో పర్యాటక శాఖను అనుసంధానం చేసుకుని ఏయే ప్రాంతాల్లో, ఏయే జిల్లాల్లో ఇటువంటి వస్తువులు బయటపడుతున్నాయో అన్నింటినీ పరిరక్షించేందుకుగాను పర్యాటక శాఖతో ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్‌ను, అవసరమైతే రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌ను కోఆర్డినేట్ చేసుకుని వాటన్నింటినీ దగ్గర్లోని శిల్పారామాలకు తరలించి ప్రజానీకానికి వాటి చరిత్రనంతా తెలియజేసే విధంగా ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. తప్పనిసరిగా గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని సత్వర చర్యలు ప్రభుత్వం చేపడుతుందని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

**MR SPEAKER: Now, the Question Hour is over.**

**All the papers included in the agenda are deemed to have been laid on the table of the House.**

## <u>PAPERS LAID ON THE TABLE</u>

1) A copy in each of 15th, 16th and 17th Annual Reports of Andhra Pradesh Road Development Corporation for the year 2011-2012,

2012-2013 and 2013-2014 as required under section 38(4) of the APRDC Act. No. 1 of 1998.

**MR SPEAKER: Now, We will take up Zero Hour.**

## జీరో అవర్

శ్రీమతి జి. లక్ష్మీదేవి (శ్రీకాకుళం): నమస్కారం అధ్యక్షా, శ్రీకాకుళం నియోజకవర్గంలో రాజీవ్ గృహకల్ప ద్వారా నిర్మించిన గృహాలు చాలావరకు పాడైపోయాయి. వాటిని పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టవల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా రాజీవ్ స్వగృహ పథకం ద్వారా జిల్లాలోని చాలా మంది ప్రభుత్వోద్యోగస్తులు ఇళ్ల కొరకు డబ్బు వెచ్చించినారు. కానీ, ఆ అంశంలో ప్రభుత్వం ఎటువంటి చర్య కూడా ఇంతవరకు తీసుకోలేదు. వారికి డబ్బు వాపస్ చేయడమో, స్థలాన్నివ్వడమో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీమతి కిమిడి మృణాళిని(చీపురుపల్లి): అధ్యక్షా, గౌరవ సభ్యురాలు శ్రీమతి జి.లక్ష్మీదేవి గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.**

శ్రీ ఆర్.జితేంద్రగౌడ్(గుంతకల్లు): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారి చొరవతో మరియు గౌరవ మైనర్ ఇరిగేషన్ శాఖామాత్యుల కృషి, పట్టుదలతో హంద్రీ- నీవా సుజల స్రవంతి కాలువల ద్వారా నా నియోజకవర్గంలోని చెరువుల్లో తాగునీటిని నింపడం జరిగింది. ఇదే నియోజకవర్గంలో గుత్తి సబ్‌బ్రాంచ్ కెనాల్ క్రింద సుమారు 17 వేల ఎకరాల ఆయకట్టు భూమి ఉంది. ఈ ఆయకట్టు భూమికి హంద్రీ- నీవా సుజల స్రవంతి ద్వారా గుత్తి సబ్ బ్రాంచ్ కెనాల్‌కు పైప్‌లైన్ ద్వారా నీటిని విడుదల చేయడం కూడా జరిగింది. కాబట్టి ఆయకట్టు భూమిని స్థిరీకరణ చేయవల్సిందిగా తమరిద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ రావెల కిశోర్‌బాబు(ప్రత్తిపాడు): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాలను నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖామాత్యుల దృష్టికి సదరు అంశాలను తీసుకువెళ్లి సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుంది.**

శ్రీ కె.రామకృష్ణ(వెంకటగిరి): అధ్యక్షా, మా వెంకటగిరి నియోజకవర్గం బాగా వెనుకబడిన నియోజకవర్గం. మా ప్రాంతంలో అడవి పోరంబోకునందు గత 40 సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటూ చాలా మంది జీవనం సాగిస్తున్నారు. ఆ భూమి వారికే చెందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. అదేవిధంగా డి.కె.టి. భూమి నందు కూడా గత 40 సంవత్సరాలుగా కొంత మంది రైతులు వ్యవసాయం చేసుకుంటున్నారు. ఆ భూమి ప్రభుత్వానిదని చెబుతున్నారు. కానీ రైతులైతే గత 40 సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటున్నారు. ఆ విషయాన్ని కూడా పరిశీలించి ఎవరైతే వ్యవసాయం చేసుకుంటున్నారో, వారికి పట్టాలివ్వవల్సిందిగా తమరి ద్వారా గౌరవమంత్రి గారిని కోరుతున్నాను. అదేవిధంగా మా నియోజకవర్గంలోని సైదాపురం నందు కొంత ఇనామ్ భూమి ఉంది. అందులో గత 40-50 సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇంతవరకు వాళ్లకు ప్రభుత్వం తరఫున పట్టాదారు పాస్ పుస్తకమంటూ ఏదీ లేదు. తద్వారా ప్రభుత్వం ఇచ్చే ఎటువంటి రాయితీలూ వాళ్లకు అందడం లే దు. అక్కడ ఉన్న వారంతా అర ఎకరో, ఒక ఎకరం భూమిలో వ్యవసాయం చేసుకుంటున్నవారే. అడవి పోరంబోకు భూమిలో కూడా ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బి.సి. వర్గాలకు చెందిన చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వం పరిశీలించి అడవి పోరంబోకు భూమిలో గానీ, డి.కె.టి. భూమి నందు గానీ, ఇనామ్ భూముల్లో గానీ ఎవరైతే వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారో వాళ్లకే ఆ భూమి చెందే విధంగా చర్యలు చేపట్టవల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మంత్రి గారు..

**శ్రీ రావెల కిశోర్‌బాబు (ప్రత్తిపాడు): అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు చెప్పిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి వర్యుల దృష్టికి సదరు అంశాలను తీసుకువెళ్లి సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుంది.**

…

మిస్టర్ స్పీకర్ ః అప్పలనాయుడు గారు.

శ్రీ కె.అప్పలనాయుడు (గజపతినగరం)ః గత 10 సంవత్సరాలుగా కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్న సమయంలో వ్యవస్థలన్నీ కూడా నిర్వీర్యం చేశారు. అందులో భాగంగానే, ప్రైమరీ హెల్త్ పూర్తిగా నిర్లక్ష్యం కాబడింది. పీహెచ్‌సీ, సీహెచ్‌సీలు జిల్లా హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్స్ అన్నీ ఉన్నాయి. ముఖ్యంగా మౌలిక సదుపాయలున్న చోట డాక్టర్లు ఉండరు. డాక్టర్లు ఉన్నచోట మౌలిక సదుపాయాలు ఉండడం లేదు. ఉదాహరణకు జనరల్ సర్జరీ పోస్ట్ ఉన్న దగ్గర

థియేటర్ తదితర పరికారాలు ఉండటం లేదు. థియేటర్ తదితర పరికరాలు ఉన్నచోట Anesthetist posts లేవు. ఎందుకు ఇవ్వన్నీ చెబుతున్నాను అంటే అధ్యక్షా తమరు మా అందరికన్నా అనుభవం ఉన్న ఒక డాక్టరు. కాబట్టి తమరు ఉన్న సమయంలోనే ఈ సమస్యలన్నిటికీ పరిష్కార మార్గం చూపిస్తారని చెబుతున్నాను. నా నియోజకవర్గం గజపతినగరంలో సీహెచ్ ఆసుపత్రి ఉంది. ఆ ఆసుపత్రిమీద సుమారు 2లక్షలమంది జనాభా ఆధారపడి ఉన్నారు.

ఆ చుట్టుప్రక్కల 4-5 గ్రామాల్లో ఎవరికి ఏమైనా ఆహెల్త్ సెంటర్‌కే వచ్చి చూపించుకునే పరిస్థితి ఉంటే ఆ సీహెచ్ ఎంసీహెచ్ హాస్పటల్... మీకు తెలుసు అధ్యక్షా, ఎంసీహెచ్ హాస్పటల్‌లో జనరల్ సర్జన్ పోస్ట్ ఉండదు. కానీ గ్రామీణ ప్రాంతంలో జనరల్ మెడిసిన్ కానీ, గైనకాలజిస్ట్ తోపాటుగా జనరల్ సర్జన్ పోస్ట్‌కూడా ఉంటే, గ్రామీణ ప్రాంతాల్లోని వారికి ఏఆరోగ్య సమస్య వచ్చినా వారికి వైద్య సదుపాయం కల్పించాల్సిన అవసరం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో Acute Emergenciesలో మనం కొన్ని మాత్రమే handle చేయగలం. అలా కొన్ని చేయాలన్నా General Surgeon Post అవసరం. దానితోపాటు Anesthetist కూడా ఉంటే అక్కడ వారికి వైద్య సదుపాయం కల్పించిన వారమవుతాము.

ఎంసీహెచ్ హస్పిటల్ కాబట్టి నామ్స్‌లో రాదు. దీనికి ఏదైనా అవకాశం ఉంటే, నామ్స్‌ను సడలించి ఆ రెండు పోస్ట్‌లను కూడా ముఖ్యంగా ఏదైతే గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి ఆసుపత్రులున్నాయో వాటన్నింటిలో కూడా General Surgeon, Anesthetist post create చేయగలిగితే, గ్రామీణ ప్రాంతాల్లో ఉండేవారికి ఒక చక్కని సదుపాయం అందించగలిగిన ప్రభుత్వం అవుతుందని తమద్వారా మంత్రి గారికి తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : మంత్రి గారు..

**శ్రీమతి కె.మృణాళిని (చీపురుపల్లి): నమస్కారం అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు చెప్పిన అంశాలన్నీ నోట్ చేసుకోవడం జరిగింది. General Surgeon, Gynecologist, Anesthetist posts కావాలన్నారు. తప్పనిసరిగా సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకువెళతాను.**

మిస్టర్ స్పీకర్ : పార్థసారథి గారు...

శ్రీ బి.కె.పార్థసారథి(పెనుకొండ) : అధ్యక్షా బెంగళూరు-హైదరాబాద్ జాతీయ రహదారి ఏర్పాటైన తరువాత గత 5-6 సంవత్సరాల కాలంలో నా నియోజకవర్గం పెనుకొండ నుండి రాప్తాడు వరకు జాతీయ రహదారిపై అక్కడక్కడ బ్రిడ్జెస్, ఫ్లైఓవర్స్ లేక తరుచూ యాక్సిడెంట్స్

చోటు చేసుకుంటున్నాయి. దాదాపు 4-5 సంవత్సరాల కాలంలోనే సుమారు 60-70 మంది యాక్సిడెంట్స్‌తో ప్రాణాలు కోల్పోయారు. కాబట్టి National Highway Authority of India దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లాలి. పాలసముద్రం వద్ద గానీ, కృష్ణదేవరాయ సర్కిల్ పెనుకొండ, అమ్మవారిపల్లి, రాప్తాడు ప్రాంతాల్లో తరచుగా ఎక్కడైతే యాక్సిడెంట్స్ సంభవిస్తున్నాయో ఆ ప్రాంతాల్లో Flyovers, Bridgesను ఏర్పాటు చేయగలిగితే, ప్రాణాలు బలిగొనకుండా కాపాడిన వారమవుతాం. సత్వరమే దీనిపై చర్యలు చేపట్టాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మంత్రిగారు.

**శ్రీ ఆర్.కిషోర్‌బాబు (ప్రత్తిపాడు): గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటాం.**

మిస్టర్ స్పీకర్ : శ్యాం సుందర్ శివాజీ గారు..

శ్రీ జి.ఎస్.ఎస్ శివాజి (పలాస): అధ్యక్షా, అత్యంత ప్రాధాన్యత ఉన్న విషయం, విద్యకు సంబంధించి, మానవ వనరులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోనీ National Council for Teachers Education Institution, Southern Region Bangaloreలో ఉంది. వారు వివిధ భాషా పండిట్స్‌గా ట్రైనింగ్ ఇస్తుంటారు. హిందీ, తెలుగు, ఉర్దూ వంటి అన్ని భాషలకు శిక్షణ ఉంటుంది. వారు ఈనెల మూడవ తేదీన సమావేశం అయ్యి, వారి సమావేశపు ఎజెండా 130 ప్రకారం ప్రభుత్వ సంస్థలతో అంటే ఆంధ్రప్రభుత్వం, తెలంగాణా ప్రభుత్వం (ఆ ప్రభుత్వం విషయం మనది కాదు) మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంకు సంబంధించి తెలుగు పండిట్స్‌కానీ, హిందీ పండిట్స్ కానీ, హిందీ ప్రచార సమితి వారితో నడపబడుతున్న సంస్థల గుర్తింపును రద్దు చేశారు. అందువలన వేలాది మంది విద్యార్థులు రోడ్డున పడబోతున్నారు. కాబట్టి ఈ విషయాన్ని ప్రభుత్వం వెంటనే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లవలసిన అవసరం ఉంది.

తమద్వారా మరో విషయం మనవి చేస్తున్నాను. ఆ విషయాన్ని గతంలో కూడా మనవి చేశాను. తిరిగి ఆవిషయాన్ని పునరావృతం చేస్తున్నాను. రిపోర్టర్స్ మేము చెప్పింది నోట్ చేసుకుంటున్నారు. కనీసం వారి ద్వారానైనా మేము రైజ్ చేసిన important issues Acknowledgements శాసనసభాపతి ద్వారా నైనా మాకు అందించాలని కోరుతున్నాను. వెంటనే స్పందించకపోతే, వేలాదిమంది విద్యార్థులు రోడ్డున పడబోతున్న విషయాన్ని కూడా తమద్వారా సభదృష్టికి తీసుకువస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారు..

**శ్రీ ఆర్.కిషోర్‌బాబు(ప్రత్తిపాడు) : అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రివర్యుల దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకుంటాం.**

మిస్టర్ స్పీకర్ : విష్ణుకుమార్ రాజు గారు..

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం-నార్త్) : అధ్యక్షా, విశాఖపట్నంలో గంగవరం పోర్టు ఉంది. దానికి ప్రభుత్వం రూ.53కోట్లు ఖర్చుపెట్టింది. 1850 ఎకరాలు గంగవరం పోర్టుకు ఇవ్వడం జరిగింది. Employment criteria చూస్తే చాలా విచిత్రంగా ఉంది. ఎందుకంటే, ఐటీ కంపెనీలో ఒక ఎకరం ఇస్తే, వారికి 500 ఉద్యోగాలు ఇవ్వాలన్న నిబంధన ఉంది. వీరికి 1850ఎకరాలు ఇస్తే jobs promised 600. 600 ఉద్యోగాలు ఇస్తే సరిపోతుందని నిబంధన ఉంది. అది చాలా తక్కువ అధ్యక్షా. తరువాత వారు ఇచ్చింది కూడా 508 మందికే ఉద్యోగాలు ఇచ్చారు. వారిచ్చిన Commitment ప్రకారం ఇంకా 92 మందికి ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉంది. కానీ ఇవ్వలేదు. ఎందుకు ఇవ్వలేదు అని అడిగితే, వారు చెబుతున్న సమాధానం, విషయం కోర్టులో ఉందని చెబుతున్నారు. కోర్టులో చాలాకాలం నుండి పెండింగ్ ఉంది కానీ, వారు ఆవిషయంపై శ్రద్ధ చూపించడం లేదు. కోర్టులో ఉందనే సాకుతో వారికి ఉద్యోగాలు ఇవ్వకుండా వారికి ఇవ్వాల్సిన మొత్తాలను కూడా జిల్లా కలెక్టర్ గారికి డిపాజిట్ చేస్తున్నామని చెబుతున్నారు. ఇవన్నీ చూసినట్లైతే, వారిని ఉద్యోగాల్లోకి తీసుకోకూడదన్న ప్లాన్‌తో చేస్తున్నట్లు కనిపిస్తోంది. మరొకవిషయం ఏమంటే, Financial Package 2800 మందికి ప్రతీనెల 3000 చొప్పున ఇస్తామని అగ్రిమెంట్‌లో ఉంది. ఇప్పటివరకు వారు ఇచ్చింది 33నెలలు మాత్రమే ఇచ్చారు.

...

అగ్రిమెంట్‌లో till the completion of the Zetti అని ఉంది. వాళ్లకు జెట్టీ కట్టాలని, ఈ జెట్టీ కట్టే వరకూ ఈ ఫైనాన్షియల్ ప్యాకేజీని వర్తింపజేస్తామన్నట్లు అగ్రిమెంట్‌లో ఉందని మా దృష్టికి వచ్చింది. వాళ్లకు మాత్రం సెప్టెంబరు 1, 2008వ సంవత్సరం వరకు జీవన భృతి ఇచ్చారు. తర్వాత 7 సంవత్సరాల నుంచి అదీ కూడా చెల్లించడం మానేశారు. జెట్టీ నిర్మాణం మాకు సంబంధం లేదు, అది రాష్ట్ర ప్రభుత్వమే కట్టాలని వాళ్లు చెబుతున్నారు. ఇక్కడ జెట్టీ లేని మూలంగా జీవనోపాధి లేక చాలామంది ఇబ్బంది పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. గంగవరం పోర్టును ఇటీవల పి.ఎ.సి. కమిటీ విజిట్ చేసినప్పుడు ఆ విషయాన్ని మా దృష్టికి తీసుకొచ్చారు. మన ఎమ్మెల్యే అక్కడ కూడా చాలా ఇబ్బంది పడ్డారు. తప్పనిసరిగా దీనిని ప్రభుత్వం దృష్టికి, సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి, దీనిపై వెంటనే ఒక కమిటీని వేసి.. శ్రీ పల్లా శ్రీనివాసరావు ఎమ్మెల్యే కూడా ఆ ప్రాంతంలో ఉన్నారు. వెంటనే ఒక కమిటీ వేసి, ఇక్కడ జరుగుతున్న unrest people లో పెరిగిపోతుంది. అది కొంచెం ఇబ్బందికర పరిస్థితి ఉంది.

తప్పనిసరిగా ఒక కమిటీని వేసి, దీంట్లో ఉన్న ఇబ్బందులను సరిచేస్తే, అటు ప్రజలకూ చాలా ఉపయోగకరంగా ఉంటుంది, ఇటు ప్రభుత్వం కూడా ఇబ్బందిపడే పరిస్థితి ఉండదు.

మిస్టర్ స్పీకర్ః మినిష్టరు గారు.

**శ్రీ రావెల కిషోర్ బాబు(ప్రత్తిపాడు)ః అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. గంగవరం పోర్టుకు సంబంధించి, ఎంప్లాయిమెంట్‌కు సంబంధించి, ఫైనాన్షియల్ ప్యాకేజీకి సంబంధించి సంబంధిత మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లి, తప్పకుండా అన్ని చర్యలూ చేపడతాం.**

మిస్టర్ స్పీకర్ః బి.సి. జనార్ధనరెడ్డి గారు.

శ్రీ బి.సి. జనార్ధనరెడి(బనగానపల్లి)ః అధ్యక్షా, ధన్యవాదాలు. ఆర్ అండ్ బి శాఖకు సంబంధించింది. ఈ ఆర్ అండ్ బి శాఖ నిర్లక్ష్యంతో, ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతుంది. ఎందుకంటే, మండల స్థాయిలో గాని, ఈ రోడ్ల మీద స్పీడ్ బ్రేక్స్ వేసినచోట ఎక్కడా కుడా Caution (హెచ్చరిక) బోర్డులు లేనందున చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. చాలామంది మోటారుసైకిలు మీద వెళ్లినవాళ్లు ప్రమాదాలకు గురై, చనిపోవడం, కాళ్లూ చేతులూ విరగడం, తర్వాత ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. మనం ఈ రోడ్ల నిర్మాణాలకు కోట్లాది రూపాయలను ఖర్చు పెడుతున్నాం గానీ, దానిమీద అధికారులు ఎలాంటివి కూడా, ఎక్కడా కూడా హెచ్చరిక బోర్డులు గాని... రాత్రిపూట ప్రయాణం చేసినప్పుడు కూడా ఆ హెచ్చరిక బోర్డులు లేనందువలన చాలా ఇబ్బందులు వస్తున్నాయి. కాబట్టి, ఆర్ అండ్ బి శాఖను మీద్వారా మనవి చేస్తున్నాను. ఎక్కడైతే ఈ స్పీడ్ బ్రేకులున్నాయో, అక్కడ ఖచ్చితంగా ఈ హెచ్చరిక బోర్డులను పెట్టి, ప్రమాదాలను నివారించాలని కోరుతున్నాను.

అలాగే కల్వర్టులను కూడా రోడ్లపైన ఓపెన్ చేసి పెడుతున్నారు. అక్కడ కూడా హెచ్చరిక బోర్డులను పెట్టని మూలంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. అంతేకాకుండా, ఈ కల్వర్టుల నిర్మాణం కోసం వర్షాకాలంలోనే ఓపెన్ చేస్తారు. మనందరం కూడా చాలా గ్రామాల్లో చూస్తుంటాం. ఆ కల్వర్టును వర్షాకాలంలో ఓపెన్ చేయడం వలన, మనం ఎక్కడికైనా వెళ్లినప్పుడు ఈ వాహనాలన్నీ అక్కడే నిలబడిపోయి, బురదలో ఇరుక్కుపోవడం వలన ట్రాఫిక్ కూడా జాం అవుతుంది. కాబట్టి, వర్షాకాలంలో కాకుండా వేసవికాలంలో కల్వర్టులు ఓపెన్‌చేసి రిపేరు చేస్తే బాగుంటుందని కోరుకుంటున్నాను. ఎందుకంటే ప్రతీరోజూ మనమంతా చూస్తుంటాం. స్పీడ్‌బ్రేకర్ వచ్చిన దగ్గర మనం అనుకుంటాం గానీ, ఎవరూ కూడా దానిగురించి పట్టించుకోవడం లేదు. కాబట్టి దయచేసి ఈ హెచ్చరిక బోర్డులను పెట్టేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీద్వారా మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిష్టరు గారు.

**శ్రీమతి కిమిడి మృణాళిని(చీపురుపల్లి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు నోట్ చేసుకున్నాను. చాలా ముఖ్యమైన విషయాలు. స్పీడ్ బ్రేకర్ల దగ్గర హెచ్చరిక బోర్డులుండాలి, అదేవిధంగా కల్వర్టుల దగ్గర కూడా హెచ్చరిక బోర్డులుండాలి. అదేవిధంగా కల్వర్టులను వర్షాకాలంలో ఓపెన్ చేయకూడదన్న విషయాన్ని చెప్పారు, తప్పకుండా ఆర్ అండ్ బి మినిష్టరు గారికి తెలియజేస్తాను. నమస్కారం.**

మిస్టర్ స్పీకర్ః హనుమంతరాయ చౌదరి గారు.

శ్రీ హనుమంతరాయ చౌదరి(కల్యాణ్‌దుర్గం)ః అధ్యక్షా, నమస్కారం. కల్యాణ్‌దుర్గం నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతం. మీకు కూడా తెలుసు. మా ప్రాంతంలో ఇండ్లు నిర్మాణం చేశారు. వాళ్లకిష్టమొచ్చినట్టు దోచుకున్నారు. వాళ్లు దోచుకున్నది ఎక్కడున్నా కూడా, తర్వాత వచ్చిన ప్రభుత్వానికి మాత్రం ఇబ్బంది అవుతుంది. కల్యాణ్‌దుర్గం నియోజకవర్గంలో ములకనూరు అనే గ్రామంలో 2006వ సంవత్సరంలో 127 ఇండ్లు మంజూరు అయ్యాయి. ఈ 127 ఇండ్లకు గాను 35 ఇండ్లు మాత్రమే పూర్తయ్యి వాటిలో చేరారు. 105 ఇండ్లకు పేర్లు లేవు, లేదా పేర్లు ఉన్నా డబుల్ ఎంట్రీ. వీటి ప్రకారం అక్కడ పునాదులు కూడా వేసే పరిస్థితి లేదు. మొన్న మంత్రిగారు మా నియోజకవర్గానికి వచ్చినప్పుడు కూడా చెప్పాను. (గౌరవ మంత్రి శ్రీమతి కిమిడి మృణాళిని గారినుద్దేశించి) మా నియోజకవర్గమే కాదమ్మా, ప్రతీ గ్రామంలో కూడా పూర్తిగా అన్యాయం జరిగిందమ్మా. దానిమీద తప్పకుండా ఒక కమిటీని వేయండి. తప్పకుండా ఎంక్వైరీ చేసి, వాళ్లమీద చర్యలు తీసుకోమని మంత్రిగారిని డిమాండ్ చేశాను. మిగిలిన 60, 70 ఇండ్లు కూడా వివిధ దశలలో ఉన్నాయి కానీ, వాటిలో ఎటువంటి పురోగతీ లేదు. వైఎస్సార్ కాంగ్రెస్ వాళ్లు ఎప్పుడూ చెబుతుంటారు మా నేత, మా దివగంతనేత, బాగా మేసేటువంటి నేత అన్న పరిస్థితి ఉంది. అది కరెక్టు కాదు. అక్కడ పూర్తిగా దోచుకున్నారన్న విషయం అందరకూ అర్థమవుతుంది. కాబట్టి, దానిమీద తప్పకుండా ఒక కమిటీని వేసి నియోజకవర్గాల్లో జరిగిన అన్యాయాన్ని వెలికితీయాలని మీద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిష్టరు గారు.

**శ్రీమతి కిమిడి మృణాళిని(చీపురుపల్లి)ః అధ్యక్షా, హనుమంతరాయ చౌదరిగారు చెప్పినట్టు, 20 రోజుల క్రితమే అనంతపూరం జిల్లాకు వెళ్లాను. అప్పుడు కూడా మీటింగ్‌లో ఇదే విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. కల్యాణ్‌దుర్గం నియోజకవర్గంలో ములకనూరు గ్రామంలో జరిగిన irregularities పైన ప్రత్యేక దర్యాప్తు చేస్తామని ఆరోజు కూడా చెప్పడం జరిగింది.**

**ఇప్పుడు కూడా చెబుతున్నాను. రెండు మూడు రోజుల్లో హైదరాబాదు నుంచి అధికారులను ప్రత్యేక దర్యాప్తు కోసం అక్కడికి పంపిస్తామని ఈ సందర్భంగా మీద్వారా వారికి తెలియజేస్తున్నాను.**

మిస్టర్ స్పీకర్: పల్లా శ్రీనివాసరావుగారు.

శ్రీ పల్లా శ్రీనివాసరావు (గాజువాక): స్పీకర్ సర్, మాది గాజువాక నియోజకవర్గం. అక్కడ చాలా విచిత్రమైన పరిస్థితులున్నాయి. దానివల్ల చాలామంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దానికి ప్రధానంగా కారణాలు ఏమంటే, అక్కడ 80 శాతం భూములకు రిజిస్ట్రేషన్ లేకపోవడం. గాజువాకలో ఉన్న భూములు ఇనామీ భూములు, dispute అని చెప్పి గత 20 సంవత్సరాలుగా రిజిస్ట్రేషన్ చెయ్యటం లేదు. అదేకాకుండా R&R package కింద స్టీల్‌ప్లాంట్‌లో కొంత ల్యాండ్, గంగవరం పోర్టుకి కొంత ల్యాండ్ ఈ R&R package కింద వీళ్లందరికీ అక్కడ ప్లాట్లు ఇవ్వడం జరిగింది. ఆ ల్యాండ్స్ కూడా ఈ 22/ఎ కింద లిస్ట్‌లోకి తీసుకొచ్చినా గత 5 సంవత్సరాల నుంచి రిజిస్ట్రేషన్స్ చెయ్యటం లేదు. ఇవేకాకుండా APIIC లో కొన్ని ఇబ్బందులున్నాయి. అవి కాకుండా unsettled village అని చెప్పి రిజిస్ట్రేషన్ చేయటం లేదు. సుమారుగా చెప్పాలంటే 80శాతం వరకు మా నియోజకవర్గంలో రిజిస్ట్రేషన్స్ కావటం లేదు. ఇలా ఒకవైపు రిజిస్ట్రేషన్ కాకపోవడం, మరోవైపు బాగా అభివృద్ధి చెందుతున్నందున, ఎక్కువమంది వివిధ ప్రాంతాల నుంచి మా ప్రాంతానికి వచ్చి సెటిల్ అవుతున్నారు. ఇవన్నీ చూసి రిజిస్ట్రేషన్ చేయకపోవటం వలన, ఎవరైనా ప్లాన్‌ను అప్రూవల్‌కు పెట్టుకున్నా సరే, మునిసిపాలిటీ వాళ్లు ఏం చేస్తున్నారంటే దానికి డబ్బులు కట్టించుకుని, ఆ ప్లాన్‌ను రిజెక్ట్ చేస్తున్నారు. మునిసిపాలిటీవాళ్లు ఏమంటున్నారంటే మీరు కట్టుకోవచ్చు గానీ, అప్రూవల్ అయితే మేం ఇవ్వలేము అని అక్కడున్న ఇబ్బందులను చెబుతున్నారు. ప్రజలు ఫుట్టింగ్ వేసినప్పుడు, కోలమ్స్ వేసినప్పుడు కూడా ఎవరూ ఇబ్బంది పెట్టరు. కరెక్టుగా స్లాబ్‌కు వచ్చేసరికి RTI Act ను తీసుకుని కొంతమంది, అలాగే పవిత్రమైన విలేఖరి వృత్తికి మచ్చ తెచ్చే విధంగా రిపోర్టర్స్ అని కొంతమంది, వీళ్లందరూ కలిసి వాళ్లను బ్లాక్‌మెయిల్ చేయడం జరుగుతుంది. కనుక మీద్వారా సంబంధిత మంత్రిగారికి తెలియజేసేదేమంటే, RTI ముసుగులో చేసిన వారిపైన చర్యలు తీసుకోవలసిందిగా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా మా గాజువాక ప్రాంతంలో తొందరగా రిజిస్ట్రేషన్లు అయ్యేటట్లు చూడవలసిందిగా కోరుతున్నాను. మా గాజువాక నియోజకవర్గంలో మీరు ఏ ఇష్యూను తీసుకున్నా అది రాష్ట్రం లెవెల్లో రిఫ్లెక్ట్ అవుతుంది. ఎందుకంటే అన్నీ resolutions. Un settled village అని చెప్పి, సుమారు 6 దశాబ్దాలుగా రిజిస్ట్రేషన్లు కావట్లేదంటే, ఇది బాగా ఆలోచించవలసిన విషయం. గాజువాకలో కూడా no man lands అని అంటున్నారు. అది అర్థం కాని పరిస్థితి. వాళ్ల భూములను తీసుకుని, వాళ్ల సెటిల్‌మెంట్ కోసం R&R Package

కింద ఇచ్చిన భూములను మళ్లీ ఇవాళ రిజిస్ట్రేషన్లు ఆపేసి చాలా ఇబ్బందులు పెడుతున్నారు. దానివల్ల మా గాజువాక నియోజకవర్గంలో ఏరకమైన అభివృద్ధి కార్యక్రమాలను కూడా తీసుకొనే పరిస్థితి లేదు.  కాబట్టి అక్కడ తొందరగా చర్యలు తీసుకుని అక్కడ రిజిస్ట్రేషన్లు చేయాలని మీద్వారా సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిష్టరు గారు.

**శ్రీ రావెల కిషోర్ బాబు (ప్రత్తిపాడు)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పల్లా శ్రీనివాసరావుగారు ఈ సభ దృష్టికి తీసుకొచ్చిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి తెలియజేసి తగిన చర్యలు తీసుకుంటాం.**

మిస్టర్ స్పీకర్ః కె.ఎస్.ఎన్.ఎస్. రాజుగారు.

...

శ్రీ కె.ఎస్.ఎన్.ఎస్. రాజు(చోడవరం)ః అధ్యక్షా, మా చోడవరం నియోజకవర్గంలోని విశాఖపట్నం జిల్లా రోలుగుంట మండలం, జే.పీ.అగ్రహారం అనే గ్రామముంది. ఆ గ్రామమంతా కూడా ఇనాము గ్రామం. ఇనామ్‌దారులున్నారు, రైతులున్నారు. గత 5 సంవత్సరాలుగా రైతులంతా కూడా తాము ఉంటున్నటువంటి భూములకు పాస్‌పుస్తకాలివ్వాలి, టైటిల్ డీడ్స్ ఇవ్వాలి అంటూ అనేక పర్యాయాలు అర్జీలు పెట్టుకున్నారు. గతంలో కలెక్టర్ గారు సంబంధిత అధికారులను పంపించి ఇనామ్ దారుల, రైతుల భూములను సర్వే కూడా చేయించారు. ఈ మధ్యకాలంలో ఒక తహసీల్దారుగారు వచ్చి రైతులకు ఇవ్వాల్సిన టైటిల్ డీడ్స్, పాస్ పుస్తకాలు ఇవ్వకుండా ఇనామ్‌దారులతో కుమ్మక్కై, ఇనామ్‌దారులకే పాస్‌పుస్తకాలు ఇవ్వడం జరిగింది. దానిమీద మేము కలెక్టరు గారికి ఫిర్యాదు చేస్తే, వారు ఒక ఎంక్వైరీ ఆఫీసరుని నియమించి, ఇనామ్‌దారులకు పంపించినటువంటి పాస్‌పుస్తకాలు, టైటిల్ డీడ్స్ తెప్పించారు. ఆ పుస్తకాలు తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించినటువంటివి. అవి తీసుకువచ్చి ఇక్కడ ఇవ్వడం జరిగింది. వెంటనే తహసీల్దారు గారిని సస్పెండ్ చేసి చర్య తీసుకోవాలని నేను కలెక్టర్ గారిని రిక్వెస్ట్ చేశాను. ఇనామ్ యాక్ట్ ప్రకారంగా గ్రామంలో విచారణ జరిపించి రైతులకు న్యాయం చేయాలని కలెక్టర్ గారిని డిమాండ్ చేస్తే, ఇంతవరకూ నాలుగైదుసార్లు తిరిగినప్పటికీ, రైతులకు న్యాయం జరుగలేదు. రైతులకు న్యాయం జరిగే విధంగా, వారి ఇంట్రెస్టులను ప్రొటెక్ట్ చేసే విధంగా టైటిల్ డీడ్స్‌గానీ, పాస్‌పుస్తకాలు గానీ ఉండాలి గానీ, ఇనామ్‌దారులను ప్రొటెక్ట్ చేసే విధంగా ఉండకూడదు కాబట్టి, మన ప్రభుత్వంలో ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలని తమ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మంత్రి గారు.

**శ్రీమతి కిమిడి మృణాళిని(చీపురుపల్లి): నమస్కారం అధ్యక్షా, చోడవరం ఎమ్మెల్యే రాజు గారు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది. ఇనామ్‌దారులకు కాకుండా, రైతులకు టైటిల్ డీడ్స్, పట్టాదారు పాస్‌పుస్తకాలు అందేవిధంగా చర్యలు తీసుకుని, అధికారులమీద కఠిన చర్యలు తీసుకోవలసిందిగా వారు కోరడం జరిగింది. తప్పకుండా సంబంధిత మంత్రివర్యులకు తెలియజేసి, తగు చర్యలు తీసుకుంటామని మీద్వారా తెలియజేస్తున్నాను.**

మిస్టర్ స్పీకర్: పి. శ్రీనివాసులు రెడ్డి గారు

శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (కొవ్వూరు) : అధ్యక్షా, నా నియోజకవర్గం పూర్తిగా డెల్టా ప్రాంతం. ప్రభుత్వం నిర్ణయించిన కనీస గిట్టుబాటు ధర కూడా అందక మా ప్రాంత రైతులందరూ కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సంవత్సరం పంట దిగుబడి కూడా తగ్గిపోయింది. ఇక్కడున్న గౌరవ శాసనసభ్యుల్లో దాదాపు 80శాతం మంది వ్యవసాయ రైతు కుటుంబాల నుండి వచ్చిన వారే. కాబట్టి, రైతుకు రావలసిన కనీస మద్దతు ధర విషయంలో, ఈ శాసన సభలో ఒక తీర్మానం చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలనీ, తద్వారా రైతుకు మద్దతు ధర పెంచేందుకు ప్రయత్నం జరగాలనీ, తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈరోజు దళారీ వ్యవస్థనుండి రైతును కాపాడవలసిన అవసరం ఉంది. రైతుల పరిస్థితులపై దృష్టిపెట్టి, వాళ్ళకు కళ్ళాలు ఏర్పాటు చేయాలి, వాళ్ళు పండించిన ధాన్యాన్ని నిలువ ఉంచుకోవడానికి గిడ్డంగులను ఏర్పాటు చేసుకోవలసిన అవసరాన్ని కూడా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు ధాన్యాన్ని డ్వాక్రామహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేసే ఏర్పాట్లు చేస్తున్నా కూడా, రైతులందరికీ కూడా ఒకేసారి పంటలు చేతికి రావడం వల్ల, ఒక్కరోజులోనే అందరూ అమ్మడం సాధ్యం కాకపోవడం వల్ల, రోజులు గడుస్తున్న కొద్దీ ఈ దళారులు మధ్యలోకి వచ్చి, మొదటిరోజు ఒక **పుటకి** రూ.14,000లు చెల్లిస్తే, రోజు, రోజుకూ ధరను తగ్గిస్తూ, రైతులను దగా చేస్తున్నన్నారనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. తమరు కూడా రైతుల కొరకు ఎన్నో ఉద్యమాలు చేసినటువంటి నాయకులు. కనీసం **పుటకి** రూ.15,000ల నుండి రూ.14,000ల వరకు గిట్టుబాటు ధర పలికినా కూడా రైతుకు ఉపశమనం కలుగుతుంది. కాబట్టి, గౌరవ స్పీకర్ గారిని కోరేదేమంటే, తమరు కూడా ఈ విషయమై ప్రభుత్వానికి సూచించి, ప్రభుత్వం కూడా ఈ విషయమై దృష్టి కేంద్రీకరించి, ఈ విషయమై ఈ సభలో ఏకగ్రీవంగా తీర్మానించి, ఆ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపడం ద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి, రైతుకు కనీస మద్దతు ధర లభించే విధంగా చర్యలు తీసుకోవాలని నేను ప్రభుత్వానికి సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: మంత్రి గారు.

**శ్రీమతి కిమిడి మృణాళిని(చీపురుపల్లి): అధ్యక్షా, గౌరవనీయులు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు, రైతులకు గిట్టుబాటు ధర రావాలనే ఉద్దేశంతోనే ప్యాడీ ప్రొక్యూర్మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేసి, డ్వాక్రా మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేసి, 48 గంటల లోగా ఈ డబ్బులు, ఆ రైతులకు అందేవిధంగా చర్యలను తీసుకోవడం జరిగింది. అయితే గౌరవ సభ్యులు శ్రీనివాసులు రెడ్డి గారు మాట్లాడుతూ కేంద్రంపై ఒత్తిడి తేవడం ద్వారా రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలనీ, ధాన్యం గిట్టుబాటు ధరలు రావాలనీ, మధ్యదళారుల నుండి రైతులను కాపాడాలనీ కోరారు. సంబంధిత మంత్రివర్యులకు ఈ విషయాలను తెలియజేస్తామని తమరి ద్వారా వారికి తెలియపరుస్తున్నాను.**

మిస్టర్ స్పీకర్: జి. సూర్యనారాయణ గారూ.

శ్రీ జి. సూర్యనారాయణ(ధర్మవరం): ఈ సంవత్సరం హెచ్.ఎన్.ఎస్.ఎస్. ద్వారా జీడిపల్లి రిజర్వాయర్‌కు, గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు గౌరవ నీటిపారుదల శాఖామాత్యులు 11.8 టి.ఎం.సి.ల నీటిని తీసుకురావడం జరిగింది. అందులో భాగంగా ఉరవకొండ, సింగినమల, రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలలోని దాదాపు 75 చెరువులకు నీళ్ళివ్వడం జరిగింది. అందుకు ప్రత్యేకంగా గౌరవ ముఖ్యమంత్రి గారికీ, నీటిపారుదల శాఖామాత్యుల వారికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం. అదేవిధంగా 50శాతం, 25 శాతం చొప్పున మరో 70 నుండి 80 చెరువులకు కూడా ఇవ్వడం జరిగింది. మా జిల్లాలో 24,000ల బోర్లు రీఛార్జ్ అయ్యాయి. దాదాపు 79,000 ఎకరాల్లో అదనంగా పంటలు వేసుకోవటం జరిగింది. ఈ సంవత్సరం ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన చొరవ తీసుకోవడంవల్లనే ఇది జరిగింది. ముఖ్యంగా ధర్మవరం రైట్ బ్రాంచ్ కెనాల్‌కు, వంద రోజుల పాటు దాదాపు 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. కానీ, అక్కడ చెరువులోకి కేవలం 150 నుండి 200ల క్యూసెక్కుల నీళ్ళు మాత్రమే వచ్చాయి. కాబట్టి, ఈ కెనాల్‌కు దాదాపు 70 నుండి 80 కి.మీ.లు లైనింగ్ అవసరముంది. లైనింగ్ ఏర్పాటుచేస్తే, మా జిల్లాలో దాదాపు సగానికిపైగా నీళ్ళు అందించే పరిస్థితి ఉంటుంది.

ఇది కాకుండా, శ్రీశైలం రిజర్వాయర్ నుంచి, హెచ్.ఎన్.ఎస్.ఎస్.నుండి అనంతపురం జిల్లాకు కేవలం 3నుండి 4 పంపులు మాత్రమే పనిచేశాయి. 1400 నుండి 1500 క్యూసెక్కుల నీటిని పంప్ చేస్తే అక్కడికి వచ్చేటప్పటికి, కేవలం 800 నుండి 850 క్యూసెక్కుల నీళ్ళు మాత్రమే వచ్చాయి. ఈ హెచ్.ఎన్.ఎస్.ఎస్.కు కూడా లైనింగ్ ఏర్పాటు చేస్తే, ఖచ్చితంగా 11 పంపులు పనిచేస్తాయి. ఈ 11 పంపులు పనిచేస్తే, రోజుకు 3,850 క్యూసెక్కుల చొప్పున మూడు రోజులకు ఒక టి.ఎమ్.సి. నీళ్ళు మా జిల్లాకు వచ్చే పరిస్థితి ఉంటుంది. కాబట్టి

తప్పకుండా ఈ సంవత్సరం హెచ్.ఎన్.ఎస్.ఎస్.కు లైనింగ్ ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాను.

అంతేకాకుండా, గత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కెనాల్ కోసం దాదాపు రూ.5,700కోట్లు ఖర్చు పెట్టిందని చెబుతున్నారు. అందులో కేవలం రూ.16కోట్లతో ఎస్కేప్‌లు అయినా పెట్టి ఉంటే, పంపు చేసే పరిస్థితైనా ఉండేది. జలయజ్ఞం-ధనయజ్ఞం అన్నట్లుగా వాళ్ళు దోచుకున్నారే గానీ, ప్రజలకు ఉపయోగపడే పని ఏదీ జరగలేదు. నిజంగా ఎంక్వైరీ చేస్తే, కనీసం రూ.3000కోట్ల పని కూడా అక్కడ జరగలేదని తెలుస్తుంది. ఎర్త్ వర్క్ మాత్రమే చేసుకుని, సిమెంట్ వర్క్ చేయకుండా వదిలేసి పారిపోయే పరిస్థితికి వచ్చారు. కాబట్టి, ఈ కాంట్రాక్టర్లపైన వెంటనే చర్యలు తీసుకుని, వచ్చే సంవత్సరానికైనా ఈ లైనింగ్ పనులు పూర్తి చేయాలని సంబంధిత మంత్రివర్యులకు తెలియజేసుకుంటున్నాను.

అంతేగాక, ధర్మవరం రైట్ బ్రాంచ్ కెనాల్ ద్వారా కనీసం 2 టి.ఎమ్.సి.ల నీళ్ళని ఇవ్వాలని అడుగుతున్నాను. అదేవిధంగా హెచ్.ఎన్.ఎస్.ఎస్. 315 దగ్గర స్లూయిస్ ఏర్పాటు చేసి, అక్కడి నుండి ధర్మవరం నియోజకవర్గంలోని 20 నుండి 25 చెరువులకు నీరందించగలిగే అవకాశం కలిపించాలని కోరుతూ, తప్పకుండా గౌరవ మంత్రిగారు ఈ విషయాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నాకు ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్ః మంత్రి గారూ

**శ్రీమతి కిమిడి మృణాళిని(చీపురు పల్లి)ః అధ్యక్షా, ధర్మవరం శాసనసభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది. హెచ్.ఎన్.ఎస్.ఎస్. కెనాల్ నుండి స్లూయిస్‌ల నిర్మాణం చేయాలనీ, లైనింగ్ చేయాలనీ, మూడురోజులకు 1 టి.ఎమ్.సీ నీళ్ళిస్తే 50 టి.ఎమ్.సి.ల నీళ్ళు వస్తాయనీ, అదేవిధంగా గత ప్రభుత్వంలోని జలయజ్ఞం, ధనయజ్ఞంగా మారి రూ.5700కోట్లు ఖర్చుచేయగా, వాస్తవానికి రూ.3000కోట్లు మాత్రమే ఖర్చు చేశారనీ, మిగతా దంతా కూడా దుర్వినియోగమయిందనీ, సదరు విషయమై దర్యాప్తు చేయాలని కూడా కోరడం జరిగింది. అదేవిధంగా ధర్మవరం రైట్ మెయిన్ ఛానల్ లైనింగ్ పనులు చేయించవలసిందిగా కోరారు. ఈ విషయాలన్నీ నోట్ చేసుకున్నాను. మీ ద్వారా సంబంధిత మంత్రివర్యులకు తెలియజే స్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.**

...

శ్రీ కూన రవికుమార్(ఆముదాలవలస)ః అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో కీర్తిశేషులు నందమూరి తారక రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆరు చిన్ననీటి వనరుల ప్రాజెక్టులను ప్రారంభించారు. నా నియోజకవర్గం ఆముదాలవలసలో బొమ్మిక, కడగంటి రిజర్వాయర్లు పనులు పూర్తి అయ్యాయి కాని నేటికి 25 సంవత్సరాలు కావస్తున్నా కెనాల్ సిస్టం

ఏర్పాటు కాలేదు. దానివల్ల ప్రతీ వర్షాకాలంలో రిజర్వాయర్లు పూర్తిగా నిండిపోయిన తరువాత 6, 7 గ్రామాలు పూర్తిగా వరద ముంపుకు గురవుతున్నాయి. దానివల్ల గ్రామ ప్రజలు ఇళ్లు రైతులు పంటలు కోల్పోతున్నారు. ప్రతి సంవత్సరం ఇదే సమస్య ఉంటుంది.

ఆ రెండు రిజర్వాయర్లకు రైట్ మరియు లెఫ్ట్ కెనాల్ సిస్టంను తక్షణమే మంజూరు చేయాలని, ముందుగా ఆ గ్రామాలను వరద ముంపు నుంచి కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ బొమ్మిక రిజర్వాయర్‌ను చాలా నాసిరకంగా కట్టారు. రిజర్వాయర్ నీటితో నిండి ప్రవహించేది ఒక ఎత్తు అయితే రిజర్వాయర్ క్రింది నుంచి కూడా నీరు బయటికి వస్తుంది. ఆ రిజర్వాయర్ కట్టిన కాంట్రాక్టర్‌పై కూడా తగిన చర్యలు తీసుకునే విధంగా పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇంకొక విషయం. . .

మిస్టర్ స్పీకర్ : రవికుమార్ గారూ, సాధారణంగా జీరో అవర్‌లో ఒక అంశాన్ని మాత్రమే ప్రస్తావించవలసి ఉంటుంది.

శ్రీ కూన రవికుమార్(ఆముదాలవలస): అలాగే అధ్యక్షా. ఇది ఒక పాలసీ విషయానికి సంబంధించినది. రాష్ట్రంలో నగర పంచాయితీలుగా చాలా ప్రాంతాలను తీసుకున్నారు. నగర పంచాయితీల స్టేటస్ నుంచి మునిసిపల్ స్టేటస్‌కు వెళుతున్నాయి. పంచాయితీలకు మునిసిపల్ స్టేటస్ వచ్చాక కొన్ని పద్ధతులు ఉండాలి. కనీసం వైద్యశాలలు లేవు. ప్రభుత్వం ఈ విషయాన్ని ఒక పాలసీగా తీసుకొని ప్రతి మునిసిపాలిటీలో కనీసం 10 బెడెడ్, 20 బెడెడ్, 30 బెడెడ్ గాని వైద్యశాలలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఇక National Rural Health Mission (NRHM) Project కింద Urban Health Mission లో కూడా ప్రైవేటు వారి ఆధ్వర్యంలో నడిచే విధంగా చిన్న సబ్ సెంటర్స్ మాత్రమే ఇస్తున్నారు. అవి కూడా పూర్తిస్థాయిలో ఇవ్వడం లేదు. కేంద్ర ప్రభుత్వ పాలసీకింద మనం వాటితో సర్దుబాటు చేసుకోలేకపోతున్నాం. ఎందుకంటే జనాభా 50,000 కంటే తక్కువగా ఉంటే ఇది వర్తిస్తుంది. కనుక అన్ని మునిసిపాలిటీలలో కనీసం ఒక వైద్యశాల హెడ్‌క్వార్టర్స్‌లో ఉండే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సూచన చేస్తున్నాను.

**శ్రీమతి కిమిడి మృణాళిని(చీపురుపల్లి): అధ్యక్షా, గౌరవసభ్యులు రెండు రిజర్వాయర్ల నిర్మాణం జరిగిందని, కాలువల నిర్మాణం జరగలేదని, దానివల్ల వచ్చే సమస్యలు కూడా చెప్పారు. అలాగే ఈ నిర్మాణాలు నాసిరకంగా కట్టడం వల్ల రిజర్వాయర్ క్రింద నుంచి నీరు బయటికి రావడం వల్ల వరదముప్పు ఎక్కువగా ఉందన్నారు. సంబంధిత కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోమన్నారు. ఈ విషయాలన్నీ నోట్ చేసుకున్నాం. సంబంధిత మంత్రి గారికి రాతపూర్వకంగా తెలియజేసి తగిన చర్యలు తీసుకుంటాం.**

**అదేవిధంగా మునిసిపల్ పరిధిలో కనీసం 10 బెడెడ్ హాస్పిటల్ నిర్మాణం జరగాలని సూచించారు. ఈ విషయాలను సంబంధిత మంత్రి గారికి తెలియజేస్తామని గౌరవసభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.**

శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు(విశాఖపట్నం-ఈస్ట్): అధ్యక్షా, విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం పరిధిలోని వాసువానిపాలెం మత్స్యకారుల గ్రామంలో అత్యధికసంఖ్యలో సాంప్రదాయ మత్స్యకారులు జీవిస్తున్నారు. గత ప్రభుత్వంలో ఈ గ్రామంలో పట్టణ ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈ విషయాన్ని ప్రస్తుత ఆరోగ్య శాఖా మంత్రి గారి దృష్టికి కూడా తీసుకువెళ్ళడం జరిగింది. మరొక మత్స్యకారుల గ్రామం పెదజాలరి పేటలో కూడా పట్టణ ఆరోగ్య కేంద్రం ఏర్పాటుచేయాలని కోరడం జరిగింది. ఎన్‌యుహెచ్‌ఎం గైడ్‌లైన్స్ క్రింద ఈ గ్రామంలో 50,000 జనాభా దాటిఉన్నారు. మంత్రిగారిని వెంటనే చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

ఆదేవిధంగా అరిలోవ ప్రాంతంలో ఎఫ్‌ఆర్‌యు 30 పడకల వైద్యశాలగా మార్చమని కోరడం జరిగింది. అప్పుడున్న ఎఫ్‌ఆర్‌యును కూడా రెడ్‌క్రాస్ సంస్థ వారు నిర్వహిస్తున్నారు. 30 పడకల వైద్యశాలగా మార్చితే రెడ్‌క్రాస్ సంస్థ వారు నిర్వహిస్తామంటున్నారు. దానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా ఉంది. కనుక వెంటనే 30 పడకల హాస్పిటల్‌ను మంజూరు చేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీమతి కిమిడి మృణాళిని (చీపురుపల్లి): అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాలు నోట్ చేసుకోవడం జరిగింది. సాంప్రదాయ మత్స్యకారులు ఉన్న చోట పట్టణ ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. పెదజాలరిపేటలో 50,000 జనాభా దాటిఉన్నారని, అలాగే మత్స్యకారుల గ్రామాలలో పట్టణ ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే అరిలోవలో ఎఫ్‌ఆర్‌యు 30 పడకల వైద్యశాలగా మార్చమని కోరారు. ఈ విషయాలను సంబంధిత మంత్రిర్యులకు తెలియజేస్తామని గౌరవసభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.**

శ్రీమతి కె. లలితకుమారి (శృంగవరపుకోట): అధ్యక్షా, నా నియోజకవర్గంలోని ఎస్.కోట మండలంలో కమ్యూనిటీ హాస్పిటల్ ఉంది. ఏజెన్సీకి, అరకుకు వెళ్లే ముఖద్వారం నా నియోజకవర్గ పరిధిలో ఉంది. ఐదు మండలాలతోపాటు అరకు, అనంతగిరి మండలాల ప్రజలు వైద్యసేవల కోసం ఆ కమ్యూనిటి హాస్పిటల్‌కు వస్తుంటారు. 50 పడకల హాస్పిటల్‌ను 100 పడకల హాస్పిటల్‌గా మార్చమని గత ప్రభుత్వ హయాంలో ప్రతిపాదనలు పంపడం జరిగింది. విద్యకు, వైద్యానికి ముఖ్యమంత్రి ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో 50 పడకల హాస్పిటల్‌ను 100 పడకల ఏరియా హాస్పిటల్‌గా మార్చాలని తమరి ద్వారా సంబంధిత ఆరోగ్య శాఖా మంత్రి గారిని నేను కోరుతున్నాను.

**శ్రీమతి కిమిడి మృణాళిని(చీపురుపల్లి) : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాలు నోట్ చేసుకోవడం జరిగింది. 50 పడకల హాస్పిటల్‌ను 100 పడకల ఏరియా హాస్పిటల్‌గా మార్చాలని సంబంధిత మంత్రివర్యులకు ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. ఈ విషయాలను సంబంధిత మంత్రిర్యులకు తెలియజేస్తామని గౌరవసభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.**

శ్రీ పి.రామాంజనేయులు (భీమవరం): అధ్యక్షా, నేను మాట్లాడేది పట్టిసీమ ఎత్తిపోతల గురించి. ఇటీవల శాసనసభలో దీని గురించి తీవ్ర చర్చలు జరిగాయి. ముఖ్యమంత్రి గారు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని గురించి మా జిల్లాకు సంబంధించిన 15 మంది శాసనసభ్యులలో ఎవరూ మాట్లాడలేదు. ఎందుకంటే ముఖ్యమంత్రి గారు సుదీర్ఘ అనుభవం ఉన్న వ్యక్తి, మా జిల్లాకు అన్యాయం చేయరనే ఉద్దేశంతో మేము మాట్లాడలేదు. ఈ విషయంలో ప్రజలు చాలా ఆందోళనపడుతున్నారు. ఈ సభ ద్వారా ప్రజలకు ఒక మెసేజ్ వెళ్ళాలి.

వరదలు వచ్చినపుడు మాత్రమే నీరు తోడడానికి పంపు సిస్టంను ఉపయోగించుకోవాలి. వరదలు రానపుడు, నీరు చాలా తక్కువగా ఉన్నప్పుడు పంప్ చేయడానికి వీలుపడదు అనే సిస్టంతో పంపులు పెట్టినట్లైతే బాగుంటుంది. ఫ్లడ్ వచ్చినపుడే నీరు లిఫ్ట్ చేసుకోడానికి వీలు కలుగుతుంది. ఫ్లడ్ రానపుడు నీరు లిఫ్ట్ చేసినా ఆ పంపులు పనిచేయవు. టెక్నికల్‌గా ఇంజనీర్లు రికార్డు చేసి ప్రజలకు తెలియజేసినట్లైతే రైతులు ఆందోళన చెందకుండా ఉంటారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి గారు టెక్నికల్ వారిని పిలిపించి, మాట్లాడి, ఎట్టి పరిస్థితులలో కూడా ఫ్లడ్ వచ్చినపుడే వాటర్ లిఫ్టింగ్ జరుగుతుందని, ఫ్లడ్ రానపుడు లిఫ్ట్ చేసినా నీరు పంపుల ద్వారా సరఫరా కుదరదనే భావన ప్రజలకు, రైతులకు కలుగజేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: రామాంజనేయులు గారూ,పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ సిస్టంలో ఫ్లడ్ వాటర్‌ను మాత్రమే తీసుకుంటుంది.

శ్రీ పి.రామాంజనేయులు : అధ్యక్షా, ఫ్లడ్ రానపుడు వాటర్ లిఫ్టింగ్ జరుగుతోందని ప్రజలు భయపడుతున్నారు.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ.

**శ్రీ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి(శ్రీకాళహస్తి) : అధ్యక్షా, ఏ పరిస్థితులలోను ఉభయగోదావరి జిల్లాలకి నష్టం జరిగే పని చెయ్యను అని ముఖ్యమంత్రిగారు పదే పదే చెప్పారు. తప్పకుండా వారు చెప్పిన సలహా పరిశీలించి చర్య తీసుకుంటాము.**

మిస్టర్ స్పీకర్‌: సత్యప్రభగారూ.

శ్రీ డి.ఎ.సత్యప్రభ (చిత్తూరు): అధ్యక్షా, నమస్కారం. మా చిత్తూరు జిల్లాలో పిల్లలు చాలా బాగా చదువుకుంటూ ఉంటారు. మొన్న ఆరుగురు పిల్లలు జూనియర్ కాలేజ్ ప్రతిభా అవార్డులు కూడా తీసుకున్నారు. ఇదే కాకుండా గత రెండు సంవత్సరాలలో మా ట్రస్ట్ స్కూల్‌లో 1000మంది పిల్లలు ఉంటే మాకు రూ.42,00,000 వరకూ గవర్నమెంటు గ్రాంట్‌లు వచ్చాయి. అంత చక్కగా పిల్లలు చదువుకుంటారు. గవర్నమెంటు స్కూల్‌లో ఉన్న కొంతమంది పిల్లలు ఇక్కడి విద్యాభివృద్ధిని చూసి జాయిన్ అయ్యారు. వాళ్లకి కూడా మా ట్రస్ట్ తరపున రూ.42,000 ఆ పిల్లలకు ఇచ్చి వారిని ప్రోత్సహించాము. ఇది ఒక చిన్న ఉదాహరణగా నేను చెబుతున్నాను. మన సాంఘిక సంక్షేమ శాఖ  నుంచి, మనదేశం నుంచి విదేశాలకు వెళ్లి చదువుకునే పిల్లలకు మన ముఖ్యమంత్రిగారు సహాయం చేసి పంపించాలనే ఆలోచనతో విదేశాలకు వెళ్లి చదువుకుంటున్నారు. అటువంటి కొంతమంది పిల్లలు అక్కడ చదువుకుని అక్కడే సెటిల్ అయిపోతున్నారు. వాళ్ల స్కిల్, నాలెడ్జ్ అక్కడే ఆగిపోతోంది. అట్లా గవర్నమెంటు తరపున పంపించిన పిల్లలు ఎవరైనా ఉంటే వారిని మన గవర్నమెంటు ఒక అగ్రిమెంట్ చేసుకుని వాళ్లు  తిరిగి మనదేశానికి వచ్చి ఇక్కడ కనీసం ఒకటి, రెండు సంవత్సరాలు మన మాతృదేశానికి సేవ చేసినట్లయితే బాగుంటుంది. మనం వారికి చిన్నప్పటినుంచి చదువు కోసం స్కాలర్‌షిప్‌లు ఇచ్చి చదివిస్తాం దానికి వారు కృతజ్ఞత తెలిపినట్లు ఉంటుంది, మన దేశం కూడా స్కిల్డ్ స్టూడెంట్స్ వల్ల డెవలప్ అయ్యే పరిస్థితి కూడా వస్తుంది. వాళ్లు అక్కడికి వెళ్లి నేర్చుకున్న దానిని మన పిల్లలకు చెప్పడానికి అవకాశం ఉంటుందని తెలుపుతున్నాను.

**శ్రీ రావెల కిషోర్‌బాబు(ప్రత్తిపాడు): అధ్యక్షా, గౌరవ శాసనసభ్యురాలు తెలియజేసిన విషయాన్ని గతంలో వారి జిల్లాకు వెళ్లినపుడు నా దృష్టికి తీసుకువచ్చారు. తప్పకుండా “ఎన్.టి.ఆర్ విద్యోన్నతి పథకం“ ద్వారా విదేశాలలో చదువుకోడానికి ఎస్.సి, ఎస్.టి విద్యార్థి, విద్యార్థినీలకు కొత్త పథకం తీసుకువచ్చాం. దానికి వారు చెప్పిన సలహాలను, సూచనలను నోట్ చేసుకున్నాను. తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటాను.**

మిస్టర్ స్పీకర్‌: ప్రభాకర్ చౌదరిగారూ.

శ్రీ వి.ప్రభాకర్ చౌదరి(అనంతపురం రూరల్): అధ్యక్షా, నిజంగా నిన్న సభ జరిగిన విషయంలో కానీ, ఇతరత్రా బయట ఉన్న విషయాలను కూడా చూస్తే రాజ్యాంగం ప్రకారం కొందరికి  వారి వారి స్థాయిలను బట్టి  అధికారాలు ఇచ్చారు. ముఖ్యమంత్రిగారు, గవర్నర్‌గారు, స్పీకర్‌గారు లేదా ఇతర మంత్రులు కానీ, ప్రధానమంత్రి, రాష్ట్రపతి అని ఎవరి స్థాయి వారిని గుర్తించి ఆ స్థాయికి తగ్గట్టు ప్రవర్తించాల్సిన అవసరం అందరిమీదా ఉంది.  గతంలో ఉన్న ప్రభుత్వం అనుసరించిన కొన్ని తప్పుడు విధానాల ఫలితంగా ఇచ్చిన అనుమతులను

యథేచ్ఛగా ఉపయోగించుకుని వివిధ ప్రాంతాలలో కొంతమంది ప్రజాప్రతినిధులు గానీ, స్థానిక సంస్థల ప్రతినిధులు గానీ రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారు. ఉదాహరణకు ఈ పీ-కాన్ లైట్ ఏదైతే ఉందో దానిని కొంతమంది మాత్రమే రాజ్యాంగం ప్రకారం వేసుకోవాలి. అదేవిధంగా లెటర్‌ప్యాడ్‌లను కూడా కొంతమంది గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అని వేసుకుంటున్నారు. నేను మా నగరంలో చాలా ప్రాంతాలలో చూశాను. అంబులెన్స్‌లో ఎవరైనా వ్యక్తి వెళుతుంటే అంబులెన్స్‌కి ఎవరైనా మానవత్వంతో దారి ఇచ్చి పంపించాలి. ఎందుకంటే అపస్మారక స్థితిలో ఉంటారు, వారి ప్రాణ సంరక్షణ బాధ్యత మనది కాబట్టి మానవత్వంతో ప్రతీ వ్యక్తి సహకరించాలి. దీనిని కర్ణాటకలో బాగా ఆచరిస్తున్నారు. కాకపోతే ఈ సైరన్‌లు ఎవరైతే వేసుకుంటున్నారో వారిని చూసి ఇది అంబులెన్స్‌కాదు, రాజకీయనాయకులు అన్న భావన ప్రజలలో వచ్చి అంబులెన్స్‌కి కూడా దారి ఇవ్వని పరిస్థితి అనేక ప్రాంతాలలో ఉంటోంది. దయచేసి స్పీకర్‌గారూ, హోం మంత్రిగారూ ఇక్కడే ఉన్నారు గవర్నమెంటు లెటర్‌ప్యాడ్‌లను ఎవరు వాడుకోవచ్చు, కారుపైన బ్లూలైట్స్ ఎవరు వేసుకోవచ్చు అన్న విషయాన్ని గౌరవమంత్రిగారు తెలియజేయవలసినదిగా కోరుతున్నాను. ఆ సైరన్ పట్టణ ప్రాంతాలలో, నగర ప్రాంతాలలో నిర్దేశిత పరిమితి గల అధికారానికి లోబడి ఉన్న అధికారికి మాత్రమే అనుమతించే విధంగా సంబంధిత జిల్లా పోలీసు సూపరింటెండెంట్ గార్లకి హోంమంత్రి ఆదేశిస్తే మనం కొంతమంది ప్రాణాలను కాపాడిన వాళ్లము అవుతాము. ఇది మానవత్వానికి సంబంధించినది. ప్రత్యేకంగా మీరు చొరవ తీసుకుని చర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః హోం మినిస్టర్‌గారూ, ఇది నిజమే. ఎందుకంటే ప్రతి ఒక్క పదవిలో ఉన్న వ్యక్తికి సంబంధించిన ప్రొటోకాల్స్, నిబంధనలు, నియమాలు ఉంటాయి. వాటిని ఉల్లంఘించి కూడా ఉపయోగించినపుడు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. నా దృష్టికి కూడా కొన్ని వచ్చాయి. దయచేసి దానిని మీరు గమనించాలి.

**శ్రీ ఎస్.చినరాజప్ప(పెద్దాపురం)ః అధ్యక్షా, తప్పకుండా ఎవరైతే అర్హులు కాని వారు లైట్లు కానీ, లెటర్ హెడ్స్ కానీ, సైరన్ కానీ వాడుతున్నారో వారి మీద చర్యలు తీసుకోమని చెప్పి ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది.**

మిస్టర్ స్పీకర్ః బగ్గు రమణమూర్తి గారూ.

శ్రీ బగ్గు రమణమూర్తి(నర్సన్నపేట)ః అధ్యక్షా, సి.పి. రోడ్ అని ఒక రోడ్డు స్టేట్ హైవే మా నియోజకవర్గం ద్వారా ఒరిస్సా వరకూ వెడుతోంది. కొండ ప్రాంతంలో గాటి పైనుంచి ప్రయాణం చేసే ఆ దారి కొంతదూరం వంకరటింకరగా ఉండడం వలన దానిని ఈ మధ్య సరిచేస్తున్నారు. దానికొరకు కొంత ఫారెస్ట్ ల్యాండ్ అవసరమవుతోంది. చట్టానికి లోబడి దానికి

సంబంధించి చేసిన ప్రతిపాదనలకు ఈ మధ్యే భారతప్రభుత్వం కొంత సడలింపు ఇచ్చింది. ఎక్కడైతే నక్సలైట్ల ప్రభావిత ప్రాంతాలు ఉన్నాయో వాటికి వెసులుబాటు కల్పించింది. ఆ రోడ్డుని సరిచెయ్యడానికి కేవలం 1/4 హెక్టార్ల ఫారెస్ట్ ల్యాండ్ కావలసి వస్తుంది. అటవీశాఖకు R&B శాఖ నుంచి ప్రతిపాదనలు ఇచ్చినప్పటికీ, ఇంతవరకూ క్లియర్ చెయ్యకుండా, ఆ రోడ్డు పనులు నడవకుండా, ఇబ్బందికరంగా ఉంది. అందువలన రోడ్డు సరిచెయ్యడానికి అవసరమైన భూమిని అటవీశాఖ వారు ఇచ్చే విధంగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తూ సంబంధిత అధికారులు వెంటనే చర్య తీసుకోవలసిందిగా, ఆదేశాలు ఇవ్వవలసిందిగా సంబంధిత మంత్రిగారిని కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ.

**శ్రీ బి.గోపాలకృష్ణారెడ్డి(శ్రీకాళహస్తి)ః అధ్యక్షా, నోట్ చేసుకున్నాం, తప్పకుండా చర్యలు తీసుకుంటాం.**

మిస్టర్ స్పీకర్ః మల్లిఖార్జున రెడ్డిగారూ.

శ్రీ ఎం.వి. మల్లిఖార్జున రెడ్డి(రాజంపేట)ః అధ్యక్షా, ముఖ్యంగా ఈ రోజు నేను అడగబోయే ప్రశ్న డి.సి.సి బ్యాంకుకు సంబంధించినది. డి.సి.సి బ్యాంకులో గతంలో ఉన్న ప్రభుత్వం చాలా విరివిగా నిధులు అన్నీ కో-ఆపరేటివ్ సొసైటీలకు ఇచ్చారు. మరీ ముఖ్యంగా కడప జిల్లాలో అయితే చాలా ఎక్కువగా ఇచ్చారు. కానీ అప్పుడు ఉన్న సొసైటీ అధ్యక్షులు, నాయకులు, అధికారులు అందరూ కుమ్మక్కై చాలా చోట్ల బినామీ పేర్లతో దోచేశారు. అటువంటి వారిపైన మన ముఖ్యమంత్రిగారు కొన్ని జిల్లాలలో ఎంక్వైరీ వెయ్యడం జరిగింది. కడప జిల్లాలో ఎంక్వైరీలు జరిగాయి. కొన్ని జిల్లాలలో తూతూ మంత్రంగా ఎంక్వైరీలు జరిగాయి. అలా జరిగిన వాటిపై మరల ఎంక్వైరీ చేయించి సంబంధిత అధికారులపైన, అలాగే బినామీ పేర్లతో మన రాజకీయ నాయకులు ఎవరైతే తినేశారో వారందరిపైన ఎంక్వైరీ చేయించాలని, ముఖ్యంగా రాజంపేట కో-ఆపరేటివ్, మన్నూరు సొసైటీలో చాలా అక్రమాలు జరిగాయి. వాటిపైన ఎంక్వైరీ చేయించి సంబంధిత అధికారుల నుంచి నాయకుల నుంచి రికవరీ చెయ్యాలి అని సంబంధిత మంత్రిగారిని కోరుతున్నాను.

MR.SPEAKER: Minister for Co-operation, Bojjala Gopala Krishna Reddy Garu.

**శ్రీ బి.గోపాలకృష్ణారెడ్డి(శ్రీకాళహస్తి)ః అధ్యక్షా, నోట్ చేసుకున్నాను, తప్పకుండా చర్యలు తీసుకుంటాము.**

...

శ్రీ జి. శంకర్(తంబళ్ళపల్లె) : అధ్యక్షా, నమస్కారం. చిత్తూరు జిల్లాలోని తంబళ్ళపల్లె నియోజకవర్గం రాష్ట్రంలోనే చాలా వెనుకబడిన ప్రాంతం. మా జిల్లాలో ఆరు మండలాలు ఉన్నాయి. త్రాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది. ఇంతవరకు మా జిల్లా గౌరవ మంత్రిగారు గోపాల కృష్ణారెడ్డిగారు, జిల్లా అధికారులు బోర్లకు నిధులు ఇచ్చారు. కానీ, ఈ మధ్య కొత్తగా బోర్లు వేసేందుకు అవకాశం లేదు. ట్రాన్స్‌పోర్టేషనవ్ ద్వారా తెచ్చుకోమని అధికారులు చెబుతున్నారు. ట్రాన్స్‌పోర్టేషన్ సౌకర్యం కల్పించుకునేందుకు సిద్ధపడినప్పటికీ, ఎక్కడా నీళ్లు లేవు. ట్రాన్స్‌పోర్టేషన్ ద్వారా వెళ్లాలంటే 3 నుంచి 5 కిలోమిటర్ల వరకు వెళ్ళాల్సిన పరిస్థితి ఉంది. మాకు దగ్గరగా ఉండే కర్ణాటక రాష్ట్రానికి వెళ్లి నీరు తెచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. కనీసం మా మండలానికి ఒక కిలోమీటర్ దూరంలో ఉన్నా సరే, ఎక్కడైతే వాటర్ సోర్సు ఉన్నదో, అక్కడ బోర్ వేస్తే కనీసం ఒక 1500 అడుగుల్లో నీరు పడే అవకాశం ఉంది. కనీసం మండలానికి 20 నుంచి 25 కొత్త బోర్లు శాంక్షన్ ఇవ్వాలని ఈ సభ ద్వారా మీ ద్వారా గౌరవ మంత్రివర్యులకు, మరియు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, మినీ ఊటి అనే పిలుచుకునే ప్రాంతం హార్స్‌లీ హిల్స్ పేరుతో మా జిల్లాలో ఉంది. ఈ ప్రాంతం ఎప్పుడూ పర్యాటకులతో బాగా సందడిగా ఉండే ప్రాంతం. ఈ ఎండాకాలంలో నీటి సౌకర్యం లేక ఖాళీగా బోసిపోయే పరిస్థితి నెలకొని ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ మధ్యనే తంబళ్ళపల్లె నియోజకవర్గానికి వచ్చినప్పుడు విజ్ఞప్తి చేశాం. మంచినీటి సరఫరాకి రూ.25కోట్లుతో ఒక ప్రతిపాదన గౌరవ ముఖ్యమంత్రిగారికి ఇచ్చాం. ఆ ప్రతిపాదనను పరిశీలించాలని ఈ సభ ద్వారా కోరుతున్నాను. అదేవిధంగా, కనీసం పశువులు తాగడానికి కూడా నీరు లేని పరిస్థితి ఉంది. కాబట్టి కనీసం మండలానికి 3 నుంచి 4 కానీ, గ్రామానికి ఒకటి గానీ తొట్టిల ద్వారా నీటిని సరఫరా చేయాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారికి, ప్రభుత్వానికి తగిన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్: మంత్రి గారూ

**శ్రీ బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు శంకర్ గారు చెప్పినది చాలా వాస్తవం. మనుషులు త్రాగటానికి నీళ్లు లేవు. పశువులు త్రాగటానికి కూడా నీళ్లు లేవు. అయితే, శంకర్ గారు మంచినీళ్ళ కోసం ట్రాన్స్‌పోర్టేషన్‌కు కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. I am satisfied. But, ఒక కిలోమీటర్ గానీ, రెండు కిలోమీటర్లుగాని వెళ్లి నీళ్లు తెచ్చుకునే పరిస్థితి ఉంది. ఒక కిలోమీటర్ పరిధిలో బోర్ వేయగలిగితే, ఆ బోరు దగ్గర నుంచి నీళ్ళు తెచ్చుకునేందుకు వీలుగా ఉంటుందని గౌరవ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం ఉన్న బోర్లలో నీళ్ళు రావడం లేదు కాబట్టి ఇంకొక కొత్త బోర్ పెట్టడానికి పర్మిషన్ ఇవ్వమని అడుగుతున్నారు. తంబళ్ళపల్లెకి 800ల**

**అడుగు లోతులో ఉన్నా, 1500 అడుగుల లోతులో ఉన్నా కూడా నీళ్ళు ఇచ్చేందుకు మేము సిద్ధంగా ఉన్నామని ఈ సభ ద్వారా తెలియచేస్తున్నాను. కొత్త బోర్లు శాంక్షన్ చేస్తాము. హార్స్‌లీ హిల్స్‌లో కూడా నీళ్ళు లేవని గౌరవ సభ్యులు అన్నారు. అది సెపరేట్ సబ్జెక్టు. హార్స్‌లీ హిల్స్‌లో నీళ్ళు లేవన్న ప్రశ్న నిన్న కౌన్సిల్‌లో కూడా వచ్చింది. తప్పకుండా ఈ సదుపాయం కలుగచేస్తాము.**

(అశోక్ బెందలం గారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ ః అశోక్ గారూ.

శ్రీ బి. అశోక్ (ఇచ్ఛాపురం)ః అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో ఇచ్ఛాపురం నియోజకవర్గం. ఒరిస్సా ప్రక్కనే ఉన్న నియోజకవర్గం. దాదాపు ఆంధ్రా, ఒరిస్సా ప్రజలు కలిసి ఉన్న సందర్భాలు చాలా ఉన్నాయి. Education system లో చాలా సమస్యలు ఉన్నాయి. ఒరియా మీడియమ్ స్కూల్స్ ఉన్నాయి. ఒరియా మీడియమ్ స్కూల్స్‌లో తెలుగు compulsory చేశారు. ఆ స్కూల్స్‌లో హిందీ చదువుకోవడానికి అవకాశం లేనందున, వీళ్లందరు కూడా central services ఉద్యోగాలకు వెళ్లినప్పుడు వాళ్లకి హిందీ చాలా ముఖ్యమైన సబ్జెక్టుగా పరిగణించబడుతుంది. వాళ్లు ఎవరు కూడా హిందీ చదువుకోలేని పరిస్థితులు ఉన్నాయి. దయ ఉంచి దీని మీద తగిన చర్యలు తీసుకుని అక్కడ వాళ్లకి హిందీని కూడా ఒక సబ్జెక్టుగా చేసి హిందీ కూడా చదువుకునే అవకాశం కల్పించాలని మీ ద్వారా గౌరవ మంత్రివర్యులకు కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మినిస్టర్ గారూ.

**శ్రీమతి కిమిడి మృణాళిని (చీపురుపల్లి)ః అధ్యక్షా, గౌరవ ఇచ్ఛాపురం శాసన సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకోవడం జరిగింది. ప్రత్యేకించి ఒరియా స్కూల్స్‌లో హిందీ సెకండ్ లాంగ్వేజ్‌గా ఉంచితే వారికి Central Government Employment లో అవకాశం ఉంటుందనే విషయాన్ని తెలియచేశారు. తప్పకుండా సంబంధిత మంత్రివర్యులకు ఈ విషయాన్ని తెలియజేస్తామని మీ ద్వారా శాసన సభ్యులకు తెలియచేస్తున్నాను.**

మిస్టర్ స్పీకర్ ః కదిరి బాబురావు గారూ.

శ్రీ కదిరి బాబురావు(కనిగిరి) ః అధ్యక్షా, కనిగిరి నియోజకవర్గంలో గత సమావేశాలలో NIMZ (National Investment Manufacturing Zone) ఉన్నట్లుగా చెప్పడం జరిగింది. నిన్న జరిగిన బడ్జెట్ సమావేశంలో దాని గురించి ఏమీ చెప్పలేదు. బడ్జెట్‌లో కనిగిరి నియోజకవర్గం వస్తుందా లేదా అనే సమాచారం కావాలి. National Investment Manufacturing Zone కోసమే

ప్రకాశం జిల్లాలో చాలా మంది ఎదురుచూడటం జరుగుతుంది. National Investment Manufacturing Zone వస్తే వెనుకబడిన ప్రాంతానికి చాలా మేలు చేకూరే ప్రయోజనం ఉంది. రామాయపట్నం పోర్టుని కూడా announce చేశారు. ప్రకాశం జిల్లాలో ఉన్న అందరూ కూడా ఎదురు చూడటం జరుగుతుంది. అది కూడా వచ్చే పరిస్థితి ఉందా? లేదా? అని మీ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుకుంటున్నాను.

**శ్రీమతి కిమిడి మృణాళిని (చీపురుపల్లి) : అధ్యక్షా, కనిగిరి నియోజకవర్గంలోని సమస్యల గురించి సంబంధిత శాసనసభ్యులు బాబురావుగారు తెలియజేయడం జరిగింది. ప్రధానంగా రామాయపట్నం పోర్టు అదే విధంగా National Investment Manufacturing Zone నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రివర్యులకు ఈ విషయాన్ని తెలియచేస్తాను.**

**MR.SPEAKER: Now, tea break for 10 Minutes.**

**(The House then adjourned at 11.14 a.m.)**

**(తేనీటి విరామం అనంతరం సభ ఉదయం 11.51 గంటలకు మరల సమావేశమయింది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

* * *

**మిస్టర్ స్పీకర్: 344 నిబంధన కింద రాష్ట్రంలోని కరువు పరిస్థితులపై చర్చను శ్రీ కాలువ శ్రీనివాసులు గారు మొదలుపెడతారు.**

శ్రీ పి.విష్ణు కుమార్ రాజు(విశాఖపట్నం-నార్త్): అధ్యక్షా, 344 కింద చర్చ కోసం వైఎస్సాఆర్‌సీపీ వాళ్లిచ్చారు. నేను కూడా ఇచ్చాను. నాకు రూల్స్ గురించి తెలియదు. దయచేసి క్షమించండి. ఇది మేజర్ సమస్య కాబట్టి వాళ్లు లేనప్పుడు ఈ చర్చను తీసుకోవడం ఎంత వరకు సమంజసమో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఇది ఇంపార్టెంట్ సబ్జెక్ట్ కాబట్టి రెండు మూడు రోజుల తరువాత అంటే వచ్చే వారం ఈ చర్చను తీసుకుంటే బాగుంటుందని మిమ్మల్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: ఈ సబ్జెక్ట్ కామన్ సబ్జెక్ట్. ఎందుకంటే ట్రెజరీ బెంచెస్ మరియు అపోజిషన్ పార్టీ వారు కూడా ఇచ్చిన కామన్ సబ్జెక్ట్ ఇది. వాళ్లున్న రోజుల్లోనే దీని పోస్ట్ చేయడం జరిగింది. పోస్ట్ చేసిన తరువాత వాయిదా పడుతూ వస్తున్నదే కానీ ఈ రోజు కొత్తగా పోస్ట్ చేసింది కాదు. ఇవాళ రాకపోవడం అన్నది వాళ్లిష్టం. వాళ్లొచ్చిన రోజునే పెట్టాలంటే

నాలుగైదు రోజుల పాటు ఈ సబ్జెక్టును అట్లాగే వుంచడం కరెక్ట్ కాదు. కొత్తగా అజెండాలో ఇన్‌క్లూడ్ చేసింది కాదిది. ఇటీజ్ ఎ కంటిన్యుయేషన్ సబ్జెక్ట్.... సిగ్నేటరీస్ ఇక్కడివాళ్లున్నారు. మీరూ వున్నారు. కాబట్టి మొదలు పెడదాం......

శ్రీ కాలువ శ్రీనివాసులు(రాయదుర్గం)ః ధన్యవాదాలు స్పీకర్ సర్, రాష్ట్రంలో అత్యంత ప్రధానమైన సమస్య, కోట్లాది మంది రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య, లక్షల మంది కుటుంబాలను ప్రభావితం చేస్తున్న సమస్య అయిన ఈ అంశం గురించి ఈ శాసన సభా సమావేశాలలో చర్చించాలని బిఏసిలో తెలుగుదేశం పార్టీ శాసన సభా పక్షాన మేమూ అర్థించాం. ప్రధాన ప్రతిపక్ష పార్టీగా వైఎస్సార్‌సీపీ కూడా కోరడం జరిగింది. ఈ రోజు ఈ అంశాన్ని చర్చకు తీసుకోవడం సంతోషించదగ్గ విషయం. ఎందుకంటే అత్యంత కీలకమైన ప్రజా సమస్యలను చర్చించడానికి రాష్ట్రంలోనే అత్యున్నత వేదిక శాసన సభ. ఈ శాసన సభను కోట్లాది మంది ప్రజలు వీక్షిస్తుంటారు, గమనిస్తుంటారు. మా గురించి, మేమెన్నుకున్న ప్రజా ప్రతినిధులు ఏ విధంగా స్పందిస్తున్నారు, ఈ రాష్ట్రం పట్ల ఎవరు బాధ్యతగా వ్యవహరిస్తున్నారు, ప్రజలకు నిజంగా ఎవరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు అని తెలుసుకోవడానికి ప్రజలందరూ ఎదురు చూస్తుంటారు. వాళ్ల సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఈ శాసన సభలో నిర్మాణాత్మకమైన సలహాలివ్వడం ద్వారా, వాస్తవ పరిస్థితులను చెప్పడం ద్వారా ప్రభుత్వానికి మనందరం బాసటగా నిలవాల్సిన అవసరముంది. ఆ బాధ్యతను నెరవేర్చే క్రమంలో నాకు ఈ అవకాశం కల్పించినందుకు మీకు మరోసారి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

రాష్ట్రానికి కరువు కొత్త కాకపోయినప్పటికీ ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో వర్షపాతం దాదాపు 32 శాతం తక్కువగా నమోదయింది. ఈ రోజు వరకు తీసుకుంటే సమారు 37 శాతం వర్షపాతం తక్కువ నమోదయింది. అంటే ఒకవైపు పంట దిగుబడులపై తీవ్ర ప్రభావాన్ని ఈ వర్షపాతం చూపడంతో పాటు భూగర్భజలాల లభ్యతను కూడా తీవ్రంగా దెబ్బ తీసింది. నేను ఈ రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లా నుంచి ఈ శాసన సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నాను. ఎడారీకరణ ప్రారంభమైన రాయదుర్గం నియోజకవర్గం నుంచి వచ్చాను. అక్కడ పరిస్థితులు చాలా దారుణంగా వునవ్నాయి. అనంతపురం జిల్లా అంటేనే కరువుకు మారుపేరు. భారత దేశంలోనే అత్యంత కరువు పీడిత ప్రాంతం. 1908లోనే భారతదేశ ఇంపీరియల్ గెజిట్‌లో మద్రాసు ప్రెసెడెన్సీ విభాగంలో అనంతపురం జిల్లాను అత్యంత కరువు పీడిత ప్రాంతంగా గుర్తించారు. అంటే 580 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం ఆ రోజుల్లో నమోదయ్యేది. దక్షిణ భారతదేశంలోనే అత్యంత దుర్భిక్ష ప్రాంతంగా, వర్షాభావ ప్రాంతంగా అనంతపురం జిల్లాను అధికారికంగా అప్పట్లోనే గుర్తించడం జరిగింది. 1972లోనే ఫ్యామిన్ కమీషన్ కాని, భారత ప్రభుత్వ ప్లానింగ్ కమీషన్ కాని సర్ఫేస్ వాటర్ ద్వారా అంటే నదీ జలాల తరలింపులో అత్యంత ప్రాధాన్యమివ్వాల్సిన ప్రాంతాలలో అనంతపురం జిల్లాను అగ్రభాగాన

చేర్చాలి, లేకపోతే ఆ జిల్లా గమనం, గమ్యం ఆందోళనకరంగా వుంటుందని, భవిష్యత్తు అంధకార బంధురంగా తయారవుతుందని చెప్పడం జరిగింది. మాకైతే నైరుతి రుతుపవనాలు ఎక్కడో పశ్చిమ కనుమలను తాకి మా జిల్లా వరకు మేఘాలు రావడం లేదు. పశ్చిమ కనుమలను తాకే ప్రతి ఐదు మేఘాలలో నాలుగు మేఘాలు మధ్యలోనే కురిసి ఐదవ మేఘం అత్యంత పల్చబడి బళ్లారిని దాటుకొని అనంతపురం జిల్లాకు ప్రవేశిస్తే వర్షం కురవడం లేదు. 1908లోనే భారత దేశంలోనే అత్యంత తక్కువ వర్షపాతమున్న జిల్లాగా గుర్తించినప్పుడు సగటు వర్షపాతం 580 మిల్లీమీటర్లుంటే ఈ రోజున 540 మిల్లీమీటర్లకు తగ్గిపోయింది. ఈ రోజున కూడా రాజస్తాన్‌లోని జైసల్మేర్ తరువాత భారతదేశంలోనే తక్కువ వర్షపాతం కురిసే రెండవ జిల్లాగా అనంతపురం జిల్లా చరిత్రకెక్కింది. అంటే ఈ జిల్లా పట్ల ప్రత్యేక శ్రద్ధాసక్తులు కనబరచకపోతే మరో 30/40 సంవత్సరాల తరువాత ఆ జిల్లాలో జనజీవనం వుంటుందా లేదా అన్న భయం మమ్మల్ని భాధిస్తున్నది. అత్యంత భయానక పరిస్థితులున్నాయి. కరువు అంటే వర్షం రాకపోవడమో, పంటలు పండకపోవడమో కాదు.

..

కరవు ప్రభావం ఎంత దయనీయంగా ఉంటుందంటే నిరుపేద కులాలకు చెందిన వయస్సుకు వచ్చిన ఆడపిల్లలను పుణేలో, ముంబైలో వ్యభిచార గృహాలలో అరెస్ట్ అయితే ఆ బాలికలు, మహిళలు ఎక్కడివారంటే అనంతపురం జిల్లా కదిరి ప్రాంతానికి చెందిన వెనుకబడిన వర్గాల, గిరిజన ఆడపిల్లలని తేలింది. ఇప్పటిదాకా కొన్ని వందల మందిని తిరిగి మన రాష్ట్రానికి తీసుకొచ్చి పునరావాసం కల్పించిన పరిస్థితి ఉంది. అంటే ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని సుదీర్ఘకాలంపాటు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీకి వెనుకబడిన ప్రాంతాల పట్ల ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకపోవడం వల్ల, ఆలోచనలు, బాధ్యత లేకపోవడం వల్ల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాల పాపాలకు ఈరోజు ఈ రాష్ట్రానికి ముఖ్యంగా రాయలసీమకు అతి ముఖ్యంగా అనంతపురం జిల్లాలోని అత్యంత వెనుకబడిన ప్రాంతాలకు శాపాలుగా మారి జనజీవనాన్ని అతలాకుతలం చేసున్నాయి. ఆరు దశాబ్దాల కిందట స్వాతంత్ర్యం సిద్ధించిందని గొప్పగా చెప్పుకుంటున్నప్పటికీ ఈ రోజుకు ప్రతి పది మందిలో ముగ్గురు అనంతపురం జిల్లా నుంచి ఇతర ప్రాంతాలకు పొట్టచేతపట్టుకొని వలసపోతున్నారు. అక్కడ కడు దుర్భర జీవనం సాగిస్తున్నారని మనం చెప్పుకోవలసిన దుస్థితి వచ్చింది. దీనివలన ఆ కుటుంబాలలోని వయసు మీరిన తల్లిదండ్రులు, చిన్నపిల్లలను వదిలి వెళుతున్నారు. దీనివలన మానవ సంబంధాలపై విపరీతమైన ప్రభావం పడుతున్నది. బెంగళూరు, మైసూరు నగరాలకు వెళ్లి అక్కడ చాలీచాలని విధంగా గుడిసెలు, గుడారాలు వేసుకొని వారు అక్కడ భయంకరమైన పరిస్థితుల్లో వలసకూలీలుగా బతుకుతున్నారు. ప్రభుత్వం వారిని ఆదుకోవడానికి అనేక కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ కూడా అది ఎంత మాత్రం సరిపోవడంలేదు.

కొన్ని లక్షల కుటుంబాలు ఇలాంటి పరిస్థితుల్లో వలసపోతుంటే ఆయా గ్రామాల్లో పరిస్థితులు ఎలా ఉంటాయో ఒకసారి ఊహించుకొంటే బాధ వేస్తుంది, భయం కలుగుతుంది.

తల్లిదండ్రులకు దూరమైన పిల్లలు, వారి పిల్లలను చూసుకోవడానికి ముసలి తల్లిదండ్రులు కుటుంబంలోని సభ్యులు పలుచోట్ల అత్యంత దయనీయమైన పరిస్థితుల్లో బిక్కుబిక్కుమంటూ కాలం గడిపే పరిస్థితి ఉంది. అనంతపురం జిల్లాలో 139 సంవత్సరాల చరిత్ర తిరగవేస్తే 69 సంవత్సరాలలో తీవ్రమైన కరవుకాటకాలు జిల్లాను కాటేశాయి. గడిచిన 19 సంవత్సరాలలో 13 సంవత్సరాలు విపరీతమైన అనావృష్టి పరిస్థితులున్నాయి. అంటే ఒక ప్రాంతంలో ఇలా వరసగా కరవు తాండవిస్తుంటే ఆ ప్రజల జీవనపరిస్థితులు ఎంత దయనీయంగా ఉంటాయో, భయానకంగా ఉంటాయో ఆలోచించమని నేను తోటి శాసనసభ్యులకు, గౌరవసభాపతికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంత భయంకరమైన పరిస్థితులు రాయలసీమలో ఉన్నాయి. రాయలసీమలోని పేదరికాన్ని, వెనుకబాటుతనాన్ని తరతరాలుగా ఓట్లకోసం వాడుకుంటూ పెత్తందారీ పోకడలతో గ్రామాల మీద ఆధిపత్యం చేస్తూ ఆ గ్రామాల బాగోగులను పట్టించుకోకుండా ఆ గ్రామాలలోని బడుగు బలహీనవర్గాల సంక్షేమాన్ని, అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోకుండా వారి స్వార్థం కోసం దశాబ్దాల కాలంపాటు రాయలసీమను తీవ్రమైన అన్యాయాలకు కాంగ్రెస్ పార్టీ పాలకులు గురిచేశారు. రాయలసీమ నుంచి కాంగ్రెస్ పార్టీలో అనేక మంది నాయకులు ముఖ్యమంత్రిగా పనిచేశారు. ముఖ్యమంత్రులుగా పాలన సాగించారు కానీ రాయలసీమ పేరు చెప్పి రాయలసీమ పేదరికాన్ని చూపించి ఓట్లు దండుకొన్నారు తప్ప, ఆ ప్రాంతంలోని పేదల బతుకులలో మార్పు తీసుకురావాలని గానీ, పేదరికాన్ని తొలగించాలని గానీ ఆలోచించిన పాపాన వారు పోలేదు. ఎందుకంటే రాయలసీమ వెనుకబడి ఉంటేనే వీరి రాజకీయ ఆధిపత్యం ఉంటుందని, రాయలసీమలో సమస్యలు ఉంటేనే తమ పెత్తందారీ పోకడలు కొనసాగుతాయనే ఆలోచనతో, భావనతో ఒక విపరీతమైన మనస్తత్వంతో స్వాతంత్ర్యానికి ముందు, తరవాత కూడా వారి ఆలోచన మార్చుకోకుండా అట్లాగే కొనసాగించినందున రాయలసీమ శాశ్వత కరవుకు నిలయంగా మారిందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఈ సంవత్సరంలో రాష్ట్రంలో 238 మండలాలను కరవు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించింది.

మొదట్లో కొన్ని మండలాలను కరవు మండలాలుగా ప్రకటించలేదు. తరవాత 238 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించింది. ముందు అనంతపురం జిల్లాలోని 63 మండలాలను కరవుపీడిత ప్రాంతాలుగా ప్రకటించడం జరిగింది. కడప జిల్లాలో 48, కర్నూలు జిల్లాలో 20, ప్రకాశం జిల్లాలో 54, చిత్తూరు జిల్లాలో 42, నెల్లూరు జిల్లాలో 7, గుంటూరు జిల్లాలో 4 మండలాలను కరవుపీడిత ప్రాంతాలుగా ప్రభుత్వం ప్రకటించింది. ఈ మండలాలను కరవు మండలాలుగా ప్రకటించే సమయంలో కూడా కొన్ని ఇబ్బందులు ప్రభుత్వానికి ఎదురయ్యాయి. కరవు మండలాలుగా ప్రకటించాలంటే వర్షపాతం నమోదు తీసుకోవాలి, వాటిలో నిష్పత్తులు పరిగణనలో తీసుకోవాలి, పంట దిగుబడిని పరిగణనలోకి తీసుకోవాలి. ఒక వర్షానికి మరో వర్షానికి మధ్య డ్రై స్పెల్ ఎన్ని రోజులు ఉంది, అనేక నిబంధనల వల్ల కొన్ని ప్రాంతాలకు అన్యాయం జరిగింది. అదే విధంగా డ్రౌట్ (drought) మాన్యువల్‌లో కూడా మార్పులు తీసుకురావాల్సిన అవసరముంది. ఉదాహరణకు మొత్తం అనంతపురం జిల్లాను

తీసుకుంటే 59 మండలాలను కరవు మండలాలుగా, కరవుపీడిత ప్రాంతాలుగా ప్రకటించారు. డ్రౌట్ మాన్యువల్‌లోని నిబంధనలు అడ్డం రావడంవల్ల సకాలంలో కరవు ప్రాంతాలుగా గుర్తించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. కాబట్టి డ్రౌట్ మాన్యువల్‌లో కొన్ని మార్పులు తీసుకొచ్చి ఎక్కడైతే కరవు ఉంటుందో సకాలంలో ఆ ప్రాంతాలను కరవుపీడిత ప్రాంతాలుగా ప్రకటించి ఆ ప్రాంత ప్రజలను ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉంది.

ఈ రాష్ట్రంలో మహానుభావుడు ఎన్టీ రామారావు గారు తెలుగుదేశం పార్టీ స్థాపించి, రాజకీయంలో ప్రభంజనం సృష్టించి, బడుగు, బలహీనవర్గాలకు రాజకీయాలలో అవకాశం కల్పించి, నిరుపేద కుటుంబాలకు సంబంధించిన వారు కూడా చట్టసభల్లో అడుగుపెట్టే పరిస్థితిని తీసుకురాకపోతే ఈ రోజుకు కూడా రాయలసీమ సమస్యలు గానీ, ఆ ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులు గానీ బాహ్య ప్రపంచానికి తెలిసేవి కావు. అంతగా అణచివేతకు, తరతరాలుగా దోపిడీకి, పీడనకు గురైన వర్గాలకు రాజకీయాలలో అవకాశం కల్పించినది తెలుగుదేశం పార్టీ. కాబట్టే పేదవాడి గొంతు ఈ రోజు ఈ శాసనసభలో వినిపిస్తుందంటే గడచిన మూడు దశాబ్దాల కాలంలో పార్లమెంట్‌లో గానీ, శాసనసభలో గానీ, చట్టసభల్లో గానీ వినిపిస్తుందంటే దానికి కారణం తెలుగుదేశం పార్టీ. బలహీనవర్గాలకు రాజకీయాల్లో అవకాశం కల్పించడమే కాదు, ఈ రాష్ట్రంలో ముఖ్యంగా రాయలసీమలాంటి అత్యంత వెనుకబడిన ప్రాంతాలలో కరవు నివారణకు శాశ్వత చర్యలకు ఆలోచించినది, పేదవాడి ఆకలిబాధలను గుర్తించినది స్వర్గీయ ఎన్టీ రామారావుగారు.

...

అందుకని ఆయన ఆలోచనల ఫలితంగా ఈరోజు గాలేరు-నగరి, హంద్రీనీవా, తెలుగుగంగ లాంటి మిగులు జలాల ఆధారిత ప్రాజెక్టులు రాయలసీమకు వరప్రసాదాలు అవుతున్నాయి. ఆ మహానుభావుడు ఆనాడు ఆ ఆలోచన చేయకపోయి ఉంటే ఈరోజుకు నదీజలాలను రాయలసీమకు తీసుకువచ్చే అవకాశం లేకుండా పోయేది. అనంతపురం జిల్లాకు ఏకైక జీవనాధారం తుంగభద్ర ఎగువ కాలవ, దాంట్లో కర్నూలు జిల్లాలో కొంత భాగం, కడప జిల్లాలో కొంత భాగం సాగుకు నీరివ్వాల్సిన పరిస్థితి. దానికి 32.5 టిఎంసీల నీరు అధికారికంగా కేటాయింపులు ఉన్నా, సంవత్సరానికి 22 టిఎంసీల నుండి 23 టిఎంసీలకు మించి నీళ్లు రాని పరిస్థితి. కాబట్టే నదీ జలాల ఆవశ్యకతను గుర్తించింది, అదనంగా సర్ఫేస్ వాటర్‌ను రాయలసీమకు మళ్లించాలనే చిత్తశుద్ధితో ప్రయత్నం చేసింది స్వర్గీయ ఎన్‌టి రామారావు గారు. తర్వాత అనంతపురం జిల్లాకు కర్నూలు కడప కెనాల్లో శ్రీశైలం ద్వారా నీళ్లు తీసుకుంటున్నాం కాబట్టి ఆ కాలువకు తుంగభద్రనది ద్వారా కేటాయించిన నీళ్లలో 5టిఎంసీలను మొట్టమొదటిసారిగా, గడిచిన 35సంవత్సరాల కాలంలో అదనంగా అనంతపురం జిల్లాకు నీళ్లిచ్చిన మొట్టమొదటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు. త్రాగునీటి కోసం అనంతపురం జిల్లా అల్లాడిపోతోంది కాబట్టి ఈ జిల్లాను ఎలాగైనా ఆదుకోవాలనే ఉద్దేశంతో సత్యసాయిబాబా గారు ఆ రోజు పెద్దయెత్తున గ్రామాలకు త్రాగునీటిని ఇచ్చే కార్యక్రమానికి

శ్రీకారం చుడితే చంద్రబాబునాయుడుగారు అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉండి 5టిఎంసీల నీటిని అనంతపురం జిల్లాకు కేటాయించి కొంత వెసులుబాటును కలిగించడం జరిగింది. ఈరోజు మనం మళ్లీ కరువు నివారణ గురించి మాట్లాడుకోవాల్సి వస్తే రాయలసీమ ప్రాంతాన్ని ముఖ్యంగా అనంతపురం జిల్లాను ఆదుకోవాలనే ఒక సత్సంకల్పంతో గోదావరి జలాలలను కృష్ణానదికి మళ్లించి శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా శ్రీశైలంలో ఉండే కృష్ణా జలాలను రాయలసీమకు మళ్లించి, రాయలసీమను సస్యశ్యామలం చేయడానికి ఒక బృహత్తరమైన కార్యచరణను ఆలోచన చేసి అమలు చేయడానికి ముందుకు వచ్చిన ప్రభుత్వం ఈ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం.

గడచిన 10 సంవత్సరాల కాలంలో 2004లో ఈరాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హయాంలో ఆరు సార్లు కరువు వచ్చింది. మా కాలమంతా సస్యశ్యామలం, వరుణుడు మా పార్టీలో ఉన్నాడు కాబట్టి బ్రహ్మాండంగా వర్షాలు కురుస్తాయని చెప్పుకున్న పెద్ద మనుషులు, ఫుల్ పేజీ అడ్వర్‌టైజ్‌మెంట్లను ఇచ్చుకున్న పెద్ద మనుషుల కాలంలోనే 2004-14 మధ్య కాలంలో ఈ రాష్ట్రాన్ని ఆరు సార్లు తీవ్రమైన కరువు కాటు వేసింది. రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది, కేంద్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంది. ఆరు సార్లు కరువొస్తే ఈ రాష్ట్రానికి అప్పట్లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రూ.60 వేల కోట్ల సహాయాన్ని అర్థిస్తే, కేంద్రం ఇచ్చింది కేవలం రూ.1540 కోట్లు మాత్రమే. రూ.60 వేల కోట్లు ఎక్కడ రూ.1540 కోట్లు ఎక్కడ. అంటే తమ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పటికీ, అత్యంత కరువు పీడిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న వెనుకబడిన ప్రాంతాల్లో సహాయక కార్యక్రమాలను చేపట్టడానికి, కరువు నివారణ చర్యలను చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర నుంచి సహాయాన్ని తెచ్చుకోవడంలో, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా విఫలమైన విషయాన్ని తమరి ద్వారా ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను. 33మంది ఎంపీలను తెలుగు ప్రజలు గెలిపించి కాంగ్రెస్ పార్టీకి ఇచ్చి కేంద్రానికి పంపిస్తే కేంద్ర ప్రభుత్వం మనకు అందించిన సహాయం మనం కోరిన దాంట్లో కేవలం 6.7 శాతం మాత్రమే. కరువు పీడిత ప్రాంతాల్లో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి, రైతుకు గిట్టుబాటు ధరను కల్పించడానికి వ్యవసాయంలో అత్యంత పేరు గాంచిన డాక్టర్ స్వామినాథన్ గారు 1979వ సంవత్సరంలోనే ఒక నివేదికను తయారుచేసి సమర్పిస్తే ఆ నివేదికను బుట్టదాఖలు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. మీరు మీ నాయకత్వంలో రైతాంగ సమస్యల మీద, ఈ రాష్ట్రంలో గడచిన 10 సంవత్సరాల కాలంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల మీద, ప్రత్యేకంగా కమిటీని వేసి, అత్యంత దుర్భిక్ష పరిస్థితిని ఎదుర్కొంటున్న అనంతపురం జిల్లా లాంటి ప్రాంతాల్లో కూడా విస్తృతంగా పర్యటించి, వాస్తవిక పరిస్థితులను తెలుసుకొని ఒక సమగ్రమైన నివేదికను మీ ఆధ్వర్యంలో అప్పట్లో తెలుగుదేశం పార్టీ రూపకల్పన చేసిన అంశాన్ని ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తూ, దానికి మీకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

ఎందుకంటే, ప్రభుత్వంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా లేకపోయినా నిత్యం ప్రజల కోసం తపించే మనస్తత్వం ఉన్న మీరు, ఆరోజు ఈ రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ సంక్షోభం మీద చలించిపోయి విస్తృతంగా పర్యటనలు చేసి, పోరాటాలు చేసి రాష్ట్ర రైతాంగ సమస్యలను ప్రపంచం దృష్టికి తీసుకురాగలిగిన నాయకులు మీరు సార్. ఈ రాష్ట్ర రైతాంగం మీకు రుణపడి ఉంటుందని ఈ సందర్భంగా మీకు ధన్యవాదాలు, కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను.

మరి ఈ రోజు రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయి. కరువు ఉంది, త్రాగునీటి సమస్య ఎదురవుతుంది. వేసవి కాలం వస్తోంది. పశువులకు మేత దొరకడం కూడా కష్టమౌతుంది. గ్రామీణ ప్రాంతాల్లో జనజీవనం చాలా ఆందోళనకరంగా, అస్తవ్యస్తంగా ఉన్న విషయాన్ని చర్చించాల్సిన ఈ సభలో ప్రతిపక్ష సభ్యులు లేకపోవడం నిజంగా దురదృష్టకరం. తమరి ద్వారా నేను ప్రతిపక్షాన్ని ఒకటే అడుగుతున్నాను. నిబంధనల ప్రకారం వాళ్లు నడుచుకోకుండా అడుగడుగునా సభా కార్యాకలాపాలకు అడ్డుతగులుతూ, ఆటంకాలను సృష్టిస్తూ, అభ్యంతకరమైన పురాణాలను వల్లేవేస్తూ క్రమశిక్షణారాహిత్యంతో వ్యవహరిస్తున్న వారిలో 8 మందిని సస్పెండ్ చేస్తే మిగిలిన వాళ్లకు ఏమైంది? ఈ నిబంధన క్రింద నోటీసునిచ్చిన సభ్యులనేమీ సస్పెండ్ చేయలేదే. విశ్వేశ్వరరెడ్డి లాంటి వాళ్లు సభలోకి రావచ్చు కదా! వాళ్ల నాయకుడు జగన్మోహన్‌రెడ్డి గారిని తమరు సస్పెండ్ చేయలేదే, వెళ్లిపొమ్మని చెప్పలేదే, మరి ఎందుకు వాళ్లు 8 మందిని సస్పెండ్ చేస్తే మొత్తం ప్రతిపక్ష పార్టీ అంతా సభ నుండి వాకౌట్ చేయడం, సభలో నుంచి వెళ్లిపోవడం ద్వారా ఎవరికి నష్టం కలిగిస్తున్నారు? మీకిచ్చిన బాధ్యతను మీరు సక్రమంగా సభలో నిర్వర్తించకుండా, ప్రజా సమస్యలను చర్చించకుండా ఈ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడే విషయంలో మీ వంతు ధర్మాన్ని మీరు నిర్వర్తించకుండా, పలాయన వాదంతో పారిపోయిన జగన్మోహన్‌రెడ్డిగారు ఈ రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని తమరి ద్వారా మేము డిమాండ్ చేస్తున్నాము.

...

మీద్వారా ఇవాళ మేం ప్రతిపక్షనాయకుడిని డిమాండ్ చేస్తున్నాం. ఎందుకు పారిపోవాల్సి వచ్చిందో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. మేమేమీ (ప్రతిపక్షనాయకుడినుద్దేశించి) నిన్ను సభ నుంచి సస్పెండ్ చేయలేదే? నిన్నేమి మేం బయటకు వెళ్లగొట్టలేదే? ఎందుకు నీవు సభ నుంచి పారిపోవాల్సి వచ్చింది? ప్రజాసమస్యల పట్ల నీకున్న చిత్తశుద్ధి ఇదేనా? మీ పార్టీకున్న బాధ్యత ఇదేనా? అత్యంత కీలకమైన అంశాలను చర్చించే అత్యంత ప్రాధాన్యత, పవిత్రత కల్గిన ఈ శాసనసభలో మీ గొంతును వినిపించే అవకాశం ఉన్నప్పటికీ కూడా, ఆ అవకాశాన్ని ఉపయోగించుకోకుండా పారిపోయిన నేత జగన్మోహన్‌రెడ్డి గారనే విషయాన్ని మీ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి చెప్పదలచుకున్నాం.

అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా కరువు విలయతాండవమాడుతున్నప్పుడు, రాష్ట్రం ఆపదలో ఉన్న కాలంలో కష్టమొస్తే కొడుకు లాగా, ఆపద వస్తే అన్న లాగా ఆదుకునే నాయకుడు ఎవరంటే, చంద్రబాబు నాయుడు గారు కాదా అనేది ప్రజలంతా చెప్పుకుంటున్నారు. ఇదొక రికార్డుగా మనం పరిగణించాల్సి ఉంటుంది. ఎందుకంటే, గడచిన కాలంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కాలంలో ఈ రాష్ట్రంలో సంభవించిన అనేక విపత్తులను మనం చూడడం జరిగింది. కరువు కాటకాలను చూశాం, వరదలను చూశాం, కష్టాలు నష్టాలను కూడా మనం చూశాం. ఈ రాష్ట్రమే కాదు, దేశంలోని సుమారు 16 రాష్ట్రాల్లో గడచిన నాలుగు సంవత్సరాల పాటు కరువు ఏర్పడింది. అయినప్పటికీ కూడా ఏ రాష్ట్రంలో చేయనటువంటి సహాయ సహకారాలను, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మన రాష్ట్రంలో చేయడం ద్వారా చంద్రబాబు నాయుడు గారు పేదల పట్ల, బడుగు బలహీనుల పట్ల, కరువు పీడిత ప్రజల పట్ల తనకున్న బాధ్యతను చాటుకోవడం జరిగింది.

అధ్యక్షా, మొట్టమొదటిసారిగా ఈ రాష్ట్రంలో కరువు సంభవించిన కాలంలో ప్రతి వ్యక్తికి నెలకు రూ.75/- ల చొప్పున నాలుగు లక్షల మందికి రాష్ట్ర వ్యాప్తంగా కరువు పెన్షన్లను అందించిన ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే. ఆ విధంగా అప్పట్లోనే రాష్ట్ర వ్యాప్తంగా 16లక్షల కుటుంబాలకు నెలకు పది కేజీల బియ్యాన్ని అందించి ఆదుకోవడమే గాకుండా నాలుగు లక్షల మందికి కరువు పెన్షన్లనిచ్చి సుమారు 20 లక్షల కుటుంబాలకు ప్రత్యక్షంగా సహాయం చేయడం ద్వారా శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఆదుకోవడం జరిగింది. పశుగ్రాసం విషయంలో కూడా ఎక్కడో కరువుపీడిత ప్రాంతమైన అనంతపురం జిల్లాలోని మారుమూల ప్రాంతానికి కూడా గోదావరి జిల్లాల నుంచి పశుగ్రాసాన్ని తీసుకువచ్చి, ఆ పశుగ్రాసాన్ని కూడా 75% సబ్సిడీ పైన రైతాంగానికి అందించి ఆదుకున్న చరిత్ర ఆనాటి చంద్రబాబునాయుడు గారి నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది. అప్పట్లో నీటి కొరత ఉన్న గ్రామాల్లో పశువులు తాగే నీటి కోసం 19,564 నీటితొట్లను ఏర్పాటు చేసిన చరిత్ర కూడా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికే దక్కుతుంది. అప్పట్లో నేను పార్లమెంట్ సభ్యుడిగా పనిచేశాను. భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో కూడా చేపట్టని అభివృద్ధి కార్యక్రమాలు మన రాష్ట్రంలో చేపట్టడం జరిగింది. ఆనాడు కేంద్రంలో ఎన్.డి.ఏ. ప్రభుత్వం అధికారంలో ఉండేది. శ్రీ అటల్ బీహారి వాజ్‌పాయ్ గారు భారత ప్రధాన మంత్రిగా ఉండేవారు. ఆనాటి గౌరవ ముఖ్యమంత్రిగా పనిచేసిన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, మెప్పించి ఈ రాష్ట్రం ఎదుర్కొంటున్న పరిస్థితులను కళ్లకు కట్టినట్టుగా వివరించి రూ.5,000.00 కోట్ల విలువచేసే 46.50లక్షల టన్నుల బియ్యాన్ని రాష్ట్రానికి తీసుకువచ్చి "పనికి ఆహార పథకం" క్రింద పనులు చేపట్టం ద్వారా ప్రతి వ్యవసాయ కూలీ కుటుంబాన్ని ఆదుకోవడానికి చిత్తశుద్ధితో ప్రయత్నం చేసిన ప్రభుత్వం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికే దక్కుతుందనే విషయాన్ని నేను ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. 4.90 కోట్ల పనిదినాలను ఆరోజున 14,67,342 మందికి "పనికి ఆహార పథకం" క్రింద కల్పించడం జరిగింది. దేశంలోనే

ఒక రికార్డ్. అంత పెద్దయెత్తున కేంద్ర ప్రభుత్వం దగ్గర బియ్యం నిల్వలు మురిగిపోతున్న తరుణం ఒకవైపైతే, మరోవైపు రాష్ట్రానికి సంబంధించిన లక్షల కుటుంబాలు అర్ధాకలితో అలమటిస్తున్న తరుణం ఉండేది ఆనాడు. ఏమిటి ఆ వ్యత్యాసమని ఆలోచన చేసిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు అందుకనుగుణంగా ఆనాటి భారత ప్రధానమంత్రిగారిని ఒప్పించి 46 లక్షల టన్నుల బియ్యాన్ని రాష్ట్రానికి తీసుకునివచ్చి పెద్దయెత్తున కరువు సహాయక కార్యక్రమాలను చేపట్టం జరిగింది. అందులో కూడా శాశ్వతమైన భవన నిర్మాణాలు ఉదాహరణకు స్కూల్ భవనాలు, వ్యవసాయ భూములకు అవసరమైన రోడ్ల నిర్మాణం, గ్రామ పంచాయతీ కార్యాలయాలకు శాశ్వతమైన భవనాల నిర్మాణం వంటి పనులను "పనికి ఆహార పథకం" ద్వారా చేపట్టడం జరిగింది.

అధ్యక్షా, ఆనాడు శాశ్వతమైన కార్యక్రమాలకు ప్రాధాన్యతనిచ్చి నిర్మాణ పనులను చేసిన ఘనత శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుంది. మళ్లీ ఈనాడు రాష్ట్ర ప్రజానీకం చాలా ఆశగా ప్రభుత్వం పైన చూస్తోంది. సమర్థవంతమైన పాలకులున్నారని, చిత్తశుద్ధి ఉన్న ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉందని, రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొని ఉన్నాయని, కరువు సహాయక చర్యలను ప్రభుత్వం చేపడుతుందనే కోణంలో ప్రజలు ఆశిస్తున్నారు. ఈ సందర్భంగా నేను మీద్వారా ప్రభుత్వం దృష్టికి ఒకే విషయాన్ని తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, ప్రస్తుతం కేంద్రంలో ఒక సమర్థవంతమైన నాయకత్వం శ్రీ నరేంద్ర మోదీ గారి నేతృత్వంలోని భారతీయ జనతాపార్టీ ఎన్.డి.ఏ. అధికారంలో ఉంది. ఈ రాష్ట్రంలోని కరువు వల్ల నష్టపోతున్న ప్రాంతాలను ఆదుకోవడానికి చర్యలు చేపడతారని ఆశిస్తున్నాను. పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా హోదా పొందడం ద్వారా, పోలవరం ప్రాజెక్టును సాధించుకోవడం ద్వారా ఒక పెద్ద సహాయాన్ని కేంద్ర ప్రభుత్వం నుండి పొందడం జరిగింది. శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించకముందే రికార్డ్ స్థాయిలో పోలవరం ప్రాజెక్టు విషయంలో భారత ప్రధానమంత్రి గారిని ఒప్పించి ఆ ప్రాజెక్టు క్రింద తెలంగాణ ప్రాంతంలోని ఖమ్మం జిల్లా, భద్రాచలం డివిజన్‌లో ఉన్న ఏడు ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలిపి కేంద్రంలో పార్లమెంట్ సమావేశాలు మొదలవ్వకముందే పోలవరం ప్రాజెక్టుకు జాతీయ ప్రాజెక్టుగా హోదా కల్పించడం ద్వారా తన ప్రత్యేకతను చాటుకున్నారు. నాలుగు సంవత్సరాల కాలంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిచేయడానికి గాను ఈరోజున ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఆ ప్రాజెక్టు నిర్మాణానికి గాను ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ నందు రూ.100.00 కోట్లు కేటాయించినప్పటికీ కూడా కనీసం ఈ ఏడాది రెండు వేల కోట్ల రూపాయలైనా ఆ ప్రాజెక్టు నిర్మాణానికి తీసుకువచ్చి పనులను పెద్దయెత్తున వేగవంతం చేయాలనే తాపత్రయం గౌరవ ముఖ్యమంత్రి గారికి ఉంది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నాలుగు సంవత్సరాల కాలం పడుతుందనే ఉద్దేశంతో ఈరోజున "పట్టిసీమ ఎత్తిపోతల పథకం" ద్వారా ఒకే ఏడాదిలో ఆ పథకాన్ని పూర్తిచేసి రాయలసీమ ప్రాంతాన్ని ఆదుకోవడానికి గౌరవ

ముఖ్యమంత్రి గారు చేస్తున్న ప్రయత్నాలకు రాయలసీమ ప్రాంతవాసులే కాకుండా మొత్తం రాష్ట్ర ప్రజానీకం అంతా కూడా ఈ ప్రభుత్వానికి బాసటగా ఉండి, అండగా ఉండి ఆ పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని సత్వరమే పూర్తి చేయాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తోంది. అదే సందర్భంలో ప్రభుత్వం ఒకవైపున శాశ్వత, దీర్ఘకాలిక కార్యక్రమాలకు, సంక్షేమ పథకాలకు రూపకల్పన ఒకవైపున చేస్తూ, మరోవైపున యుద్ధ ప్రాతిపదికన చేయాల్సిన కార్యక్రమాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని మీ ద్వారా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇప్పటికే అనంతపురం జిల్లాలో తాగునీటికి ప్రజానీకం చాలా ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి అవసరాలను ప్రభుత్వం గుర్తించి గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేక దృష్టిసారించి నిధులను మంజూరు చేస్తున్నారు. ఆ జిల్లాలోని ఏ ఒక్క గ్రామం, ఏ ఒక్క కుటుంబం తాగునీరు లేని కారణంగా ఇబ్బందులు పడకూడదనే ఏకైక ఉద్దేశంతో దూరప్రాంతాల నుంచి ట్రాన్స్‌పోర్ట్ ద్వారా తాగునీరు అందని గ్రామాలకు అందించే ఏర్పాట్లు చేయవల్సిందిగా ఇప్పటికే జిల్లా యంత్రాంగానికి గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశాలివ్వడం జరిగింది. అందుకు సంబంధించిన నిధులను కూడా ఇప్పటికే ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. అయితే, ఆ నిధులు సరిపోవు. ఎందుకంటే, ఇప్పటికే పెద్దయెత్తున కూలీలు ఇతర ప్రాంతాలకు వలసవెళ్లారు. కాబట్టి, "నీరు - చెట్టు" కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా ప్రభుత్వం నిర్వహించాల్సిన అవసరముంది. దానికి తోడు శాశ్వతమైన కార్యక్రమాలకు, శాశ్వతమైన నిర్మాణాలకు గాను ప్రభుత్వ నిధులను వినియోగించి NREGS ద్వారా పెద్దయెత్తున కార్యక్రమాలను చేపట్టి వలస కూలీలను మళ్లీ ఆయా గ్రామాలకు రప్పించి ఆయా గ్రామాల్లో మళ్లీ ఒక మంచి వాతావరణాన్ని కల్పించేందుకు గాను ప్రభుత్వం ప్రయత్నం చేయాలని తమరిద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అట్లాగే అనంతపురం జిల్లాకు సంబంధించిన హంద్రీ- నీవా సుజల స్రవంతి పథకానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి ఆ పథకాన్ని సత్వరమే పూర్తి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉంది. అందుకుగాను ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. జిల్లాలో ముఖ్యంగా నష్టపోయిన ప్రాంతం రాయదుర్గం.

...

అదే సందర్భంలో నష్టపోయిన నీటిని రాయదుర్గం ప్రాంతంలో భైరవానితిబ్బ ప్రాంతం ఉంది. 4.9టిఎంసీల నీరు బచావత్ ట్రైబ్యునల్ ప్రకారం ఆ ప్రాజెక్టుకు కేటాయించారు. కర్నాటకలో ఎగువ భాగాన వాణీవిలాస్ సాగర్ వంటి ప్రాజెక్టులు నిర్మించడం కారణంగా గడచిన 20సంవత్సరాల కాలంలో ఒక్కటంటే ఒక్కసంవత్సరం కూడా ప్రాజెక్టుకు నీళ్లు వచ్చిన పాపాన పోలేదు. ఒకవైపు ట్రిబ్యునల్ ద్వారా శాశ్వతమైన నిఖర జలాల కేటాయింపులున్న ప్రాజెక్టులు కూడా అనంతపురం జిల్లాలో గతకాలపు చిహ్నాలుగానే మిగిలిపోయే ప్రమాదం వచ్చింది. వాటికి పూర్వ వైభవం తీసుకురావడానికి హంద్రీ-నీవా పథకం ద్వారా జీడిపల్లి రిజర్వాయర్ నుండి కుందుర్తి బ్రాంచ్ కెనాల్ నిర్మాణం ద్వారా ఆప్రాజెక్టుకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉంది. దానిని పరిశీలన చేసి ఆ కార్యక్రమాన్ని చేపట్టాలని కూడా తమద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే

ఎడారీకరణ ప్రారంభమై 20వేల హెక్టార్ల విస్తీర్ణంలో ఇప్పటికే ఇసుక దిబ్బలతో నిండిపోయిన నియోజకవర్గం రాయదుర్గం నియోజకవర్గం.

మరోవైపేమో గుమ్మగడ్డ మండలంలోని బైరవానితిప్ప ప్రాజెక్టు లాంటిది. ఆ మండలంలో 30శాతం జనాభా కూడా ఇప్పుడు గ్రామాల్లో లేని పరిస్థితి ఉంది. అక్కడ ప్రజలందరూ వలసవెళ్లిన పరిస్థితి కనిపిస్తోంది. అంటే గ్రామాలకు గ్రామాలు ఖాళీ అయిపోతున్నాయి. అటువంటి ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ కనపరచపోతే భవిష్యత్‌లో ఆ ప్రాంతంలో జనజీవనం కష్టం అవుతుంది. రాయలసీమ ప్రాంతంలో అత్యంత వెనుకబడిన రాయలసీమ అనంతపురం జిల్లా విషయంలో కానీ అతిముఖ్యంగా రాయదుర్గం నియోజకవర్గంలో ప్రత్యేకమైన శ్రద్ధ చూపాల్సి ఉంది. ప్రజలకు శాశ్వత మంచినీరు కల్పించడం ఒకఎత్తు అయితే, ఉపాధి పనిదినాలను కూడా పెంచాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లాం. అవసరమైతే ప్రత్యేక సౌకర్యాలు గౌరవ ముఖ్యమంత్రిగారు కల్పిస్తామన్నారు. ఇటీవలే తీవ్రమైన కరువుకాటకాలతో అల్లాడిపోతున్న అనంతపురం జిల్లా, వరుస కరువులతో విలవిలలాడుతున్న ఆ ప్రాంతంలో 10ఎకరాలున్న రైతు కూడా తిండికి, బట్టకు నోచుకోలేని దుర్భరమైన దారిద్ర్యంలో మగ్గిపోతున్నారు కాబట్టి వృద్ధాప్య మరియు వితంతు పెన్షన్స్ విషయంలో కూడా 5నుండి 10ఎకరాలున్న రైతుకు కూడా ఇవ్వమని కోరగా పెద్దమనసుతో ఆలోచించిన మన ముఖ్యమంత్రిగారు అక్కడికక్కడే ప్రకటించారు.

అనంతపురం వంటి జిల్లాలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి రైతులను చూసి కరువు పారిపోవాలంటారు అదే నా లక్ష్యం, నా ఉద్దేశ్యం అంటూ ఒక మిషన్ మోడ్‌గా పనిచేస్తున్న ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో అనంతపురం జిల్లాకు పూర్తి న్యాయం జరుగుతుందనే విశ్వాసం నాకుంది. కాబట్టి కరువు నివారణ చర్యల్లో మాకు పెద్దపీటవేసి రాయలసీమ ప్రాంతంలో ఇంకా ఎక్కడైనా కరవు ఉంటే, ఆ ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించి అన్ని రకాల కరువు సహాయక చర్యలూ తీసుకోవాలని మేము విజ్ఞప్తిచేస్తున్నాం. మొన్న అనంతపురం జిల్లాకు ప్రతిపక్ష నాయకులు జగన్మోహన్‌రెడ్డిగారు వచ్చారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను పరామర్శించాలనే పేరుతో వారు వచ్చారు. రైతు కుటుంబాలను పరామర్శించకూడదని మేము ఎవరినీ అనడం లేదు, అందుకు సంతోషమే. ఐతే ఆయన బెంగళూరు నుండి హిందూపురానికి వచ్చారు. మొట్టమొదట చిలమత్తూరు మండలం వస్తుంది. ఆ మండలంలో రాష్ట్ర సరిహద్దుల్లోనే లేపాక్షి నాలెడ్జ్ హబ్ వస్తుంది.

సుమారు 8వేల ఎకరాలు ఒక ప్రైవేట్ సంస్థకు గతంలో రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో తన అనుయాయులకు, అనుచరులకు కట్టబెట్టిన కార్యక్రమం. అంటే ఎస్సీల భూములు, బీసీల భూములు, ప్రభుత్వం ఇచ్చిన డీకేటీ భూములను రూ.50-70వేలకు కొనుగోలు చేసి లేపాక్షినాలెడ్జ్ హబ్‌పేరుతో దుర్‌యజ్ఞం సాగించారు. వందల

కోట్ల రూపాయలదాకా ఆభూముల్ని తాకట్టుపెట్టి అప్పులు తెచ్చుకున్నారు. వందలాదిమంది రైతులు భూముల్ని పోగొట్టుకొని దిక్కూమొక్కూ లేకుండా కర్నాటక రాష్ట్రానికి వలస కూలీలుగా వెళ్లిన పరిస్థితి ఉంది.

భూములున్న వారు నిరుపేదలుగా మారిపోయి, దుర్భరమైన దారిద్ర్యంలో మ్రగ్గిపోయిన పరిస్థితి ఈరోజు కనిపిస్తోంది. మేము ఒకటే అడుగుతున్నాం మీతండ్రిగారి అధికారిక స్వార్థానికి బలైపోయిన కుటుంబాలను నీవు ఎందుకు పరామర్శించలేదు. పక్కనే ఉన్నారు కదా? గతంలో రాజశేఖరరెడ్డి గారు 2006వ సంవత్సరంలో జీవో నెంబరు 421 ప్రకారం 1.50వేల రూపాయలు ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు ఇవ్వాలని నిర్ణయిస్తే చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఆ మొత్తం 5.00లక్షలకు చేసి అందజేస్తున్నారు. ఏరైతూ అడగకపోయినా, ఏరాజకీయ పార్టీ కానీ, ప్రతిపక్షపార్టీ కానీ, అడగక మునుపే ఒక బాధ్యతగా ముఖ్యమంత్రిగారు హయాంలో ఏ ఒక్కరైతూ ఆత్మహత్య చేసుకోకూడదు. దురదృష్టవశాత్తు ఆత్మహత్య చేసుకుంటే అటువంటి కుటుంబాన్ని సంపూర్ణంగా ఆదుకోవాలి, ఆ కుటుంబ యజమాని లేని లోటు ఆకుటుంబానికి కనిపించకుండా చేయాలి. ఆర్థికంగా, అన్ని రకాలుగా అటువంటి కుటుంబాన్ని ఆదుకోవాలని ఒక పెద్దమనస్సుతో ఈరోజు 5.00లక్షల రూపాయల నష్టపరిహారాన్ని అందిస్తున్న ప్రభుత్వం ఈ భారతదేశంలోని తెలుగుదేశం ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే తప్ప మరొకటి లేదు. ఏదో గొప్పగా చెప్పుకోవడం కాదు, బాధ్యత కలిగిన ప్రభుత్వమని చెబుతున్నాను. వారు డిమాండ్ చేయకమునుపే ఈ ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకుంటోంది. మీదగ్గర ఏమి మిగిలింది ప్రశ్నించడానికి అని అడుగుతున్నాను. మీవల్ల 102 SEZల రూపంలో లక్షలాది రైతు కుటుబాలు ఈరోజు భూముల్లేని నిరుపేదలుగా మారారు. మీ తండ్రి గారి అధికార దాహానికి, నీ ధన దాహానికి బలైపోయిన లక్షలాది రైతు కుటుంబాలను నీవు ఎందుకు పరామర్శించవు జగన్మోహన్‌రెడ్డిగారూ అని అడుగుతున్నాను. నీకు బాధ్యత లేదా? నీ స్వార్థంవల్ల, నీ రాజకీయ ప్రయోజనాలకోసం బలైపోయిన వాళ్ల పరిస్థితి ఏంటి అని మేము అడుగుతున్నాం. వాళ్ల గురించి నీకు బాధ్యత లేదా? ఆరైతు కుటుంబాలు ఏమైపోతున్నాయో అని నీవు ఎందుకు ఆలోచించవు అని అడుగుతున్నాను.

ఈ ప్రభుత్వానికి ఒక బాధ్యత ఉంది. ప్రజాప్రభుత్వం ఇది, పేదల ప్రభుత్వం ఇది. రైతులను అన్ని రకాలుగా ఆదుకొనే చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం ఇది. కాబట్టి ఈ ప్రభుత్వంలో ఏఒక్కరికీ అన్యాయం జరుగదు. జరుగనీయము. ఎక్కడైనా చిన్నచిన్న పొరపాట్లు ఉంటే, వాటన్నింటినీ సకాలంలో ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చే కార్యక్రమం మేమే చేస్తామనికూడా ఈ సందర్భంగా మీద్వారా ఈ రాష్ట్ర ప్రజానీకానికి మేము చెప్పదలచుకున్నాం. రాజకీయ స్వార్థం కోసం రైతుల్ని, వ్యవసాయాన్ని సర్వనాశనం చేసిన వ్యక్తులు ఈరోజు రైతు బంధువులుగా చెప్పకుంటూ రైతును పరామర్శించే అర్హతకానీ, హక్కుకానీ, లేదన్న విషయాన్ని కూడా

తమద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. ఇంతటి కీలకమైన అంశంపై చర్చలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను, జైహింద్.

మిస్టర్ స్పీకర్ ః విష్ణుకుమార్ రాజు గారు.

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు (విశాఖపట్నం-నార్త్)ః అధ్యక్షా, కరువు ప్రాంతం మీద మాట్లాడాలంటేనే మాటలు రాని పరిస్థితి. ఎందుకంటే కరువుజిల్లాలో మేము పర్యటించడం జరిగింది. మేము మార్చి నెల 2,3వ తేదీలలో నాలుగు కరువు జిల్లాల పర్యటనలో భాగంగా ఇక్కడ నుండి ఇద్దరు మంత్రులు, మేము ఇద్దరం ఎంఎల్ఏలం, మాజీమంత్రి వర్యులు, కేంద్ర మాజీమంత్రివర్యులు, భారతీయ జనతాపార్టీలో ఉన్న రాయలసీమ ముఖ్య నాయకులందరం కూడా కరువు జిల్లాలను పర్యటించాం. ఎక్కడన్నా పర్యటన అంటే ఏదో నాలుగైదు వాహనాల్లో వెళ్లి చూడడం సర్వ సాధారణం. కానీ అక్కడ చూస్తే వాస్తవానికి 51వాహనాల్లో వాలంటరీగా వచ్చారు.

...

రాయలసీమలో ఉన్న నాలుగు జిల్లాలను పర్యటించేందుకు రెండు బృందాలుగా చేసుకుని, ఆ ప్రాంతాన్ని పర్యటించడం జరిగింది. మేం పర్యటించిన ప్రాంతాలేవంటే అనంతపూర్, కదిరి, ముదిగుబ్బ, గుత్తి, నంబులిపులికుంట, గండ్లపెంట, ఇలా చాలా ఊర్లు తిరగడం జరిగింది. ఇవికాకుండా పులివెందుల, కడప, వేంపల్లి. ఇవన్నీ చూస్తే అసలు కరవు అంటే ఇటువంటి పరిస్థితిని నెలకొల్పుతుందా అన్న ఆశ్చర్యకరమైన విషయం. నిజంగా రాయలసీమ ఎడారిని తలపిస్తుంది. ఎంత ఘోరమంటే, అక్కడ చూస్తున్న ప్రతీ ఒక్కటి కూడా అత్యంత హృదయ విదారకం. ఎవరైనా సరే హైదరాబాదు నుంచి గాని, ఉత్తరాంధ్ర నుంచి గాని, కృష్ణా నుంచి గాని, విజయవాడ నుంచి గాని, చుట్టు పక్కల ప్రాంతంలో ఉన్న ఎమ్మెల్యేలుగాని తప్పకుండా రాయలసీమ ప్రాంతానికి వెళ్లి చూడవలసిన అవసరం ఉంది. తప్పనిసరిగా ప్రభుత్వం కూడా ఒక కమిటీని వేసి, 10 లేదా 15 మంది ఎమ్మెల్యేలు పర్యటిస్తే ఆ 4 జిల్లాలు ఎంత ఘోరంగా ఉన్నాయనేది తెలుస్తుంది. 13 జిల్లాలలో 7 జిల్లాలు backward అని చెప్పి North Coastal Andhra లో ఉన్న మూడు జిల్లాలను కలిపి మొత్తం 7 జిల్లాలను చూస్తే అసలు ఉత్తరాంధ్రకు, రాయలసీమకు ఏవిధమైన సంబంధమూ లేదు. మాకు కనీసం 100 అడుగులు వరకు బోరు వేస్తే వాటరు పడుతుంది. విశాఖపట్టణంలో 50 అడుగుల వరకు బోరు వేస్తే వాటరు పడుతుంది. అదే రాయలసీమలో అనంతపూర్ వైపు 1500 అడుగులు వరకు వేసినా ఒక్క బోరు కూడా పడదు. ఎంత ఘోరమంటే తినటానికి, తాగటానికి మంచినీళ్లు కూడా లేని పరిస్థితి నెలకొంది. నేను పొలిటిక్స్ చేయడం కోసమని గాని, లేకపోతే ఏదో క్రెడిట్ తీసుకుందామని గాని పర్యటించలేదు. మేము రాయలసీమ ప్రాంతంలో పర్యటించినప్పుడు గమనించిన వాస్తవమైన విషయాలు ఏమంటే, కదిరిలో నేనూ, అక్కడ అనుకోకుండా వైఎస్సార్

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే శ్రీ అత్తర్‌చాంద్ భాషాగారు కూడా వచ్చారు. వారితోపాటు కలిసి, వారి వెహికల్‌లోనే వెళ్లాను. కదిరిలో పెట్రోలు బంకువద్ద పెట్రోలు పోయించుకుందామని వెహికల్‌ను ఆపితే, మహిళలందరూ వచ్చి చుట్టిముట్టారు. చుట్టిముడితే ఆయన కారు అద్దం దించి ఆ మహిళలకు డబ్బులు ఇవ్వబోయారు. జేబులోంచి రూ.500 లు ఎంతో ఇస్తే, ఆ మహిళలు చెప్పేది ఒక్కటే. అన్నా నీ డబ్బులు మాకు వద్దు, మంచినీళ్లు ఇప్పించండీ అని అడిగారు. మీ డబ్బులు వద్దూ మంచినీళ్లు ఇప్పించండీ అన్న ఆ మహిళల పరిస్థితిని చూస్తే, ఎంత బాధ అనిపించిందంటే, అసలు మనం ఈ రాష్ట్రంలోనే ఉన్నామా లేకపోతే పరాయి దేశంలో ఉన్నామా, లేకపోతే ఎడారి దేశంలో ఉన్నామా అనిపించడం మాట వాస్తవం.

ఈ 13 జిల్లాలు కూడా equal level plain platform కింద ఉండాలి. కాబట్టి, తప్పకుండా ఆ రాయలసీమలో ఉన్న నాలుగు జిల్లాలపైన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి, అదేవిధంగా అక్కడ కేంద్రప్రభుత్వానికి, అలాగే ప్రతీ ఒక్క తెలుగువాడికీ కూడా ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన అవసరం ఉంది. మన 13 జిల్లాలలో ఉన్న ప్రతి ఒక్కరికీ కూడా బాధ్యత ఉంది. నా వ్యక్తిగతమైన విజ్ఞప్తి ఏమంటే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు రాయలసీమలో ఉన్న నాలుగు జిల్లాలకు ఒక ప్రత్యేకమైన ప్యాకేజీని ప్రకటించి, వాళ్లని ఆదుకోవలసిన బాధ్యత ఎంతైనా ఉంది. మన రాష్ట్రం విడిపోయిందీ, మన రాష్ట్రం విడిపోయిందీ, మనము ఒక రాజధానిని కట్టుకోవాలీ అని ఎలా అనుకొంటున్నామో, అంతే ముఖ్యంగా ఈ నాలుగు జిల్లాలను కూడా ఆదుకోవలసిన అవసరం ఉంది. తాగటానికి మంచినీళ్లు లేకపోతే, అసలెలా బతుకుతున్నారో ఆశ్చర్యమనిపిస్తుంది. కొంతమంది నాలుగు రోజులకొకసారి స్నానం చేస్తున్నారు. కొన్ని పల్లెటూళ్లల్లో చూస్తే తినటానికి తిండి లేదు. తర్వాత మగవాళ్లందరూ బెంగుళూరు, హైదరాబాదుకు వచ్చి ఏవో కూలిపనులు చేసుకుంటున్నారు. కూలిపనులు చేసేవారు కూడా గతంలో 20 ఎకరాలు, 30 ఎకరాలున్న భూస్వాములు. అటువంటి వాళ్లు ఇంట్లో ముసలి వాళ్లని, చిన్న పిల్లల్ని వదిలి కూలిపనులకు వెళ్తున్నారు. చిన్న పిల్లలను ఎందుకు వదిలి వెళ్తున్నారంటే, వాళ్లకి బడిలో మధ్యాహ్నం భోజనం ఉంటుందనే ఉద్దేశంతో వదిలి వెళ్తున్నారు.

ఇంకో విచిత్రమైన పరిస్థితి ఏమంటే, ప్రభుత్వం తరపున వాటర్ ట్యాంకు వచ్చి నీళ్లు సరఫరా చేస్తున్నప్పుడు నీళ్లు ఇంట్లో లేకపోతే వాళ్లకి నీళ్లు ఉండవు. నీళ్ల గురించి పనికి వెళ్లటం మానేస్తున్నారు. చిన్న చిన్న పనులు ఏమైనా ఉంటే నీళ్లు వస్తాయని ఆ పనులకు వెళ్లటం మానేస్తున్నారు. గ్రామ గ్రామాలలో 70 శాతం మంది ప్రజలు బయటకు వెళ్లిపోయారు. అసలు అక్కడ మనిషి సంచారం కూడా తగ్గిపోయినట్టుగా పరిస్థితి నెలకొని ఉంది. ఇటువంటి పరిస్థితిలో, ప్రభుత్వం ఎట్టి పరిస్థితిలోనూ దీనిని ఒక ప్రెస్టేజియస్‌గా తీసుకుని ఆ రాయలసీమ ప్రాంతానికి న్యాయం చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిమీదా ఉంది. ప్రస్తుతం రాయలసీమ చాలా దుర్భిక్షమైన స్థితిలో ఉందని, కరవుకాటకాలతో అల్లాడుతుందని ప్రతీ ఒక్కరికీ తెలిసిన

విషయమే. నాతోటి శాససనభ్యుల్ని కూడా వచ్చే నెలలోనో లేదా ఖాళీ ఉన్నప్పుడు ఒకసారి ఆ రాయలసీమ ప్రాంతాన్ని తప్పనిసరిగా పర్యటించవలసిందిగా కోరుతున్నాను.

రాయలసీమ ప్రాంతంలో ఉన్న చీనీ చెట్లు, అరటి చెట్లు, అరటి తోటలు, ఇవన్నీ కూడా ఎండిపోయాయి. అక్కడున్న రైతులలో ఒక్క రైతు మొహంలో కూడా కళ లేదు. ఎంత ఘోరమంటే, ఏడ్వటానికి కూడా నీళ్లు రావటం లేదు. నిజంగా అటువంటి పరిస్థితి ఉందంటే, అసలు నమ్మలేని పరిస్థితి.

ఒక్క ఉదాహరణను మీకు చెప్పాల్సిన అవసరం ఉంది. మేం కనీసం 200 మంది పర్యటనకు వెళ్లేటప్పుడు, ఆ పర్యటన కార్యక్రమంలో మాకు ఒక చోట భోజనం ఏర్పాటు చేశారు. భోజనం చేసిన తర్వాత అక్కడున్న మహిళలందరకీ ధన్యవాదాలు చెప్పడం జరిగింది. చాలా సంతోషం అమ్మా, మాకు మీరు అన్నం పెట్టారు. మీకేం అవసరమున్నా గాని మాకు చెప్పండీ, మీరు హైదరాబాదు రావొచ్చు, మీకే సమస్యలున్నా మాకు వచ్చి చెప్పవచ్చు, అని చెబితే, అక్కడున్న మహిళలందరూ మీకు అన్నం దేనితో తయారు చేశామో చెప్పండి అని అన్నారు. మీకు బయటి నుంచి మినరల్ వాటర్ కొని తెచ్చి వండి పెట్టాము. మాకు వాటర్ లేదు. ఇటువంటి పరిస్థితి మాది అని అన్నారు. దయచేసి మీరు కేంద్రప్రభుత్వ సహాయ సహకారాలను తీసుకుని, తెలుగుదేశం పార్టీ సహాయ సహకారాలను తీసుకుని ఇక్కడ మాత్రం వాటర్ వచ్చే కార్యక్రమం చేయండీ అని చెప్పి రెండు చేతులతో దణ్ణం పెట్టడం జరిగింది. నిజంగా అవి గుర్తుంచుకుంటేనే చాలా బాధాకరం.

మేము వెంటనే ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మా అధ్యక్షుడు శ్రీ కె. హరిబాబుగారితో చెప్పడం జరిగింది. ఆయన ఆధ్వర్యంలో కేంద్రంలో ఉన్న అధ్యక్షులకు కూడా చెప్పడం జరిగింది. వాళ్లు ఒక టీమ్‌ని అపాయింట్ చేశారు. ముగ్గురి సభ్యులతో భారతీయ జనతా పార్టీ, కేంద్రప్రభుత్వం, ముగ్గురు ఎంపీలతో ఒక టీమ్ పర్యటించవలసి ఉంది. వచ్చే నెలలో ఈ టీమ్ పర్యటన చేస్తుంది. ఇక్కడ పర్యటించిన తర్వాత మేము కేంద్రానికి విన్నవించుకోవాలి కాబట్టి, మేం కూడా ఒక నివేదికను తయారుచేసుకుని కేంద్ర ప్రభుత్వానికి విన్నవిస్తాం.

నిన్న, మొన్న మేం దిల్లీకి వెళ్లడం జరిగింది. మేము కేంద్రానికి ఒక నివేదికతో అక్కడ కేంద్ర మంత్రులను కలవడం జరిగింది. ప్రధానమంత్రిగారిని, ఆర్థికశాఖమంత్రిగారిని, వ్యవసాయశాఖ మంత్రిగారిని, శ్రీ వెంకయ్యనాయుడిగారిని, ఇంకా చాలా మంత్రులను కలవడం జరిగింది. వారందరికీ కూడా మేము విన్నవించుకున్నదేమంటే ఈ రాయలసీమలో ఉన్న కరవుకు సంబంధించి 100 పేజీల నివేదికను ఇవ్వడం జరిగింది. వాళ్లకి తెలుగు అర్థం కాదు

కాబట్టి, ఇంగ్లీషులో మేం తయారు చేయడం జరిగింది. వారికి అడ్రెస్ చేసిన లెటర్‌లో మేము రాయలసీమ గురించి Concerned relevant points ను మీకు చదివి వినిపిస్తాను.

Concerned relevant points:

Rayalaseema region is synonymous with velour, bravery and sacrifice. It is the warriors of Seema districts who bulwarked against the March hooligan army of Delhi Sultanate and stopped it on the banks of Tungabhadra River and paved the way for the dawn of Hindu kingdom under the leadership of Vijayanagara kings.

The peace ensured by the Vijayanagara kings in South India translated into enormous wealth and opulence. It is no exaggeration that diamonds, pearls and precious metals were vended on streets like vegetables and fruits.

All this is history. The history is reversed. The place is plagued by perennial drought, disease, hunger and death. The pathetic scenes are omnipresent in every nook and corner of all four districts on account of poor agriculture production, lack of modern development, abysmally low scoring on human index and unrest.

The primary cause of present day misery is traced to continuous blood-letting forced upon the region Nawabs and the British rulers. One of the finest irrigation systems developed by Vijayanagara kings is in shambles today. People are struggling to get a pot of water for drinking leave along the water for crops.

In the absence of food and water, people started migrating to towns and cities during off-season and returned with dreadful diseases and distress. It is a naked fact that a family with an ownership of 20 to 30 acres migrated to urban areas to work as daily wage earners. Rayalaseema labour is seen in construction industry at Bangalore, Hyderabad and as daily workers in cotton fields and granaries (go-downs and cold-storages) of Coastal Andhra.

Touched by the pathetic condition of the districts, the teams made the following observations as short-term and long-term solutions.

…

అధ్యక్షా, ఇది మేము చెప్పడంతో, కేంద్రమంత్రులు కూడా చాలా బాధపడ్డారు. తప్పనిసరిగా మేము చేయవలసిన సహాయం మేము చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. హామీనే కాదు, ఏప్రిల్ నెల 2వ తేదీన గానీ, 3వ తేదీన గానీ ఒక స్పెషల్ టీమ్‌ను కూడా పంపిస్తున్నారు. తప్పనిసరిగా కేంద్రం సహాయం చేస్తుందనే విశ్వాసం మాకు ఉంది. విశ్వాసమే కాదు అధ్యక్షా, జరిగితీరుతుంది. రాయలసీమకు అన్యాయం మాత్రం జరగదు. రాయలసీమ మిగిలిన జిల్లాల మాదిరిగానే ఎప్పుడూ కూడా పచ్చదనంతో ఉండేట్లు చేయవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరికీ ఉంది. తరువాత మేము సజెస్ట్ చేసిన క్విక్ మెజర్స్ ఏమంటే ;

Measures for quick relief:

1. Mechanism for providing fodder and water for cattle.
2. Steps to avoid sending cattle to slaughter houses by establishing cattle rescue homes.
3. Employment guarantee scheme to be remodeled to check migration of farmers and agriculture labourers.
4. Special monitoring panel recommended by the centre to enforce proper implementation of employment guarantee scheme.
5. Distribution of additional ration to migrating families through Public Distribution of System (PDS)
6. Subsidy to farmers who produced millets, cotton and groundnut.

Long term measures favoured by the Committee are mentioned hereunder:

1. Early completion of Polavaram project in order to transfer 200 tmcft to Rayalaseema region.
2. The Central Government should see that Hundri-Neeva and Galeru Nagari Projects are completed earlier to address the drinking and irrigation needs of Rayalaseema.
3. Announcement of Special Package for Rayalaseema as incorporated in the bifurcation Bill.

4. A special Drought Mitigation Fund for Rayalaseema.

5. Construction of Weir-cum-bridge at Siddeswaram with the financial assistance from the Centre to enhance the water drawing capacity of Srisailam canals.

6. A special fund for Human Resource Development in the region.

అధ్యక్షా, మేము ఇవన్నీ చెప్పిన తరువాత కేంద్రం ప్రతీ ఒక్కదానిమీద సానుకూలతతో, సానుభూతి వ్యక్తం చేస్తూ, తప్పనిసరిగా మేము మీకు సహాయం చేస్తాము, ఆంధ్ర రాష్ట్రానికి మేము చెప్పినవి మాత్రమే కాకుండా, ఆంధ్రరాష్ట్ర విభజన బిల్లులో ఏదైతే పెట్టామో అవన్నీ కూడా చివరి రూపాయివరకూ కూడా మేము చేస్తాము అని చెప్పడం జరిగింది. మేము వారిని కలిసినప్పుడు, వారందరూ కూడా చాలా సానుకూలతతో స్పందించినందుకు వారందరికీ కూడా నేను ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఈ సందర్భంలో తమరికి ఒక విషయం మనవి చేసుకోవలసి ఉంది. కేంద్ర మంత్రివర్యులు శ్రీ వెంకయ్య నాయుడు గారు. రాజ్యసభలో ఏ ఒక్క వ్యక్తి అయితే ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడం కోసం ప్రయత్నాలు చేశారో, అదే వ్యక్తి కూడా ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడం కోసం ప్రతీ ఒక్క మంత్రిని కూడా, వారి దగ్గరికి తీసుకువచ్చి, వారిని పిలిపించి, అన్ని కమిటీలతో మేము మాట్లాడడం జరిగింది. ఇది ఒక్కటే కాదు, రాయలసీమ విషయ మొక్కటే కాదు, మొన్న మాట్లాడిన దానిలో ఆంధ్రరాష్ట్ర విభజన చట్టంలో ఏదైతే ఉందో, అవన్నీ కూడా మాకు తొందర తొందరగా ఇవ్వాలని చెప్పడంతో, ఫైనాన్స్ మినిస్టర్ దగ్గరి నుంచి, హోమ్ మినిస్టర్ దగ్గరి నుంచి, ప్రైమ్ మినిస్టర్ దగ్గరి నుంచి అన్ని విషయాల్లో కూడా సానుకూలమైన స్పందన ఉంది. అలాగే, ఈ స్పెషల్ స్టేటస్ విషయంలో కూడా మేము ప్రస్తావించడం జరిగింది. అది కూడా పరిశీలనలో ఉందని చెప్పడం జరిగింది. ఇటువంటి వ్యక్తి, శ్రీ వెంకయ్య నాయుడు గారు అక్కడ ఉన్నప్పుడు, ఎట్టిపరిస్థితుల్లో కూడా ఆంధ్ర రాష్ట్రానికి అన్యాయం జరగదు.

కానీ, అటువంటి ఆయన దిష్టిబొమ్మను ఎందుకు తగులబెడుతున్నారంటే చాలా దురదృష్టకరమైన విషయం. ఎవరైనా సహాయం చేసిన వ్యక్తిని గుర్తించి, వారికి ధన్యవాదాలు తెలుపుతారు. కానీ, అలా ధన్యవాదాలు చెప్పడం మానేసి, ఇటువంటి దౌర్భాగ్యకరమైన పనులు చేయడమనేది చాలా దురదృష్టం. ఏమైనా పనులు చేయలేదు..., లేదా చేయలేకపోతే.. నా దిష్టిబొమ్మను తగులబెట్టమనండి లేదా మరెవరైనా రాష్ట్ర భారతీయ జనతా పార్టీ సభ్యుల తాలూకు దిష్టిబొమ్మలు తగులబెట్టమనండి. అంతేగానీ, కేంద్రమంత్రివర్యులదీ, లేదా

ప్రైమ్ మినిస్టర్‌దీ దిష్టిబొమ్మలు తగులబెట్టడం మూలాన, ఆంధ్రరాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటాయనే విషయాన్ని మీద్వారా వాళ్ళకు మరొకసారి తెలుపుకుంటున్నాను. ఇటువంటి నీతిబాహ్యమైన పనులు చేసే వారిపైన కఠినచర్యలు తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఎందుకంటే చేసే సహాయాన్ని కూడా చేయకుండా చేస్తున్న పనులను అడ్డుకోవలసిన అవసరము ఉంది.

అధ్యక్షా, ఈరోజు కేంద్రంలో వెంకయ్యనాయుడు గారు కనుక లేకపోతే, మనకు రావలసిన ప్యాకేజీలు గానీ, మనకు రావలసిన నిధులు గానీ మనకు వచ్చే అవకాశం ఎంతవరకు ఉందని మీద్వారా అడుగుతున్నాము. వారు కేంద్రంలో ఉన్నందువల్లే, మనకి సజావుగా నిధులు గానీ, అన్నీ కూడా ఇస్తాము, చేస్తాము అని చెప్పడమే కాకుండా, వ్యక్తిగతంగా ఆయన రూముకి పిలిపించి.... అధ్యక్షా, నేను హోమ్‌మంత్రిగారిని కూడా కలవడం జరిగింది. సాధారణంగా ఆయన లేకుండా... ప్రధానమంత్రి గారిని గానీ, హోమ్ మినిస్టర్‌ను గానీ, కేంద్ర మంత్రులను గానీ, ఫైనాన్స్ మినిస్టర్‌ను గానీ... రెండురోజుల్లో ఇంతమందిని కలవడం సామా న్యమైన విషయమా అని సభద్వారా అడుగుతున్నాను. అక్కడ కేంద్రమంత్రులెవరూ ఖాళీగా, మనం పిలిస్తే వచ్చేటట్లు... ఆ సిచ్యుయేషన్ ఉండదు. ఆ ఘనత అంతా కూడా కేంద్రమంత్రి శ్రీ వెంకయ్యనాయుడు గారిదే. అటువంటి వారిమీద దుశ్చర్యలతోటి దిష్టిబొమ్మలు తగులబెట్టడమనేది దౌర్భాగ్యకరము. ప్రజలందరికీ నేను అప్పీలు చేస్తున్నాను. ఆంధ్రరాష్ట్ర ప్రయోజనాల్ని ఎట్టిపరిస్థితుల్లో కూడా భారతీయ జనతాపార్టీ కాపాడుతుంది. భారతీయ జనతా పార్టీ, తన మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీతో కలసి, రెండు పార్టీలూ కూడా కేంద్రప్రభుత్వం నుండి రావలసిన నిధులలో ఒక్క రూపాయి కూడా వదలకుండా తీసుకువస్తాయి.

ఇంకొక విషయం కూడా మీకు తెలియజేసుకుంటున్నాను. స్పెషల్ స్టేటస్ మీద చాలా అపోహలున్నాయి. ఆ స్పెషల్ స్టేటస్ మీద ప్రజలకు ఉన్న అపోహలను కూడా తీర్చవలసిన బాధ్యత మనకుంది. ఈ స్పెషల్ స్టేటస్ వస్తేనే మనకు ఇన్సెంటివ్స్ వస్తాయి? లేకపోతే ఇంకేమీ రాదు. ఇండస్ట్రీస్ రావు, మనకు వచ్చే నీళ్ళు కూడా రావనే భావన ప్రజల్లోకి వెళ్ళింది. స్పెషల్ స్టేటస్ అనేది, కేవలం ఫారిన్ ఎయిడెడ్ ఫండ్స్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధుల మీద 90 శాతం కేంద్రం భరిస్తుంది, 10 శాతం మన రాష్ట్రం భరిస్తుంది. ఇది తప్ప, ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్‌తో ఏవిధమైన సంబంధం లేదని మరొకసారి తెలియజేసుకుంటున్నాను. అధ్యక్షా, ఒకవేళ ప్రజల్లో ఇంత అనుమానముండి, మనకు స్పెషల్ స్టేటస్ రాకపోతే, మనము చాలా ఇబ్బందులు పడతాము, మన రాష్ట్ర పురోభివృద్ధి ఆగిపోతుంది అని అనుకుంటే..., స్పెషల్ స్టేటస్ ఒకవేళ పది సంవత్సరాల ముందు గనుక ఆంధ్రరాష్ట్రానికి ఇస్తే, ఎంత నిధులు వచ్చేవో ఒక సారి లెక్కచేయమనండి. ఆ నిధులను కాంపెన్సేట్ చేసే ప్రయత్నం ఇప్పుడైనా చెయ్యొచ్చు. ఈ విషయం ఆల్టర్నేటివ్‌గా చెప్తున్నాను. అంతేగానీ, ప్రజల్ని మభ్యపెట్టి, స్వలాభం కోసం పిచ్చి,

పిచ్చి ఆరోపణలు చేస్తూ, నోటికొచ్చినట్లు కనుక రాజకీయపార్టీలు మాట్లాడితే... రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాము కాబట్టి, చూస్తూ ఊరుకునేది లేదని మరియొకసారి మీద్వారా తెలుపుకుంటున్నాము. తెలుపుకోవడమే కాకుండా, హెచ్చరిస్తున్నాం. ఎందుకంటే, రాష్ట్ర అభివృద్ధి ఆగిపోయే విధంగా మీరు చేసే ఇటువంటి పనులు మూలాన, మనకు సహాయం చేసేటువంటి వ్యక్తులను నిరుత్సాహ పరిచే విధంగా ప్రవర్తిస్తే, రాష్ట్ర ప్రజలు ఎవరూ క్షమించరని మీద్వారా తెలియజేసుకుంటున్నాను.

...

ఇంత విలువైన సమయాన్ని ప్రతిపక్షనేతలు ఉపయోగించుకోకపోవడం చాలా దురదృష్టకరం. ఎందుకంటే ప్రతిపక్షంలో ఎక్కువగా రాయలసీమ ప్రాంతానికి చెందిన శాసనసభ్యులు ఉన్నారు. ఈరోజు వారు కూడా ఈ చర్చలో పాల్గొని ఉంటే రాయలసీమ ప్రజలకు న్యాయం చేసినట్లు ఉండేది. సోమవారం నుంచి శాసనసభకు రావాలని ప్రతిపక్ష నాయకుడిని, ప్రతిపక్ష సభ్యులను భారతీయ జనాతా పార్టీ తరుపున అప్పీల్ చేస్తున్నాను. అధికారపక్షంలో చిన్న చిన్న లోపాలను ప్రతిపక్షం వారు ఎత్తిచూపడానికి అవకాశముంటుంది. ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి, ప్రజలు మమ్ములను ఎన్నుకున్నారు. కనుక ప్రజలకు న్యాయం చేయడానికి ప్రతిపక్షం వారిని శాసనభకు రావాలని కోరుతున్నాను. నాకు దిల్లీలో పనులున్నందున మొన్న, నిన్న ఈ సభకు హాజరుకాలేకపోయాను. శాసనసభా సమావేశాలు మొదలుపెట్టినప్పటి నుంచీ ప్రతీ సమావేశానికి తప్పకుండా హాజరవుతున్నాను. భారతీయ జనాతా పార్టీ నాకు నేర్పిన విలువలు.

డా.బి.జయనాగేశ్వర రెడ్డి (ఎమ్మిగనూరు): అధ్యక్షా, ఈ రాష్ట్రంలో అత్యంత ప్రధాన సమస్య కరువుపై మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు తమరికి సభాముఖంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రకృతి విలయతాండవం చేస్తూ  కరువుకాటకాలు సృష్టించే పరిస్థితులలో, ప్రజాస్వామ్యపరంగా, రాజ్యాంగబద్ధంగా ప్రజలిచ్చిన అధికారాన్ని ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ఉపయోగించి ఈ కరువును నివారించేందుకు శాసనసభ్యులు గాని, మెంబర్ ఆఫ్ పార్లమెంట్స్ గాని గతంలో ఎటువంటి చర్యలు తీసుకున్నారో ఆ ప్రభావం ఈరోజు కరువుపీడిత ప్రాంతాలలో కనిపిస్తున్నాయి. ఈ రాష్ట్రంలో రాయలసీమ ప్రాంతం కరువుపీడిత ప్రాంతంగా ఉందని శాసనసభ్యులు చెప్పడం జరిగింది.

అత్యంత ప్రధానమైన సమస్యపై శాసనసభలో చర్చ వచ్చినపుడు, రాయలసీమ ప్రాంతం నుంచి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి గారు, రాయలసీమ ప్రాంతం నుంచి ఎన్నుకోబడ్డ చాలా మంది ప్రతిపక్ష సభ్యులు గానీ సభలో లేకపోవడం చాలా దురదృష్టకరం. ఈ విషయాన్ని ఇప్పుడే గౌరవ సభ్యులు విష్ణుకుమార్ రాజు గారు చెప్పారు. ప్రతీసారి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి పేరును ఉటంకిస్తున్నారని ప్రతిపక్షం వారు సభలో ఉన్నప్పుడు చెప్పేవారు. మా నాయకుడి పేరు చెప్పి రాజకీయం చేస్తున్నారని చెప్పేవారు. తమరు

(సభాపతినుద్దేశించి) కూడా రైతు సమస్యలపై పోరాటం చేసిన నాయకులుగా, ఎంతో అనుభవం ఉన్న వ్యక్తులుగా ఉన్నారు. ఒక విషయాన్ని గుర్తు చేయదలచుకున్నాను. గత ప్రభుత్వ కాలంలో 2004వ సంవత్సరం నుంచి 2013వ సంవత్సరం వరకు ఖచ్చితంగా ఎక్కువ సంవత్సరాలు పరిపాలించిన వ్యక్తిగా వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ఉన్నారు. ఈ రాష్ట్రంలో దుర్భిక్షం దాదాపు ఆరుసార్లు వస్తే రూ.60,000 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదన కేంద్రప్రభుత్వానికి పంపినపుడు కేవలం రూ1,500 కోట్లు మాత్రమే కరువుపీడిత ప్రాంతాలకు ఇవ్వడం జరిగింది. దానిని ఎవరి హయాంలో ఇచ్చారు? కాంగ్రెస్ హయాంలో ముఖ్యమంత్రిగా ఉన్న వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు కాదా?

శాసనసభ్యులు ఎన్నిసార్లయినా రైతుల గురించి ప్రేమగా మాట్లాడుతున్నారు. రైతు భాంధవులు, రైతులకు మేలుచేయడానికి వచ్చామని ఆనాటి కాంగ్రెస్ నాయకులు చెప్పేవారు. వేలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకోడానికి కారణమైంది కాంగ్రెస్ పార్టీ. ఆత్మహత్య చేసుకున్న తరువాత ఓదార్పు యాత్ర అనేది కేవలం ఒక పరామర్శయాత్రలా, తమ రాజకీయ ఉనికిని చాటుకోడానికి చేశారు తప్ప కనీసం కరువుపీడిత ప్రాంతాలైన రాయలసీమలో రైతులు పడుతున్న ఇబ్బందులు గాని, వారు ఆత్మహత్యలు ఎందుకు చేసుకుంటున్నారు అనేది కాని ఆలోచించడం లేదు. నీటి ఎద్దడి వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామాలు, ఈ దేశానికే పట్టుకొమ్మలైన గ్రామాల నుంచి పట్టణాలకు వలసపోతున్నారు. పూర్వం పెద్దలు 'కాశీ యాత్రకుపోతే పుణ్యం వస్తుంది' అని చెప్పేవారు. ఈరోజు ఎక్కడైనా ఆత్మహత్య జరిగిందంటే కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులు, పరామర్శయాత్ర, భరోసాయాత్రలను రాజకీయంగా వాడుకొనే పరిస్థితులు ఈ రాష్ట్రంలో నెలకొన్నవి. ఇది చాలా దురదృష్టకరమైన పరిస్థితి.

ముఖ్యంగా ఈ రాష్ట్రంలోని ప్రజానీకం ఎదుర్కొంటున్న కష్టాలు, రాష్ట్ర విభజన తరువాత ఏర్పడిన ఇబ్బందులను గమనించిన ప్రజలు నారా చంద్రబాబు నాయుడి గారి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీని ఎంతో నమ్మకంతో గెలిపించి అధికారంలోకి తీసుకొచ్చారు. రాష్ట్రంలో ఒక వైపు సమస్యల పర్వం మరో వైపు కొనసాగుతున్న ఆర్థికలోటు, ఇంకోవైపు రాష్ట్ర విభజన వల్ల ఏర్పడిన తీవ్ర ఇబ్బందులు, అంతేకాకుండా ఒక ప్రక్క వరుణుడు కరుణించనట్లుగా అల్ప వర్షపాతం అంటే దాదాపు 37 శాతం తక్కువగా నమోదు కావడం చాలా దురదృష్టకరం. ఇటువంటి పరిస్థితుల్లో 238 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు. ప్రకటించిన కరువు మండలాలు కర్నూలు, చిత్తూరు, కడప జిల్లాలలో ఎక్కువ శాతం ఉన్నాయి. దీనికి శాశ్వత పరిష్కారంగా నదులను అనుసంధానం చేస్తూ పట్టిసీమ ప్రాజెక్టును తీసుకొచ్చి రాయలసీమ ప్రాంతానికి నీరు ఇవ్వాలనే సదుద్దేశంతో, ఎంతో గౌరవప్రదంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా కరువుపీడిత ప్రాంత వాసులకు సాగునీరు, త్రాగునీరు ఇవ్వాలనే సదుద్దేశంతో శాసనసభలో ఒక ప్రతిపాదన ప్రవేశపెడితే దానికి నిర్మాణాత్మకమైన సూచనలు ఇవ్వాల్సిన ప్రతిపక్షం సభలో ఎటువంటి

కార్యకలాపాలు చేసిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సదుద్దేశంతో, మంచి ఆలోచనతో ఎవరూ చేయలేని విధంగా ప్రతిపక్ష నాయకుడి సొంత జిల్లా అయిన కడపలో 'నేను ఓట్లు వేసినవారికి వేయనివారికి కూడా ముఖ్యమంత్రినే' అనే ఒక సందేశం ఇచ్చే విధంగా సాగునీటి విషయంలో రాష్ట్రంలోనున్న 13 జిల్లాల రైతులు సమానమే అని చెప్పారు. కడప జిల్లా పులివెందులలో చీనీ చెట్ల కోసం సాగునీరు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికే దక్కిందని సభాముఖంగా తెలియజేస్తున్నాను. ఇందులో రాజకీయాలు కాని, విద్వేషాలు కాని లేవు. ముఖ్యంగా కరువు ప్రాంతాలైన రాయలసీమ ప్రాంతాలలో నీటి విషయంలో ఒక ప్రక్క నీటి యుద్ధాలు జరుగుతున్నాయి. కాని ప్రక్క రాష్ట్రానికి ఊతమిచ్చే విధంగా, ప్రతిపక్షం వారు ఈ రాష్ట్రానికి చాలా నిధులున్నాయని, తప్పుడు సంకేతాలు పంపిస్తున్నారు. ఇది చాలా దురదృష్టకరం. దేవాలయం లాంటి అత్యున్నత చట్టసభలో ప్రతిపక్షం వారికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. మమ్ములను గెలిపించిన ఐదు కోట్ల మంది ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

...

ఈ రోజు ముఖ్యంగా కరవు ప్రాంతం అని అన్నపుడు రాష్ట్రం బాగోగుల గురించి గౌరవ ముఖ్యమంత్రి గారు ఏవైతే చర్యలు చేపడుతున్నారో, ఇటు పశుసంవర్థక శాఖను కానీ, ఇంకో వైపు రైతులకు సంబంధించి 'పొలం పిలుస్తోంది, నీరు–చెట్టు కార్యక్రమం' వంటివి పెట్టి, మన గ్రౌండ్ వాటర్ లెవెల్ పెంచడం కోసం, ఇటువంటి చర్యలు అన్నీ తీసుకుని ఈ కార్యక్రమాలను ఒక సదుద్దేశంతో చేపట్టారు. కరవు ప్రాంతాలుగా 238 మండలాలను గుర్తించి, వాటిని కేంద్రప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఇప్పుడే మా మిత్రపార్టీకి చెందిన సహచర శాసనసభ్యులు విష్ణుకుమార్‌రాజుగారు కూడా సానుకూలంగా చెప్పడం జరిగింది. కేంద్రప్రభుత్వం కూడా దాని మీద తగు చర్యలు చేపడతామని, ఈ రాష్ట్ర ప్రభుత్వం పంపించిన ప్రతిపాదనలను, కరవు ప్రాంతాలలో ఉండే రైతులను ఆదుకునేవిధంగా చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. మొదటిసారిగా శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత మా సోదర శాసనసభ్యులు శ్రీ పి. విష్ణుకుమార్‌రాజు గారు ఈ సభలో కూర్చున్న స్థానానికి ఎదురుగా 'సత్యమేవ జయతే' అని వ్రాసియున్నా కూడా, సభలో వాస్తవాలు మాత్రం బయటికి రావడం లేదు. అధ్యక్షులవారికి చిన్న విన్నపం అధ్యక్షా, మేము కొత్తగా వచ్చిన శాసనసభ్యులం. మేమంతా చాలా గందరగోళ పరిస్థితులలో ఉన్నాం. ఎందుకంటే, ఏదైనా ఒక మోషన్ కాని లేక ఏదైనా పరిణామం సంభవించినప్పుడు గానీ ఇది సక్రమమైన కార్యక్రమమా, కాదా అన్నది ఈ శాసనసభలో ఉన్న ఎవరైనా అనుభవజ్ఞులు, విజ్ఞులు చెబితేగానీ తెలియడంలేదు.

నేను శాసనసభ్యుడిగా రాకముందు టీ.వీలో చూసేవాడ్ని. హౌస్ కమిటీ వెయ్యాలని ప్రతిపక్షపార్టీ డిమాండ్ చేసినప్పటికీ, ప్రభుత్వం హౌస్ కమిటీ వేయని సందర్భాలలో వాకౌట్ చెయ్యడం చూశాను. కానీ, ఈ సభలో విచిత్రమేమిటంటే ప్రభుత్వం హౌస్ కమిటీ వేస్తామని అంటే ఒప్పుకోము అని చెప్పి వాకౌట్ చేసింది ఈనాటి ప్రతిపక్ష పార్టీ. ఇంకొక పక్క చూస్తే

అధ్యక్షులు అయిన తమరి మీద , చైర్ మీద ఎలిగేషన్స్ చేస్తూ చాలా ఇబ్బందికరంగా, చెప్పుకోలేని విధంగా కొన్ని కార్యక్రమాలు జరగడం నిన్న అందరూ చూశారు. ఎంతో అర్థవంతంగా, ఈ రోజు ఇటు ప్రభుత్వం గానీ అటు ప్రతిపక్షాలు కానీ పోటీపడాల్సింది నిర్మాణాత్మకమైన సూచనల విషయంలో. ప్రభుత్వం ఏవైనా మంచి కార్యక్రమాలు చేసేందుకు గాను వారు నిర్మాణాత్మకగా సూచించే విధంగా ఉండాలి. కరవుకి సంబంధించిన విషయంలో ఈరోజు ఒకటే చెప్పదలుచుకున్నా గతంలో చక్రవర్తుల కాలంలో రాజులు ఉన్నారు, మంత్రులు ఉన్నారు. కానీ ఈరోజు ప్రజలే రాజులని చెబుతున్నారు. ముఖ్యంగా, మహాకవి కాళిదాసు తన రఘువంశం కావ్యంలో శ్రీరామ చంద్రుని వంశస్తులైన దిలీప చక్రవర్తి గారి గురించి ఒక మాట చెప్పడం జరిగింది. "ప్రజానాం వినాయాధనాత్, రక్షణాత్ భరణాధతే సబితా పిత్రస్తాశం కేవలం జన్మహేతవ" అని ఇది ఎందుకు చెబుతున్నానంటే, ప్రజల యొక్క భరణ, రక్షణ ప్రతి ఒక్కటి చూసుకునే వ్యక్తి రాజు అయినపుడు, అట్టి ప్రజలకు కేవలం జన్మకారకులు తల్లిదండ్రులు మాత్రమే అని మిగతా విషయాలన్నీ ఆ రాజు, ఎవరైతే ఈరోజు ఈ రాష్ట్రానికి రాజైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఇటు పక్క ఆర్థిక లోటే కాదు, ఇంకొక పక్క చూస్తే సమస్యల పర్వంలో ఉన్న రాష్ట్రాన్ని గాడిలో పెట్టడమే కాదు, రైతుల గురించి ఆలోచన చేసి ఒక దూరదృష్టితో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్న తరుణంలో నిర్మాణాత్మకంగా ఇటు ప్రతిపక్షపార్టీనే కాదు ప్రతి ఒక్కరూ కూడా సహకరించాల్సిన సమయం ఇది. కరవు సమస్య మీద ఏదైతే చర్యలు తీసుకుని ఒక దూరదృష్టితో ఇక్కడ ఉన్న శాసనసభ్యులు చెప్పిన సూచనలు అన్నింటినీ కూడా పరిగణలోకి తీసుకుని రాబోయే రోజుల్లో కేంద్రం నుంచి కూడా సహాయం వచ్చే విధంగా ప్రతిఒక్కరూ కూడా సహకరిస్తారని భావిస్తూ నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః పి.శ్రీనివాసుల రెడ్డిగారూ.

శ్రీ పి.శ్రీనివాసుల రెడ్డి(కొవురు)ః అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో అత్యంత ప్రధానమైన అంశం అయిన కరవు పరిస్థితి మీద తమరు చర్చించే అవకాశాన్ని కల్పించినందుకు మొట్టమొదటగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. చాలా దురదృష్టకరమైన ప్రతిపక్షపార్టీ ఈ సభలో ఉండడం, అత్యంత ప్రధానమైన అంశం కరవు పరిస్థితి మీద చర్చించి, సమీక్షించి, ప్రభుత్వానికి విలువైన సూచనలు, సలహాలు ఇచ్చి ప్రజలు కరవు పరిస్థితి అధిగమించడానికి సూచనలు ఇవ్వవలసిన ప్రతిపక్షపార్టీ, ఈ రోజు శాసనసభలో లేకపోవడం దురదృష్టకరం. 344 కింద మేము మాట్లాడాలి అని మాపేర్లను ఇచ్చినప్పటికీ మేము మాట్లాడలేదు. ఎందుకంటే తమరి సూచనల ప్రకారం ప్రతిపక్షపార్టీ వారికి ఖచ్చితంగా సమయం కేటాయించాలని, మీరు వారికి సమయం కేటాయించిన విషయం వారందరూ గమనించాలి. 8 మంది సభ్యులను సస్పెండ్ చేస్తే ప్రతిపక్షనాయకుడితో సహా మొత్తం అందరూ బయటికి వెళ్లిపోయారు. ప్రజాసమస్యలను చర్చించాల్సిన పవిత్రమైన ఈ దేవాలయంలో ప్రజాసమస్యలను

ప్రస్తావించకుండా, చర్చించకుండా సభా సమయాన్ని ఎప్పటికప్పుడు వృథా చేసుకుంటూ పోతున్నారు. ఇది ధర్మం, న్యాయం కాదని, ఇలాంటి ప్రతిపక్షనేతలను ఎన్నుకొన్న ప్రజలు ఒకసారి ఆలోచించమని తమరి ద్వారా రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. వాతావరణ పరిస్థితులను అడ్డుకొనే శక్తి ఏ ఒక్కరికీ కూడా లేదు. ఎవరైనా ప్రపంచంలో గొప్పవారు ఉంటే, రేపు ఉదయించే సూర్యుడిని ఆపే శక్తి ఏ ఒక్కరికైనా ఉందా అని అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో ఉన్న కరవుని అధిగమించడం కోసం గౌరవముఖ్యమంత్రిగారు రాయలసీమప్రాంతంలో వున్న కరువును కూడా అధిగమించడానికి   ఇప్పుడే ఇక్కడ ఉన్న పెద్దలు, గౌరవసభ్యులు రాజుగారు చెప్పారు. ఈ రోజు రాయలసీమ ప్రాంతంలో ఉన్న పరిస్థితిని స్వయంగా వారు పరిశీలించి అక్కడ ఉన్న హృదయవిదారకరమైన సమస్యను ఈరోజు సభకు తీసుకువచ్చిన విషయాన్ని మనము అందరం కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది. గత ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేశాయి. గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నటువంటి ఆనాటి ప్రభుత్వంలో దాదాపు 9 సంవత్సరాల కాలం మరి రాయలసీమకు సంబంధించిన ముఖ్యమంత్రులు పరిపాలన చేసిన పరిస్థితులలో రాయలసీమ అభివృద్ధిని కానీ, ప్రజలయొక్క అవసరాలను కానీ, వారికి కావలసిన సాగునీరు, తాగునీరు విషయం గురించి ఆలోచించే పరిస్థితి ఏనాడు కూడా లేదని మీకు మనవి చేస్తున్నాను. పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడానికి మరో నాలుగు, ఐదు సంవత్సరాల సమయం పడుతుంది, ఆ పోలవరం ప్రాజెక్టుని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించడంతో పాటు ఈరోజు పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని తీసుకురావాలి, ఆ పథకం ద్వారా రాయలసీమ ప్రజల కష్టనష్టాలు తీర్చాలి అనే దృఢమైన విశ్వాసంతో, ఆకాంక్షతో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఒక అద్భుతమైన పథకానికి శ్రీకారం చుట్టారు. రాయలసీమ ప్రాంత ప్రజలను ఆదుకోవాలని చేసే ప్రయత్నాన్ని కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం, స్వార్థం కోసం అడ్డుకొంటున్నారు. మేము చెయ్యలేని పనిని ఈ ముఖ్యమంత్రిగారు చేస్తే రాయలసీమ ప్రజలు ఛీ కొడతారని, వారి ఆగ్రహానికి గురి కావలసి వస్తుందని దుర్మార్గమైన ఆలోచన చేసి పట్టిసీమ పథకం మాకు వద్దని చెప్పిన ప్రతిపక్షపార్టీ ఈ సభలో ఉండడం దురదృష్టకరమని మీకు మనవి చేస్తున్నాను. ప్రభుత్వం 233 కరవు మండలాలను ప్రకటిస్తే దాంట్లో దాదాపు 175 మండలాలు రాయలసీమ ప్రాంతంలో ఉన్నాయంటే రాయలసీమలోని దౌర్భాగ్యమైన పరిస్థితి, అక్కడి ప్రజలు పడుతున్న కష్టాలను కూడా గమనిస్తున్నాను. ఈ సందర్భంలో నేనూ, ముఖ్యమంత్రిగారు కూడా రాష్ట్ర ప్రజలకు మనవి చేస్తున్నది ఎవరు ఎన్ని విధాల అభ్యంతరాలు పెట్టినా, గౌరవముఖ్యమంత్రిగారు అనుకొన్న లక్ష్యాన్ని నెరవేర్చడం కోసం మనందరం పాటుపడాలి.

...

ఇవాళ రాయలసీమ ప్రజల అవసరాలను తీర్చడం కోసం, ఈ 13 జిల్లాలలో ఉన్న ప్రజాప్రతినిధులందరికీ అభ్యర్థిస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు సమగ్రంగా జల సమస్యలు

తలెత్తకుండా, అదేవిధంగా ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని వనరులను సమగ్రంగా ప్రజలందరికీ అందేవిధంగా ఆలోచన చేసి, అదేవిధంగా ప్రజలందరికీ సాగునీరు, తాగునీరు అందించాలని, నీటి మీద ఒక ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని, పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టడంలో తీవ్రంగా కృషి చేసినందుకు ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. దాంతోపాటు వారు అనుకున్న లక్ష్యానికి గుర్తుగా మా అందరి సహాయ సహకారాలుంటాయి.

అదేవిధంగా, ఈ సందర్భంగా ప్రభుత్వానికి కూడా మనవి చేసేదేమంటే, ఈరోజు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కింద మా ప్రాంతాన్ని సందర్శించినప్పుడు కాలువని మరమ్మత్తులు చేసి మా ప్రాంతంలో ఉన్నటువంటి కరువును కూడా నివారించాల్సినటువంటి అవసరం ఉందని ఈ సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మా నెల్లూరు జిల్లాకు సంబంధించి ప్రత్యేకంగా ఉదయగిరి, ఆత్మకూరు, వెంకటగిరి ప్రాంతాలున్నాయి. ఇవన్నీ కూడా మారుమూల ప్రాంతాలు. ఈ మారుమూల ప్రాంతాలలో ఉన్న ప్రజానీకానికి సాగునీరు లేక, తాగునీరు లేక అక్కడ పడుతున్న ఇబ్బందులను తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ నెల్లూరు జిల్లాకు సంబంధించి ప్రభుత్వం 7 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించింది. కేవలం 7మండలాలే కాదు, మా నెల్లూరు జిల్లాలో సాగునీరు లేక 10,000 ఎకరాలకు పైగా మారుమూల ఉన్నటువంటి రైతులు ఈరోజు పంటను పోగొట్టుకున్నటువంటి పరిస్థితుల్లో జరిగినటువంటి జెడ్పీ సమావేశంలో కూడా చర్చించాము. జిల్లా కలెక్టరు గారు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపించారు. ఈ 10,000 ఎకరాల్లో పంట పండనటువంటి రైతులకు నష్టపరిహారం అందించాల్సినటువంటి అవసరముందని మనవి చేస్తూ, కచ్చితంగా సాగునీటి అవసరాలు తీర్చేందుకు, కేంద్ర ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున సహాయం చేస్తుందని, గౌరవ సభ్యులు రాజుగారు చెప్పారు. మీరు కూడా తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి అండగా ఉండి, కేంద్ర ప్రభుత్వం నుండి మనకు రావలసిన నిధుల విషయంలో మనందరం కూడా సమిష్టిగా కలిసి ఈ రాష్ట్ర ప్రయోజనాన్ని కాపాడడం కోసం, రాష్ట్రం విడిపోయిన తరువాత ఉన్నటువంటి వనరులని సమీకరించి, ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్ళేందుకు ప్రయత్నాలు చేస్తున్న శ్రీ ముఖ్యమంత్రి గారికి మీరందరూ కూడా సమస్యలను అధిగమించే దానికోసం, సహకరించి, ఒక్క సంవత్సర కాలంలో ఈ పట్టిసీమ ఎత్తిపోతల పథకం పూర్తయితే, కచ్చితంగా ఈ రాష్ట్రంలో 90 శాతం పైన కరువు పరిస్థితిని అధిగమించే అవకాశముందనీ, సవినయంగా నేనీ సందర్భంగా మనవి చేస్తూ, నాకీ అవకాశం కల్పించిన స్పీకర్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: Now, reply by the Minister for Home.

(భారతీయ జనతా పార్టీ సభ్యులు శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు తమకు ఒకసారి మాట్లాడే అవకాశమివ్వాల్సిందిగా కోరసాగారు)

MR.SPEAKER: One minute Minister garu, yes Raju garu.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు(విశాఖపట్నం-నార్త్)ః అధ్యక్షా, పట్టిసీమ ప్రాజెక్టు మీద 344 నోటీసు ఇచ్చి, దానిమీద చర్చించడానికి నాకు 3గంటల సమయం కావాలి, గంటన్నర సరిపోదు అని చెప్పిన ప్రతిపక్ష నేత, ఈరోజు రాష్ట్రంలోనే అత్యంత తీవ్రమైన కరువు పరిస్థితి ఉన్నప్పుడు, అదే 344 నోటీసు ఉన్నప్పుడు, సస్పెండైన సభ్యులు మినహా, మిగిలిన ప్రతిపక్ష సభ్యులంతా వచ్చి ఎట్టిపరిస్థితుల్లోనూ కూడా రాజకీయ అవగాహన ఉన్నవాళ్ళు ఎవరైనా కూడా ఈరోజు ఇటువంటి opportunityని miss చేసుకోకూడదు. దురదృష్టం, ఒక్కొక్కసారి పొరపాట్లు జరగవచ్చు. ఆవేశంలో, ఉద్రేకంలో decisions తీసుకున్నప్పుడు, తీసుకున్న నిర్ణయాలన్నీ పాజిటివ్‌గా ఉంటాయనుకోవడం ఒక్కోసారి తప్పుకావచ్చు. మరొక్కసారి ప్రతిపక్ష నేతకీ, వారి సభ్యులకీ విజ్ఞప్తి చేస్తున్నాను, వారు ఎంత తొందరగా వస్తే అంత ప్రయోజనం ప్రజలకు ఉంటుంది అని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఎట్టి పరిస్థితుల్లోనూ, ఎవరెన్ని విమర్శలు చేసినప్పటికీ, వాటిని పట్టించుకోకుండా, పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని నారా చంద్రబాబునాయుడు గారిని కోరుతున్నాను. నాకే గనుక పవర్ ఉంటే రూ.1300 కోట్లు కాదు, రూ.1500 కోట్లు రిలీజ్ చేస్తూ ఇంకా 15 రోజుల ముందే పూర్తి చేయమని చెప్పేవాడిని. అక్కడ పరిస్థితిని కూడా చూడాలి. ఎంత అమౌంట్ అనేది సంబంధం లేదు. ఒకవేళ డబుల్ ఎక్స్‌పెండిచర్ వేస్ట్ అవుతుంది అనే భావన ఉంటే ఉండొచ్చు, మరో రెండు, మూడు వందల కోట్లు... నాలుగు వందల కోట్లు ఎంత పోయినా, కనీసం అక్కడ తాగడానికి నీళ్ళు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. మనస్ఫూర్తిగా వారిని అభినందిస్తున్నాం. ఎటువంటి విమర్శలు వచ్చినా, అవి ఏపీ కన్సిడరేషన్‌లోకి తీసుకోవద్దని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాం. డిమాండ్ చేస్తున్నాం.

మిస్టర్ స్పీకర్ః ఎస్. మినిష్టర్ గారూ.

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప(పెద్దాపురం)ః అధ్యక్షా, 344 నియమం కింద ఈరోజు జరుగుతున్న కరువు చర్చలో గౌరవనీయులు కాలువ శ్రీనివాసులు గారు, విష్ణుకుమార్ రాజుగారు, జయనాగేశ్వర రెడ్డి గారు, పి.శ్రీనివాసులు రెడ్డి గారు నలుగురు కూడా కరువు మీద చర్చించి, ప్రభుత్వం దృష్టికి అనేక సమస్యలు తీసుకురావడం జరిగింది. కరువు పరిస్థితిలో రాయలసీమ మండలాల్లో ప్రజలు పడుతున్న బాధలన్నింటినీ కూడా చెప్పడం జరిగిందని తెలియజేసుకుంటూ, ముఖ్యంగా మనకు 32శాతం వర్షం తక్కువగా ఉన్న కారణం వలన, పూర్తిగా తగ్గిన పంట దిగుబడిని దృష్టిలో పెట్టుకుని 7జిల్లాలలో 238 మండలాలని కరువు మండలాలుగా ప్రభుత్వం ఉత్తర్వుల ద్వారా ప్రకటించడం జరిగింది. ఈ 238 కరువు

మండలాలలో రాయలసీమ ప్రాంతంలోని ప్రజలందరూ ఇబ్బందిపడుతున్నారని ప్రభుత్వం దృష్టికి వచ్చింది. గౌరవనీయులైన చంద్రబాబునాయుడు గారు కూడా దీనిని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ, అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి పూర్తిగా ఎప్పటికప్పుడు డైరక్షన్ ఇవ్వడం జరుగుతోంది. కేబినేట్ మీటింగ్‌లో చర్చించి, ప్రతి కేబినేట్ మీటింగ్‌లో కూడా కరువు గురించి మాట్లాడాలనీ, ఈ సమస్యలన్నీ కూడా పరిష్కరించాలనే ఉద్దేశంతో అనేక కార్యక్రమాలను తీసుకొని, ప్రభుత్వ నిధులు కూడా తక్షణమే విడుదల చేసి ఆదుకోవడం జరుగుతుందని మీకందరికీ తెలియజేస్తున్నాను. వివిధ శాఖలనుండి నివేదికలు తెప్పించుకుని రూ.1532కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించవలసిందిగా మెమోరాండమ్ ఒకటి తయారు చేసి కేంద్రప్రభుత్వానికి పంపడం జరిగిందని తెలియజేస్తున్నాను.

అలాగే, వ్యవసాయ శాఖ సంయుక్త కార్యదర్శి సారధ్యంలో అంతర్గత మంత్రితో కూడిన టీమ్‌ను భారత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ టీమ్ అతి త్వరలో అన్ని ప్రాంతాలు సందర్శించి, నష్టాన్ని అంచనా వేసి భారత ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా కరువు ఎదుర్కొనేందుకు, కేంద్ర సహాయం గురించి ఎదురు చూడకుండానే అనేక చర్యలను చేపట్టడం జరిగిందని ఈ సభకు తెలియజేస్తున్నాను.

ఎస్.డి.ఆర్.ఎఫ్. క్రింద గ్రామీణ ప్రాంతాలలో మంచి నీటి సమస్యను ఎదుర్కోవాలనే ఉద్దేశంతో 2014-15 లో రూ.82.32కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. త్రాగునీటి సమస్యను సమర్థవంతంగా ఎదుర్కొనుటకు రాష్ట్ర ప్రభుత్వం రూ.123.54కోట్లతో 2015 తాత్కాలిక ప్రణాళిక తయారు చేసింది. తాత్కాలిక చర్యలైన నీటి రవాణా, ప్రభుత్వేతర వనరులు, అద్దెకు తీసుకోవడం, బోర్ బావులు, నేల బావులు, పూడిక తొలగించుట, లోతు చేయుట, సమ్మర్ సోర్టేజిలు, చెరువులు నింపుట, వివిధ 10,196 సమస్యాత్మక జనావాసాలను ప్రభుత్వం గుర్తించింది. రాష్ట్ర స్థాయిలో నీటి కొరత ఉన్న ప్రాంతాలలో ప్రతి రోజు క్రమమైన అజమాయిషీ చేయించటం జరుగుతుంది. 2,200 జనావాసాలకు చిత్తూరు జిల్లాలో 262, కడప జిల్లాలో 132, అనంతపురం జిల్లాలో 21 మొత్తం 415 బోర్ బావులను త్రాగునీటి సరఫరా కొరకు అద్దెకు తీసుకోవడం జరిగింది. అలాగే త్రాగునీటి సమస్య ఫిర్యాదులు సేకరించుటకు తక్షణమే జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కూడా తీసుకోవడం జరుగుతుంది. పట్టణ నీటికోసం 2014-15లో ఎస్.డి.ఆర్.ఎఫ్. క్రింద రూ.57.34కోట్లు విడుదల చేయడం జరిగింది. అన్ని యూఎల్‌బిలలోను త్రాగునీటి సమస్య ఉపశమనం కోసం 2015-16 వార్షిక కార్యచరణ ప్రణాళిక క్రింద రూ.110కోట్లతో తాత్కాలిక కార్యాచరణ తయారు చేయడం జరిగింది.ఐదు క్షామ పీడితజిల్లాలలోని 36 యూఎల్‌బిలలోను ప్రత్యేకమైన కరువు తాత్కాలిక ప్రణాళిక తయారు చేసి 32.7కోట్లు విడుదల చేయడం జరిగింది. నీరు తక్కువగా లభించే అన్ని యూఎల్‌బిలలోను కనీసం

2లేక 3 రోజులకోకసారి త్రాగునీటి సరఫరా విడుదల చేసేందుకు అన్ని చర్యలు చేపట్టడం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు నాలుగు రోజులకొకసారి కాదు, రెండు రోజులకొకసారి నీళ్లు ఇవ్వండని ఆదేశాలు జారి చేయడం జరిగింది. దాని మీద పుంగనూరు, మదనపల్లిలో కూడా తగ్గించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలియచేస్తున్నాను.

...

అలాగే 572 సమస్యాత్మక ప్రాంతాలలో రోజుకు 3,360 ట్రిప్పులతో త్రాగునీటి సమస్య తీర్చడం కోసం 488నీటి ట్యాంకులను అద్దెకు తీసుకోవడం జరిగింది. అలాగే పశు శిబిరాలు, పశువుల మేత మరియు పశువైద్యం కోసం భారత ప్రభుత్వం నుండి రూ. 413.76 కోట్ల ఆర్థిక సహాయం కొరకు మెమోరాండం సమర్పించడం జరిగింది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం పశువుల మేత మరియు పశువైద్యం కోసం రూ. 20 కోట్లు ఇవ్వడం జరిగింది. అనంతపురం, కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాలలో పశువుల మేత కొరత ఎక్కువగా వుంది. పశు శిబిరాల నిర్వహణ కోసం అన్నివనరులూ కలిగిన సరియైన స్థలాలను గుర్తించడం జరిగింది. అలాగే పశువులకు అవసరమైన నీటి సరఫరా కోసం గ్రామీణ నీటిసరఫరా శాఖ తగిన చర్యలు చేపట్టింది. దాని కొరకు రూ. 19 కోట్లతో అంచనాలు వేయడం జరిగింది. కరువు పీడిత జిల్లాల్లో 75 శాతం సబ్సిడీతో పశువుల మేత, ఎండుగడ్డి సరఫరా కోసం విధాన నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీని కింద తక్షణ సరఫరా కోసం ఆర్థిక శాఖ రూ.35 కోట్లు విడుదల చేయడం జరుగుతుంది. సన్నకారు, చిన్నకారు మరియు మార్జినల్ రైతుల కోసం వ్యవసాయ శాఖ కింద కరువు పనుల కోసం ఆర్థిక సహాయం అందించడానికి రూ.298 కోట్లు, ఉద్యాన శాఖలో రూ.2కోట్లు ప్రతిపాదించడం జరిగింది. సాధ్యమైనంత త్వరలో కేంద్ర సహాయం రాబట్టడానికి అన్ని ప్రయత్నాలూ చేయడం జరుగుతుంది. ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ఇంతకు ముందు చెల్లిస్తున్న ఆర్థిక సహాయం రూ.1.50 లక్ష నుండి రూ.5 లక్షలకు పెంచడం జరిగింది. రైతు రుణాలను మాఫీ చేసే కార్యక్రమాలను పెద్దయెత్తున తీసుకోవడం జరిగింది. కరువు కారణంగా 238 మండలాలలో వ్యవసాయ కార్యక్రమాలు మందగించడం వలన రైతు కూలీలకు కూలీలు లభించని కారణంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద గతం కంటే ఎక్కువ ఉపాధిని కల్పించడం కోసం అన్ని ప్రయత్నాలూ చేయడం జరుగుతుంది. కరువు పీడిత ప్రాంతాలలో జీవనోపాధి కల్పించుటకు 3.5 లక్షల కుటుంబాలకు 150 పనిదినాలు జీవనభృతి కల్పించడం కొరకు రూ.542 కోట్లు ప్రతిపాదించడం జరిగింది. అలాగే పనిదినాలు కూడా వంద నుంచి 150 రోజులకు పెంచడం జరిగింది. కూలీని కూడా 20 నుంచి 30 శాతం పెంచడం జరిగింది. అలాగే ఈ రోజు గ్రామీణ ప్రాంతాలలో భూగర్భ జలాలను పెంచడానికి పెద్దయెత్తున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు "నీరు చెట్టు'' కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగింది. అలాగే మన రాష్ట్రంలోని కరువు పరిస్థితులను పరిశీలించడానికి కేంద్ర బృందం ఏప్రిల్ నెల మొదటివారంలో వచ్చే అవకాశాలున్నాయని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలోని కరువు పీడిత ప్రాంతాలలో కరువు నివారణ చర్యల మీద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రత్యేక

శ్రద్ధ తీసుకుని అనేక చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో కరువు నుండి శాశ్వతంగా బయటపడాలంటే ఇంకా పూర్తి కాని గాలేరు-నగరి, హంద్రీనీవా, సుజల స్రవంతి పూర్తి చేయవలసిన అవసరం, బాధ్యత వుందని గౌరవ ముఖ్యమంత్రి గారు గుర్తించి వాటిని త్వరితగతిన పూర్తి చేయడానికి తీసుకోవలసిన అన్ని చర్యలనూ తీసుకుంటున్నారని తెలియజేస్తున్నాను. ఇవాళ పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయవలసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించి దాని కోసం వెయ్యి కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. ఆ ప్రాజెక్టు కింద ప్రధానమంత్రి గారి సహకారంతో ఏడు మండలాలను కూడా కలిపి పూర్తి చేయడానికి అన్ని చర్యలూ తీసుకోవడం జరుగుతున్నది. సముద్రంలోకి వృథాగా వెళ్లే నీటిని కృష్ణానది ద్వారా రాయలసీమకు సాగునీరు, తాగునీరు అందించడానికిగాను లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా తీసుకెళ్లాలన్న ఆలోచనతో రూ.13వందల కోట్లతో పట్టిసీమ ప్రాజెక్టును చేపట్టడం కోసం మా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే ప్రధాన ప్రతిపక్షం వారు దానిని వద్దంటున్న పరిస్థితి చాలా దురదృష్టకరం. వృథాగా సముద్రంలోకి వెళ్లే నీటిని తాగునీరు, సాగు నీరుగా మార్చుకొని వాటిని ఉపయోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నది. ముఖ్యంగా కృష్ణా జలాలను శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా రాయలసీమ ప్రాంతానికి అందించవలసిన బాధ్యత మా ప్రభుత్వం మీద వుంది. ఆ పనులన్నీ గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు చేస్తారని మీ అందరికీ తెలియజేస్తూ నాకు ఈ అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నారా చంద్రబాబునాయుడు (కుప్పం): అధ్యక్షా, రాష్ట్రంలో అతి ముఖ్యమైన సమస్య కరువు. ఈ ఎండాకాలంలో చాలా తీవ్రంగా వుంది. ఈ సంవత్సరం మన రాష్ట్రంలో వర్షపాతం సుమారు 36.3శాతం తక్కువగా పడింది. రాయలసీమలోని ఐదు లక్షల హెక్టార్లలో వేరుసెనగ పంట పూర్తిగా దెబ్బతింది. అదేవిధంగా వర్షం పడిన విధానం చూస్తే రాయలసీమలో 40 శాతం, ఉత్తర కోస్తాలో 25 శాతం, దక్షిణ కోస్తాలో63 శాతం తక్కువగా పడింది. శ్రీకాకుళం, విజయనగరాలలో మాత్రం 19శాతం తక్కువగా వుంది. ఇది చాలా అన్‌యూజ్‌వల్. మొత్తం రాష్ట్రంలో 36.3శాతం తక్కువగా పడింది. మన రాష్ట్రానికి ఇప్పుడే కాదు. మొట్ట మొదట్నుంచి కూడా సమస్యలున్నాయి. మన నూతన ఆంధ్రప్రదేశ్‌లో గడచిన పది సంవత్సరాల్లో కేంద్రాన్ని రూ.63 వేల కోట్లు అడిగితే వాళ్లు ఇచ్చింది కేవలం రూ.1548 కోట్లు మాత్రమే కరువుకిచ్చారు. అట్లాగే కరువు, తుపానుల కింద మనకు కలిగిన నష్టం కింద మొత్తం రూ.52,305 కోట్లు అడిగితే వాళ్లు రూ.3,507 కోట్లు ఇచ్చారు. అంటే 6.7 శాతం మాత్రమే వాళ్లివ్వడం జరిగింది. ఈ సంవత్సరం మనకు పెద్దయెత్తున నష్టం వచ్చింది. అందుకనే ఇవాళ 238 మండలాలను కరువు మండలాలుగా డిక్లేర్ చేయడం జరిగింది. ఈ సంవత్సరం ఎక్కడెక్కడ వాటర్ వుందో కృష్ణా కాని, గోదావరి కాని, కృష్ణా లోని కొన్ని మిగులు జలాలను సోమశిల ద్వారా కండలేరుకు తీసుకెళ్లడం, అదేవిధంగా అనంతపూర్‌కి కూడా హంద్రీనీవా ద్వారా నీళ్లు తీసుకుపోవడం, ఇలాంటి కార్యక్రమాలన్నీ చేయగలిగాం. దీని వల్ల కొంతవరకు పండ్ల తోటలను కాపాడగలిగాం.

కొన్ని ప్రాంతాలలో భూగర్భ జలాలు పెంచగలిగాం. అయితే 63 శాతం వర్షపాతం దక్షిణ కోస్తాలో తక్కువ ఉన్నా ఈ రోజు నెల్లూరులో చూస్తే నార్మల్‌గా పంట పండించగలిగాం. దాని వల్ల జిల్లాలో కరువు యొక్క తీవ్రతను తగ్గించగలిగాం అని చెప్పి మీకు తెలియజేస్తున్నాను. మామూలుగా ఇలాంటి సమయంలో విపరీతమైన కరువు ఉండి చాలా వరకు ఇబ్బందులు పడే సమస్య నుంచి ఈ సంవత్సరం మీరు చూస్తే ఇంత కరువు ఉన్నా, వ్యవసాయ రంగంలో కూడా కొద్దిగా ప్లస్ చూపించగలిగాం. 5.9శాతం వ్యవసాయం, వ్యవసాయ ఆధార రంగాలన్నింటిలో ప్లస్ చూపించగలిగాం. అయితే ఈ తీవ్రత చూసిన తరువాత 238 మండలాలని కరువు మండలాలుగా డిక్లేర్ చెయ్యడం, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి రూ.1532 కోట్ల ఆర్థిక సహాయం కావాలని మనం పంపించాం. నేను ఆడ్‌హాక్ కింద కూడా డబ్బులు రిలీజ్ చెయ్యమని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను రిక్వెస్ట్ చేశాను. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కూడా ఇంటర్ మినిస్టర్ సెంట్రల్ టీమ్‌ని కూడా కానిస్ట్యూట్ చేశారు. ఆ టీమ్ అయితే ఏప్రిల్ ఫస్ట్ వీక్‌లో ఇక్కడికి వస్తారని మీకు తెలియజేస్తున్నాను. అయితే ఈ రోజు రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ కూడా ఆలోచించాల్సిన అవసరం ఉంది. కరువు తీవ్రతను ఒకసారి అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ఈ రోజు రాష్ట్రంలో మనం ఒకసారి చూస్తే, మొన్నే నేను చెప్పాను పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ వచ్చినపుడు కొన్ని ప్రాంతాలలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. 1300–1500 అడుగుల దాకా నీటి యొక్క మట్టం తగ్గిపోయే పరిస్థితి వచ్చింది. ఇప్పుడే విష్ణుకుమార్ రాజుగారు చెప్పినపుడు బి.జె.పి తరఫున కూడా ఒక టీమ్ వెళ్లడం, అక్కడ కూడా అధ్యయనం చెయ్యడం చేసిన తరువాత వాళ్లు చెప్పింది చాలా క్లియర్‌గా భయంకరమైన పరిస్థితులున్నాయి. ఈ పరిస్థితుల నుంచి అధిగమించాలి. మీరు ఏమైనా పర్వాలేదు. నీళ్లు తెమ్మని వారు అడిగే పరిస్థితి వచ్చిందంటే అక్కడ ఉండే కరువు ఎంత తీవ్రత ఉందో నేను అర్థం చేసుకోవలసిన పరిస్థితి ఉంది. నిన్ననే బి.జె.పి వాళ్లు కూడా ఢిల్లీకి వెళ్లినపుడు రాయలసీమ కరువు గురించి మాట్లాడారు. దానికి మనస్ఫూర్తిగా వారిని అభినందిస్తున్నాను. కేంద్రం దృష్టికి తీసుకువచ్చినదానికి, ఈరోజు మనం ఒకసారి చూస్తే బాధ్యత కలిగిన ఏ రాజకీయ పార్టీ అయినా రాజకీయాలలో ఉండే ఎలాంటి నాయకులైనా ఇంత కరువు వచ్చినపుడు ఒక బాధ్యతతో వ్యవహరించవలసిన అవసరం ఉందని మాత్రం మీ ద్వారా రాష్ట్రంలో ఉండే ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు చూస్తే ఎంత భయంకరమంటే 10,196 గ్రామాలలో/ హ్యాబిటేషన్స్‌లో నీటి ఎద్దడి చాలా ఎక్కువగా ఉంది. 2,278 గ్రామాలకి రవాణా ద్వారా నీటి సరఫరా చేసే పరిస్థితికి వచ్చాం.

...

చిత్తూరు జిల్లాలో 1000 గ్రామాలున్నాయి. అనంతపురం జిల్లాలో 289, కడప జిల్లాలో 303, ప్రకాశం జిల్లాలో 36, నెల్లూరు జిల్లాలో 4, కర్నూలు జిల్లాలో ఒక గ్రామం కలిపి మొత్తం రాష్ట్రంలో 1644 గ్రామాలకు రవాణా ద్వారా తాగునీరు సరఫరా చేసే పరిస్థితి వచ్చింది. అయితే ఈ ప్రభుత్వం బాధ్యతతో వ్యవహరించింది. ఎప్పటికప్పుడు సమీక్షించి తాగునీటి బోర్లకు, వ్యవస్థలకు రిపేర్లు చేసి రవాణా ద్వారా నీటిని అందించడానికి పలు చర్యలు తీసుకోవడం

జరిగింది. ఈరోజు చూస్తే రాష్ట్రంలో 415 ప్రైవేట్ బోర్‌వెల్స్‌ను గ్రామాలలో తాగునీరు అందించడానికి తీసుకోవడం జరిగింది. అందులో చిత్తూరు జిల్లాలో 262, కడప జిల్లాలో 132, అనంతపురం జిల్లాలో 21 తీసుకున్నాం. ఎంత డబ్బులైనా ఫర్వాలేదని, నిధుల సమస్యలేదని కరవు వచ్చినపుడు ప్రభుత్వం మానవతా దృక్పథంతో చర్యలు చేపడుతుంది.

విశాఖపట్నం జిల్లాను హుద్‌హుద్ తుపాను అతలాకుతులం చేసినపుడు 8రోజులు నేను అక్కడే ఉండి పరిస్థితులు పూర్తిగా మామూలు స్థితికి వచ్చిన తరవాతే అక్కడనుంచి వచ్చాను. కరవు వలన రాష్ట్రంలో ప్రజలు పెద్దఎత్తున ఇబ్బందులు పడుతున్నారు. ఈ భయానక పరిస్థితులను అధిగమించడానికి రెండు, మూడు విధాలుగా ప్రయత్నం చేయాలి. ప్రస్తుతం మార్చి నెల, తరవాత ఏప్రిల్, మే, జూన్ వరకు ప్రజలను నీటి కొరత నుంచి కాపాడాలి. తాత్కాలికంగా చేపట్టవలసిన చర్యలు చేపట్టి, మధ్యకాలంలో చేపట్టవలసిన చర్యలను కూడా ప్రారంభించాం. శాశ్వత చర్యల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయం పొందడంకోసం ప్రయత్నాలు ప్రారంభించాం. ఇటీవల కాలంలో రాయలసీమలో భారతీయ జనతా పార్టీ సభ్యులు పర్యటించి క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితుల గురించి అధ్యయనం చేశారు. అందుకు విష్ణుకుమార్ రాజు గారిని అభినందిస్తున్నాను. రాష్ట్ర ప్రజల బాధలు, నీటి అవసరాలు చూసిన తరవాత పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడానికి నాలుగైదు సంవత్సరాలు పడుతుంది కాబట్టి అప్పటివరకు వేచి ఉండకుండా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలు సాధించే విధంగా పోలవరం ప్రాజెక్టు కింద తవ్విన కాలువలలో కుడికాలువలోకి పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని అక్కడ నుంచి ప్రకాశం బ్యారేజ్‌కు తరలించాలని నిర్ణయించాం. తద్వారా ఆదా అయ్యే నీటిని శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి హంద్రీనీవా, గాలేరు-నగరి కాలువలలోకి వచ్చే సంవత్సరానికి నీటిని అందించాలనే ఉద్దేశంతో పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ముందుకు తీసుకెళుతున్నాం. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు అన్యాయం చేయము అని నేను ఎన్నో సార్లు చెప్పాను. పట్టిసీమ నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు ఉపయోగించుకొని శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా రాయలసీమలోని కరవు ప్రాంతాలకు నీరివ్వగలిగితే కరవు వల్ల రాయలసీమ ప్రజలకు చాలావరకు ఉపశమనం కలుగుతుంది. అందుకోసం ఈ ప్రభుత్వం చాలా పట్టుదలగా ఉంది.

ప్రస్తుత వేసవిలో నీటిఎద్దడి నివారించడానికి 45 రోజుల టైం బౌండ్ కార్యక్రమం, క్రాష్ ప్రోగ్రాం పెట్టుకొని రాష్ట్రంలోని బోర్లకు ఎలాంటి సమస్యలూ లేకుండా చేసి నీటిఎద్దడి కలుగకుండా మరమ్మతులు చేస్తున్నాం. ప్రస్తుతం పనులు జరుగుతున్న వాటిని వెంటనే పూర్తి చేయమని ఆదేశాలిచ్చాం. ఒక ప్రణాళిక తయారుచేసుకొని వివిధ స్థాయిల్లో పర్యవేక్షిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో నీటిసరఫరా రవాణా కోసం రూ.82.33కోట్లు విడుదల చేశాం. అవసరమైతే ఎన్ని వందల కోట్లు అయినా ఇచ్చి తాగునీటి సమస్యను పరిష్కరించడానికి ప్రతి ఒక్కరికీ తాగునీరందించడానికి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నది. ఈ సంవత్సరం రాష్ట్రంలోని

పట్టణ ప్రాంతాల్లో కూడా తాగునీటి సరఫరాకు ఇబ్బందులున్నాయి. రాష్ట్రంలో మంచినీటి కోసం కిలోమీటర్ల తరబడి నడిచే పరిస్థితి వచ్చింది. కొన్ని పట్టణాల్లో వారానికి, ఆరు రోజులకొకసారి నీటిని సరఫరా చేస్తున్నారు. మదనపల్లి పట్టణంలో రెండు రోజులకొకసారి నీటి సరఫరా చేయాలని చెప్పాను. ప్రస్తుతం మూడు రోజులకొకసారి నీటిసరఫరా చేసే పరిస్థితి వచ్చింది. పట్టణ ప్రాంతాలలో నీటిసరఫరాకు సుమారు 458 ట్యాంకర్లు రోజుకు 3300 ట్రిప్పులు తిరుగుతున్నాయి. తాగునీటి విషయంలో 572 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అక్కడ రెండు రోజులకు, మూడు రోజులకు, నాలుగు రోజులకొకసారి నీరిచ్చే పరిస్థితి వచ్చింది. అక్కడ నాలుగు రోజుల నుంచి మూడు రోజులకు తెచ్చాం, వీలైతే రెండు రోజులకు తేవాలని ఆదేశించడం జరిగింది. అందుకోసం రూ.57.34 కోట్లు విడుదల చేశాం.

కరవు వలన రాష్ట్రంలో పనులు లభ్యం కావడం లేదు. దానివలన చాలా మంది అవస్థలు పడుతున్నారు కాబట్టి పని కల్పించాల్సిన అవసరముంది. అందుకోసం గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వంద రోజులు పని కల్పిస్తున్నారు. కరవు మండలాలలో దానిని 150 రోజులకు పెంచుతున్నాం. అందుకోసం రూ.562 కోట్లు అవుతుంది. అయినా ఫర్వాలేదని వారిని పూర్తిగా ఆదుకోవడానికి ముందుకు వెళుతున్నాం. అయితే కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఇవ్వలేకపోతే రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టి అయినా సరే వారికి పూర్తిగా ఉపాధి కల్పించే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకొంటుంది. కరవు వలన పశువులకు కూడా నీటిసమస్య ఉంది. గతంలో ఈ విధంగా కరవు సంభవించినపుడు గ్రామాల్లో తొట్లు కట్టించాం. కాబట్టి వాటికి మరమ్మతులు చేయమని, వాటిలో నీరు నింపమని చెప్పాను. పశువులకు నీటిని అందించడానికి రూ.19కోట్లు మంజూరు చేశాం. మనుషులకే నీరు లేకపోతే పశువులను ఎలా కాపాడాలా అని రైతులు బాధపడుతున్నారు. అందుకోసం ప్రభుత్వం క్యాటిల్ క్యాంప్‌లను జిల్లాలలో నిర్వహిస్తుంది. నియోజకవర్గానికి ఒక క్యాటిల్ క్యాంప్, వీలుంటే రెవిన్యూ డివిజన్‌కు ఒక క్యాటిల్ క్యాంప్ అయినా పెట్టాలని నిర్ణయించింది. ఎవరైతే రైతులు తమ పశువులను మేపలేమని అనుకుంటారో వారి పశువులను క్యాటిల్ క్యాంప్‌లో వదలితే వాటిని పూర్తిగా పరిరక్షించి పశుగ్రాసం దొరికే సమయానికి ఆ పశువులను తిరిగి ఆయా రైతులకు అప్పగిస్తుంది. అందుకోసం ఎన్ని క్యాంప్‌లు అయినా పెట్టడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను.

పశుగ్రాసం ధర మెట్రిక్ టన్ను రూ.7వేలు ఉంటుంది. మూడు రూపాయలకే కిలో ఎండుగడ్డిని ఏ గ్రామానికి అయినా సరఫరా చేసేందుకు ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుంది. అదేవిధంగా కాన్‌సెన్‌ట్రేషన్ ఫీడ్‌ను రైతుకు సరఫరా చేసి పాడిపశువులకు అందించినచో పాల దిగుబడి అధికంగా వస్తుంది. కిలో రూ.13.50 ఉన్న కాన్‌సెన్‌ట్రేషన్ ఫీడ్‌ను రైతుకు కేవలం నాలుగు రూపాయలకే అంటే కేవలం 22 శాతం ధరకే అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. పాలిచ్చే ఆవులు, గేదెలకు ఒక్కొక్క దానికి రెండు కేజీల చొప్పున ఎనిమిది

రూపాయలకే ఇస్తున్నాం. అందుకోసం రూ.85 కోట్లు కేటాయించాం, ఇప్పటికే రూ.25కోట్లు విడుదల చేశాం. మిగిలిన నిధులు కూడా విడుదల చేస్తాం. రూ.1532కోట్లు కేంద్ర సహాయం కావాలని కేంద్రప్రభుత్వాన్ని కోరాం. అందులో వ్యవసాయానికి అసిస్టెన్స్ ఇవ్వడానికి రూ.298కోట్లు, పండ్లతోటలకు రూ.202కోట్లు, గ్రామీణ ప్రాంతాల్లో నీటిసరఫరాకు రూ.101.94కోట్లు, పట్టణ ప్రాంతాల్లో నీటిసరఫరాకు రూ.73కోట్లు, గ్రామీణ ప్రాంతాల్లో తాత్కాలిక నీటిసరఫరాకు రూ.29కోట్లు, పట్టణ ప్రాంతాలో తాత్కాలిక నీటిసరఫరాకు రూ.46కోట్లు మొత్తం కలిపి రూ.1532కోట్లు కావాలని కేంద్రానికి పంపించాం. ఇప్పటికే అనేక చర్యలు తీసుకొన్నాం. గ్రామీణ ప్రాంతాల్లో నీటి రవాణా కోసం రూ.82.23 కోట్లు, పట్టణ ప్రాంతాల్లో నీటిరవాణా కోసం రూ.57.34కోట్లు, పశుగ్రాసం కోసం రూ.85కోట్లు, పశువులకు నీటికోసం రూ.19కోట్లు, ఉపాధి కల్పించడానికి రూ.562 కోట్లు విడుదల చేశాం. హుద్‌హుద్ తుఫాను సంభవించినపుడు ఇన్‌పుట్ సబ్సిడీ అందించిన నార్మ్స్ ప్రకారం ఇపుడు కూడా ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ నిర్ణయం ప్రకారం చూస్తే ఈ ప్రభుత్వం రాగానే పంటలవారీగా మార్పులు తీసుకొచ్చాం. వరి, వేరుశనగ, ప్రత్తి, చెరకు, మిర్చి, కూరగాయలు, పూలు, బొప్పాయి, పుచ్చకాయలు మొదలైన వాటికి రూ.10వేలు ఇచ్చేవారు.

...

ఈరోజు ఈ ప్రభుత్వం దానిని రూ.15 వేలు చేశాము. రూ.15 వేలు చొప్పున కరువు ప్రాంతాల్లో పంట నష్టం ఎక్కడైతే జరిగిందో దానికి పూర్తిగా సహాయం చేస్తామని నేను మీకు తెలియజేసుకుంటున్నాను. అదేమాదిరిగా మొక్కజొన్నకు రూ.8,333 ఉంటే రూ.12,500 చేశాము. అదే మాదిరిగా జొన్న, సజ్జ, రాగి ఇలాంటి పంటలకు రూ.5000 చేశాము. అదేమాదిరిగా సన్‌ఫ్లవర్ గానీ, సోయాబీన్ గానీ, గోధుమ గానీ, పప్పు ధాన్యాలు ఏవైతే ఉన్నాయో రూ.6250 ఉంటే రూ.10 వేలకు పెంచాము. పండ్ల తోటలకు ఎక్కడైనా నష్టం జరిగితే రూ.7500 ఇస్తున్నాం. మామిడి లేక చీని, జీడిపప్పు, సపోట, జామ, పమోగ్రనేట్ వీటన్నింటికీ రూ.15 వేలు ఉంటే రూ.20 వేలు చేశాము. అదే మాదిరిగా తమలపాకులకైతే ఒక్కొక్క సెంటుకు రూ.300 చొప్పున 10 సెంట్ల వరకు ఇవ్వడానికి ముందుకు వచ్చామని నేను మీకు తెలియజేస్తున్నాను. ఇది కాకుండా పొగాకైతే రూ.10 వేలు, ఇంకొకప్రక్కన అరటి తోటలకైతే రూ.25 వేలు, కొబ్బరి చెట్టుకు రూ.1000 ఇస్తామని చెప్పాము. ఇవన్నీ కూడా రేపు రాబోయే రోజుల్లో ఏదైతే హుద్‌హుద్ తుపానుకు హెక్టారుకు ఇంతని ఇచ్చామో సేమ్ నార్మ్స్ ప్రకారం కరువు ప్రాంతాల్లో కూడా పూర్తిగా నష్టపరిహారాన్ని చెల్లించే బాధ్యత, ఇన్‌పుట్ సబ్సిడీని ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ఈ ఇన్‌పుట్ సబ్సిడీని మీరొక్కసారి చూస్తే కేంద్ర ప్రభుత్వం నార్మ్స్ ప్రకారం చాలా తక్కువ వచ్చే పరిస్థితి వచ్చింది. మొన్న కూడా హుద్‌హుద్ తుపాన్లో మేము ఇవ్వలేము అన్నారు. కానీ మనం ఏ మాత్రం వెనక్కుపోకుండా రైతులకు న్యాయం జరగాలి, కొంతవరకైనా రైతులకు ఉపయోగపడాలి, మళ్లీ రైతు తిరిగి కోలుకోవాలనే ఉద్దేశంతో ఈ నార్మ్స్ అన్నీ రివైజ్ చేశాము. ఇప్పుడు కూడా మీరు చూస్తే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నార్మ్స్ ప్రకారం వ్యవసాయంలో వచ్చే నష్టం దాదాపు రూ.298 కోట్లను గవర్నమెంట్

ఆఫ్ ఇండియా ఇచ్చే అవకాశం ఉంది. నేను అనౌన్స్ చేసిన నార్మ్స్ ప్రకారం చూస్తే వ్యవసాయంలో దగ్గర దగ్గర రూ.699 కోట్లు అయ్యే పరిస్థితి ఉంది. అంటే రూ.299 నుంచి రూ.699 కోట్లు అంటే రూ.400 కోట్లు అదనంగా పెరిగే అవకాశం ఉంది. అయినా పర్వాలేదు రైతాంగం కోలుకోవాల్సిన అవసరం ఉంది. అందుకనే ఈ ప్రభుత్వం రూ.699 కోట్లైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని నేను మీకు తెలియజేసుకొంటున్నాను.

అదే మాదిరిగా ఈ ప్రభుత్వానికి ఒక స్పష్టమైన వైఖరి ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో మీరొక్కసారి ఆలోచిస్తే ఒక్కొక్కసారి కరువొస్తుంది, ఒక్కొక్కసారి తుపాను వస్తోంది, ఈ రెండింటి వల్ల రాష్ట్రం ఎక్కువగా నష్టపోయే పరిస్థితి ఉంది. అయితే ఇలాంటి సందర్భంలో ప్రభుత్వం కూడా ఒక ప్రక్కన తాత్కాలికంగా ఏమి చేయాలో చేస్తూనే దీర్ఘకాలిక ప్రణాళికలను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉంది. నేను అందుకనే హామీనిస్తున్నాను. ఈ సంవత్సరం ఈ రెండు మూడు నెలల్లో ఎక్కడా త్రాగునీటి సమస్య ఉండదు, ఉపాధి సమస్య ఉండదు. అంతేకాకుండా మరోప్రక్క చూస్తే "నీరు-చెట్టు'' కార్యక్రమాన్ని తీసుకొచ్చాం. నేను రైతులందరికీ ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రజలకు కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. "నీరు-చెట్టు'' కార్యక్రమంలో మీరు భాగస్వాములు కండి. ఎక్కడికక్కడ రాబోయే రోజుల్లో మనం నీళ్లను పొదుపు చేసే విధంగా, భూగర్భ జలాలుగా మార్చే విధంగా మీరు కార్యక్రమాలను చేయాల్సిన అవసరం ఉంది. ఒక ఉద్యమ స్ఫూర్తితో "నీరు చెట్టు'' కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవాలి. దీంట్లో మీరు భాగస్వాములు కాండి అని ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను. ఎంత డబ్బైనా పర్వాలేదు ఖర్చు పెడదాం. ఎక్కడికక్కడ చెరువుల్లో పూడిక తీయడం, అదే మాదిరిగా చెరువులు చాలా వరకు వరుసగా ఉంటాయి, ఆ వరుసగా ఉండే చెరువుల కాలువలన్నింటినీ రిపేరు చేస్తే ఒక చెరువు నిండిన తర్వాత క్రింది చెరువుకు నీళ్లొచ్చే పరిస్థితి వస్తుంది. ఆ కార్యక్రమాన్ని చేయాల్సిన అవసరం ఉంది. అదే మాదిరిగా కాలువలన్నింటిలో పూడికలు తీసుకోవాలి. చివరి భూములకు కూడా నీళ్లను తీసుకుపోవాల్సిన అవసరం ఉంది. ఆ కార్యక్రమాన్ని చేయాల్సిన అవసరం ఉంది. అదే మాదిరిగా ఎక్కడికక్కడ అడవి ప్రాంతాల్లో గానీ, మెట్ట ప్రాంతాల్లో గానీ, చిన్న చిన్న చెరువులు ఇవన్నీ చేసుకొని భూగర్భ జలాలను పెంచుకోవాల్సిన అవసరం ఉంది. చెక్ డ్యామ్‌లన్నీ రిపేరు చేసుకోవాలి. జాతీయ ఉపాధి హామీ పథకంలో ఈ పనులను ఫోర్స్‌గా చేయాలని ఆదేశాలిచ్చాం, ఈ రెండు మూడు నెలలు ఉద్యమ స్ఫూర్తితో "నీరు-చెట్టు'' కార్యక్రమాన్ని తీసుకోవాల్సిన అవసరం ఉంది. అక్కడ కూడా నిధులు ఉన్నాయి, ఆ డబ్బును కూడా ఖర్చు పెడతాం. ఉపాధిని కల్పిస్తాం. అంటే అధ్యక్షా ఈరోజు ఈ ప్రభుత్వం ఆలోచించేది, తాత్కాలికంగా ఈ సమయంలో కరువుని ఏ విధంగా ఆదుకోవాలి, భవిష్యత్తులో కరువు ప్రాంతాన్ని ఆదుకోవడానికి మీడియం టర్మ్ గానీ, లాంగ్ టర్మ్ గానీ ప్రణాళికలను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ రోజు ఈ ప్రభుత్వం ఇంకోప్రక్కన చూస్తే భూగర్భ జలాలను పెంచడం ఒక ఎత్తైతే ఏవైతే ఇంట్రా రివర్ లింకేజీ చేసి గోదావరి నీళ్లను కృష్ణకు తీసుకురావాలని, గోదావరి నీళ్లు పెన్నానదికి రావాలని, ఈ విధంగా మనం

చేసుకోగలిగితే, అదే మాదిరిగా లెఫ్ట్ కెనాల్ ద్వారా గోదావరి నీళ్లను శ్రీకాకుళం వరకు తీసుకుపోయే పరిస్థితి ఉంది. అక్కడ కూడా వంశధార గానీ, ఇంకోప్రక్క చూస్తే నాగావళి గానీ సమృద్ధిగా నీళ్లున్నాయి. అవి రెండు లింక్ చేసుకుంటే కరువు లేకుండా చేసే పరిస్థితి ఉంది. ఈరోజు అందుకనే ఒక పద్ధతి ప్రకారం చెప్పాము. రాబోయే ఈ సంవత్సరం ఎదుర్కోవడం, రాబోయే రోజుల్లో ఏదైతే పట్టిసీమ ద్వారా నీళ్లను తెచ్చుకొని, కృష్ణాను ఉపయోగించుకొని తద్వారా రాయలసీమకు అరవైడెబ్బై టిఎంసీల నీటిని తీసుకుపోగలిగితే చాలా వరకు రవాణా సమస్యలు పరిష్కారమవుతాయి. ఇది చేయడమే కాకుండా భవిష్యత్తులో ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. ఈ రాష్ట్రానికి ఒక ప్రక్క సమస్యలున్నా గోదావరిలో సంవత్సరానికి మూడు వేల టిఎంసీల నీళ్లు సముద్రంలోకి పోతున్నాయి. ఆ నీళ్లను మనం ఉపయోగించుకోగలిగితే రాష్ట్రాన్ని కరువు నుంచి బయటకు తీసుకొచ్చే అవకాశం ఉంది. అందుకని ఒక ఫోకస్ అప్రోచ్ తీసుకున్నాం. కరువుకి – గోదావరి జలాలకు చాలా దగ్గర సంబంధం ఉందని మొన్నే నేను చెప్పాను. ఈ రాష్ట్రంలో కరువును పూర్తిగా పరిష్కరించాలంటే గోదావరి జలాలను మిగిలిన ప్రాంతాలకు మళ్లీస్తే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదు. అంతేకాకుండా ఈరోజు కేంద్ర ప్రభుత్వాన్ని మళ్లీ మళ్లీ మనం అభినందించాల్సిన అవసరం ఉంది. ఇటీవల కాలంలో మీరు చూస్తే ప్రధానమంత్రి గారు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత పార్లమెంటు సమావేశాలను నిర్వహించకముందే, ఏడు మండలాలను మన రాష్ట్రానికి కలుపుతూ ఒక ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చి, ఆ ఆర్డినెన్స్ పాస్ అయిన తర్వాత పార్లమెంటు సమావేశాలను ఏర్పాటు చేసి పోలవరం ప్రాజెక్టుకు అడ్డంకులు లేకుండా తొలగించిన విషయాన్ని మనం గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉంది.

దాని వల్ల ఈరోజు చాలా వరకు అడ్డంకులు తొలిగిపోయాయి. కానీ ఈసారి బడ్జెట్లో తక్కువ కేటాయించినా నిన్నా, మొన్నా మళ్లీ కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చి ఎంత డబ్బులు ఖర్చు పెడతారో అంతిస్తామనే పరిస్థితికి వచ్చారు. ఒక కాల పరిమితి ప్రకారం రాబోయే నాలుగు సంవత్సరాల్లో పోలవరం ప్రాజెక్టును పూర్తిగా పూర్తి చేసే బాధ్యత కేంద్ర సహకారంతో ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ఒక ప్రక్కన పోలవరం ప్రాజెక్టు పూర్తయితే, అదేమాదిరిగా తాత్కాలికంగా పట్టిసీమ ప్రాజెక్టు పూర్తయితే, హంద్రీనీవా, గాలేరు-నగరి, ఈ రెండు ప్రాజెక్టులనూ పూర్తి చేసుకోగలిగితే చాలా వరకు సమస్య పరిష్కారమవుతుంది. ఇంకొకప్రక్క తోటపల్లి వెనుకబడిన ప్రాంతం. ఎప్పుడూ కరువు, భూగర్భ జలాలు ఉన్నా ఆ నీళ్లు పైకి తీసుకోలేక చాలా ఇబ్బందులు పడుతూ పేదరికంలో ఉండే పరిస్థితి ఉంది. ఈ సంవత్సరం తోటపల్లి రిజర్వాయర్‌ని పూర్తి చేసి లక్షా ఇరవై వేల ఎకరాలకు నీళ్లిచ్చే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుందని నేను మీకు తెలియజేస్తున్నాను.

అదే మాదిరిగా ఇంకొక ప్రక్క వెలుగొండ ప్రాజెక్ట్ ఉంది. ప్రకాశం జిల్లాలో మెట్ట ప్రాంతాల్లో తీవ్రమైన కరువు ఉంది. దానిని కూడా మనం ఆదుకోవాల్సిన అవసరం ఉంది.

అందుకని ఆ ప్రాజెక్టుని కూడా పూర్తి చేయగలిగితే ప్రకాశం జిల్లాలోని మెట్ట ప్రాంతానికి కొంతవరకు ఉపయోగపడుతుంది. దానికి కూడా చాలా తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నాము. నేను ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరినీ కూడా కోరుతున్నాను. ఈరోజు కరువు అనేది ఒక పెద్ద సమస్య. ఏదో ఒక తుపాను వస్తే నాలుగు రోజులు ఉంటుంది కానీ, కరువు మాత్రం జీవితాంతం ప్రజలకు ఇబ్బందిని కలిగించే పరిస్థితి ఉంది. హుద్‌హుద్ తుపాను చూశాము. చాలా బాధ కలిగింది. చాలా నష్టం వాటిల్లింది. దగ్గరదగ్గర రూ.60 వేల కోట్లు నష్టం వచ్చింది. కానీ రాయలసీమలో ప్రతి సంవత్సరం ఈ కరువు వల్ల పౌష్టికాహారం తినకుండా అనునిత్యం మనోవేదన చెంది, వేసిన పంట చేతికి రాక మధ్యలో ఎండిపోతుంటే, చాలా ఆవేదనతో బాధపడే పరిస్థితి ఉంది. త్రాగాలంటే నీళ్లు లేక భూగర్భ జలాలు చాలా అడుక్కుపోయి, ఫ్లోరిన్ గానీ ఇవన్నీ వచ్చి ఆ నీళ్లు త్రాగితే మనుషులు వికలాంగులుగా తయారయ్యే పరిస్థితి వస్తోంది. ఇలాంటి సమస్యలన్నీ వచ్చాయి. అందుకనే ఈ ప్రభుత్వం ఇవన్నీ కూడా ఆలోచించిన తర్వాత ఒక సమగ్రమైన విధానంతో పూర్తిగా కరువును ఎదుర్కోవాలి, రాబోయే అయిదు సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కరువు రహిత రాష్ట్రంగా తయారు చేయడానికి అన్ని విధాలుగా ప్రణాళికలను తయారు చేసుకొంటున్నాం. (సభలో చప్పట్లు)

...

అందులో మొదటి విడతగా పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేయడం జరుగుతుంది. అదే విధంగా తోటపల్లి, హంద్రీ-నీవా సుజల స్రవంతి, గాలేరు- నగరి సుజల స్రవంతి ప్రాజెక్టులను పూర్తిచేస్తాం. అవేగాకుండా వెలిగొండ, వంశధార, నాగావళి ప్రాజెక్టులకు కూడా ప్రాధాన్యతనివ్వడం జరుగుతుంది. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ సహాయంతో పోలవరం ప్రాజెక్టును నిర్దేశించిన నాలుగు సంవత్సరాల కాలంలో ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేసి, ఆ తరువాత రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రాజెక్టు నిర్మాణాలను పూర్తిచేయడం జరుగుతుంది. కరువు ప్రాంతాలను పూర్తిగా ప్రభుత్వం ఆదుకునే బాధ్యతను తీసుకుంటుంది.

అధ్యక్షా, పట్టిసీమ ఎత్తిపోతల పథకమేదైతే ఉందో అక్కడ పెట్టే పంపులన్నీ కూడా మళ్లీ ఉపయోగపడతాయి. అక్కడ 30 పంపులను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం భావిస్తోంది. తద్వారా 1,500 టి.ఎం.సి.ల నీరు నిలిచే పరిస్థితి కల్గుతుంది. ఆ నిల్వ నీటిని ఎక్కడికక్కడ పంపుల ద్వారా లిఫ్ట్ చేసి అవసరమైతే మొబైల్ పంపులను ఏర్పాటుచేసుకుని అవసరమున్న రిజర్వాయర్లల్లో నీటిని నింపినట్లైతే తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయి. ఒక సంవత్సరం వర్షపాతం లేకపోయినా, వర్షపాతం తక్కువగా ఉన్నా తట్టుకునే శక్తి ఆ ప్రాంతానికి వస్తుంది.

అధ్యక్షా, ఈరోజున మీరు చూస్తున్నారు. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలున్నాయి. ఆయా జిల్లాల్లో వర్షపాతం తక్కువగా నమోదైంది. అదే విధంగా పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా నందు 63% వర్షపాతం తక్కువగా నమోదైంది. రాయలసీమ

ప్రాంతంలోనైతే 40% కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. కానీ, 63% కంటే తక్కువ వర్షపాతం నమోదైనా పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో పంటలొచ్చాయి. 40-45% కంటే తక్కువ వర్షపాతం నమోదైన తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పంటలు చేతికొచ్చాయి. కానీ, రాయలసీమ ప్రాంతంలోని అనంతపురం జిల్లాలో ఐదు లక్షల హెక్టర్ల విస్తీర్ణంలో వేరుశెనగ పంట నీటి కొరత కారణంగా, తక్కువ వర్షపాతం నమోదైన కారణంగా ఎండిపోయింది. అదే సమయంలో వేరుశెనగ పంటకు రెండు తడుల నీరు అందినట్లైతే ఆ సమస్య వచ్చేది కాదు. మామూలుగా వేరుశెనగ పంటకు కావల్సింది నాలుగైదు తడుల నీరే. అందులోకూడా రెండు తడులకుగాను వర్షం పడుతుంది. తద్వారా మరో రెండు తడులకు సకాలంలో వర్షం పడకపోతే, ఒక తడికి, రెండో తడికి మధ్యన నెల రోజుల సమయంలో వర్షం పడకపోతే మాత్రం పూర్తిగా వేరుశెనగ పంట ఎండిపోయ్యే ప్రమాదం ఉంది. రైతు పెట్టిన పెట్టుబడి వృథా అయ్యే అవకాశం ఉంది. తద్వారా రైతులు పూర్తిగా దిగులు చెంది, లేనిపోని అఘాయిత్యాలు చేసుకునే పరిస్థితి దాపురించింది. అందుకే ఈ ప్రభుత్వం చాలా స్పష్టంగా చెప్పింది. నేను సవాలు విసురుతున్నాను. గతంలో ఎవరూ తీసుకోని నిర్ణయాన్ని నేను తీసుకున్నాను. ప్రభుత్వం ముందుకు వచ్చి, రైతు అప్పుల కారణంగా, పంట చేతికి రాని కారణంగా ఆత్మహత్య చేసుకోవడానికి వీలు లేకుండా, ఒకవేళ అనివార్యకారణాల వల్ల ఆత్మహత్యకు పాల్పడిన రైతు కుటుంబానికి ఐదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుంది. లక్ష యాభై వేల వరకు రైతుకు ఉన్న అప్పును పూర్తిగా ప్రభుత్వమే తీర్చడమే గాకుండా మరో మూడు లక్షల యాభై వేల రూపాయలతో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని మళ్లీ బాగుచేసే ప్రయత్నం చేయడం జరిగింది. నేను ఒకటే రైతులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ధైర్యంగా ఉండండి. ప్రభుత్వం అండగా ఉంటుంది.

అధ్యక్షా, గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ కాలాన్ని ఒకసారి చూస్తే, 93% మంది రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయే విధంగా ఆయా ప్రభుత్వాలు నెట్టేశాయి. ఈరోజున రాష్ట్రానికి ఇబ్బందులొచ్చాయి. కొత్త రాష్ట్రం, ఆర్థికపరమైన ఇబ్బందులొచ్చాయి. సవాలక్ష సమస్యలున్నాయి. రాజధాని నగరం లేదు, నిధులు లేవు, పైగా ఆదాయం వచ్చే పరిస్థితులు కనబడడం లేదు. అయినప్పటికీ నేను ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలనే ఉద్దేశంతో ప్రతీ రైతుకూ లక్ష యాభై వేల రూపాయల చొప్పున రైతు రుణ మాఫీ పథకం ద్వారా అందించి, ఆదుకుని, రైతును రుణవిముక్తుడిని చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానిదేనని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ఫేజ్- 1 ద్వారా ఇప్పటికే రుణమాఫీ కార్యక్రమం పూర్తయింది. అదే విధంగా ఫేజ్-2 క్రింద రుణమాఫీ కార్యక్రమాన్ని సత్వరమే పూర్తిచేయడం జరుగుతుంది. ఈరెండింటి ద్వారా ప్రతీ రైతు ఎవరైతే వ్యవసాయం చేశారో వాళ్లందరికీ లక్ష యాభై వేల రూపాయల చొప్పున రైతు రుణ మాఫీ పథకం ద్వారా రుణ విముక్తి కల్గుతోంది. అందులో కూడా యాభై వేల రూపాయల రుణాన్ని పొందిన రైతుకు ఎలాంటి scale of finance లేకుండా పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత తీసుకుని ఆ రైతును రుణ విముక్తుడిని చేస్తోంది. అదే

విధంగా యాభై వేల రూపాయలకు పైబడి రైతు రుణం పొందినట్లైతే, ఒకవేళ యాభై వేల రూపాయలకంటే తక్కువగా చెల్లించాల్సి ఉంటే, అటువంటి రైతుకు కూడా one time settlement సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తోంది. పండ్ల తోటల పెంపకాన్ని చేపట్టే రైతుల విషయంలో ఎకరాకు పది వేల రూపాయల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించే కార్యక్రమాన్ని చేపడుతోంది. ప్రభుత్వానికి ఎన్నో ఇబ్బందులున్నాయి., ఆర్థికపరమైన ఒడిదుడుకులున్నాయి, సమస్యలున్నాయి. అయినప్పటికీ కూడా ప్రభుత్వం ఒకటే ఆలోచన చేసింది. సమస్యలున్నా సరే అన్ని సమస్యలనూ అధిగమించాలని ప్రభుత్వం ఆలోచన చేసింది. అవసరమైతే ఇంకా కొంత అప్పైనా సరే ప్రభుత్వం తప్పకుండా రైతాంగాన్ని ఆదుకోవాల్సి ఉందని భావించి, వ్యవసాయాన్ని మళ్లీ లాభసాటిగా చేయాలని, మళ్లీ రైతు కళ్లలో ఆనందం చూడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందనే విషయాన్ని సభాముఖంగా తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, రాష్ట్రంలో ఇంత పెద్దయెత్తున కరువు పరిస్థితులు నెలకొని ఉన్నాయి. పశుసంవర్థక శాఖకు సంబంధించి 4.30%, మత్స్యశాఖకైతే 17.31%, వ్యవసాయంలోనైతే పాయింట్ 56% (.56%) మొత్తం కలిపి 5.90% ఈరోజున గ్రోత్ రేట్ వచ్చే పరిస్థితి ఏర్పడింది. మామూలుగా మైనస్ పర్సంటేజ్ వచ్చే దాన్ని మనం తీసుకున్న చర్యల వల్ల చాలా వరకు నిలవగలిగాం. భవిష్యత్తులో కూడా వ్యవసాయంలో soil testing దగ్గర్నుంచి వ్యవసాయ ఉత్పత్తులను రైతు అమ్ముకునే వరకు, value addition వరకు ఏ విధంగా వృద్ధిలోకి తేవాలో ఆలోచించి ప్రభుత్వం Primary Sector Missionను ఏర్పాటు చేసింది. ప్రైమరీ సెక్టార్ మిషన్ ఏర్పాటు చేయడం విషయంలో ఎక్స్‌పర్ట్స్ సలహాలు, సూచనలు తీసుకోవడమే గాకుండా ఇక్రిశాట్ సహాయంతో ఒక ప్రాజెక్టు రిపోర్ట్‌ను తయారుచేయడం జరిగింది. ఇవన్నీ చేయడం వల్ల వ్యవసాయ రంగానికి పూర్వవైభవం తేవాలని, ప్రతీ రైతు ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేయాలని, వ్యవసాయ రంగంలో ఆధునీకరణ చేయడం కొరకు ప్రభుత్వం అనేక రకాలుగా ప్రయత్నం చేస్తోంది. అనేక వినూత్నమైన ప్రయోగాలను ప్రభుత్వం చేస్తోంది. తత్ఫలితంగా వ్యవసాయ ఖర్చులు తగ్గించడమే గాకుండా ఆధునీకరణ చేయడం వల్ల కూడా రైతు ఆదాయాన్ని పెంచడం జరుగుతోంది. అన్ని ప్రయత్నాలను ప్రభుత్వం చేసి, ఎట్టిపరిస్థితుల్లో కూడా రైతాంగాన్ని ఆదుకునే ప్రయత్నం చేస్తుంది.

అధ్యక్షా, రాయలసీమ ప్రాంతంలోని నాలుగు జిల్లాలున్నాయి. ముఖ్యంగా అనంతపురం జిల్లాలో నీటికి సంబంధించిన విషయంలో చాలా బాధేసే పరిస్థితి నెలకొని ఉంది. అందుకే ప్రభుత్వం వినూత్నంగా ఒక ఆలోచన చేసింది. జిల్లాలో ప్రధానమైన పంటగా వేరుశెనగ పంట ఉంది. వేరుశెనగ పంటకు అవసరమైనప్పుడు రెండు, మూడు తడులకు నీరును అందించే ఏర్పాటు చేసినట్లైతే రైతుకు శెనగపంట చేతికి వస్తుంది. అందుకోసం sprinkler irrigation ద్వారా వేరుశెనగ పంటకు నీరందించే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోంది. తద్వారా మొదటి

దశలో లక్ష యాభై వేల ఎకరాలకు sprinkler irrigation ద్వారా నీరందించి, వేరుశెనగ పంట సీజన్‌లో మొత్తం నాలుగైదు లక్షల ఎకరాలకు రెండు, మూడు తడులకు నీరు ఇవ్వగల్గితే రైతుకు పూర్తిగా పంట చేతికి అందుతుంది. ప్రభుత్వం ఈ సంవత్సరంలో sprinkler irrigation, drip irrigation ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఇంతవరకు ఐదు లక్షల హెక్టార్ల భూమికి నీరందించడం జరిగింది. ఈ సంవత్సరంలోనే మరో ఐదు లక్షల హెక్టార్లకు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా, స్ప్రింక్లర్ ఇరిగేషన్ ద్వారా నీరందించాలని ప్రభుత్వం ప్రణాళికను సిద్ధం చేసుకుంటోంది. ఒకవైపు రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భ జలాలను పెంచుకోవడం, మరో వైపున నీటిని సమర్ధవంతంగా ఉపయోగించుకోవడానికి drip irrigation, sprinkler irrigation ద్వారా అధునాతన పద్ధతులను వ్యవసాయ రంగానికి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

మూడవ విషయం మన రాష్ట్రంలో ఉండే మిగులు నీరు గోదావరి నదిలో ఉంది. ఆ నీటిని తీసుకువచ్చి మిగిలిన ప్రాంతాల్లో కూడా వినియోగించుకోగల్గితే అవసరమైతే లిఫ్ట్ అయినా పర్వాలేదు గానీ ఆ నీటిని పూర్తిగా ఇతర కరువు పీడిత ప్రాంతానికి తీసుకురాగల్గితే పూర్తిగా కరువును నివారించవచ్చు. తద్వారా మన రాష్ట్ర భవిష్యత్తు మారే పరిస్థితి కల్గుతుంది. అన్ని అంశాలకు సంబంధించి ప్రభుత్వం ఒక పద్ధతి ద్వారా ప్రణాళికలను సిద్ధం చేసుకుంది. తొందరలోనే అన్ని ప్రణాళికలనూ రాష్ట్ర వ్యాప్తంగా అమలుచేస్తామనే విషయాన్ని తెలియజేసుకుంటూ మళ్లీ ఒకసారి నేను రైతులకందరికీ ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అన్ని చర్యలూ చేపడుతోంది. రైతు సంక్షేమం కొరకు అన్ని ప్రయత్నాలనూ ప్రభుత్వం చేస్తోంది. రాష్ట్రంలోని కరువు పరిస్థితులను ప్రభుత్వం సమర్ధవంతంగా ఎదుర్కొంటుంది. సభలో ఉండే ఎమ్మెల్యేలందరినీ కూడా కోరుతున్నాను. రేప్పొద్దున మీరంతా కరువునెదుర్కొంటున్న ప్రాంతంలోని రైతులకు అండగా ఉండండి. నిధుల కొరత లేదు. ఎంత డబ్బైనా గానీ ప్రభుత్వం ఇవ్వడానికి ముందుంటుంది. తాగునీటికి గానీ, పశుగ్రాసానికి గానీ, ఉపాధికి అవసరమైన డబ్బులు గానీ, పంట నష్టం కారణంగా రైతులకిచ్చే ఇన్‌పుట్ సబ్సిడీ విషయంలో గానీ రైతును పూర్తిగా ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకుంటుంది. రాబోయే సీజన్‌లో మళ్లీ రైతులు గానీ, కూలీలు గానీ వారి వారి వృత్తులు చేసుకునే వరకు, వారు ఇబ్బందులను పూర్తిగా అధిగమించేందుకు గాను ఈ ప్రభుత్వం ఎంత డబ్బైనా గానీ వెచ్చించేందుకు సిద్ధంగా ఉందనే విషయాన్ని మరొకసారి తెలియజేసుకుంటూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను.

(సభలో చప్పట్లు)

MR.SPEAKER: Now, let us move on to the Demands.
Yes, Minister for Housing and Sanitation.

SMT. KIMIDI MRUNALINI (Minister for Rural Development, Housing & Sanitation): Sir, with your permission I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.897,41,54,000/- under Demand No. XVIII(18) - Housing.

SRI RAVELA KISHORE BABU (Minister for Social Welfare & Empowerment) I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.2692,61,70,000/- under Demand No. XXI (21) – Social Welfare"..

SRI RAVELA KISHORE BABU (Minister for Tribal Welfare): I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1115,30,42,000/- under Demand No. XXII (22) – Tribal Welfare".

SRI KOLLU RAVINDRA (Minister for B.C. Welfare & Empowerment, Handlooms and Excise): I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 3231,44,83,000/- under Demand No. XXIII (23) – Backward Classes Welfare.

SRI PALLE RAGHUNATHA REDDY: (Minister for Information & Public Relations, Information Technology & Communications, NRI Affairs, Telugu Language & Culture and Minority Welfare & Empowerment): I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 378,81,29,000/- under Demand No. XXIV (24) – Minority Welfare".

SRI PALLE RAGHUNATHA REDDY: (Minister for Information & Public Relations, Information Technology & Communications, NRI Affairs, Telugu Language & Culture and Minority Welfare & Empowerment): On behalf of Minister for Women and Child Welfare, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1137,51,20,000/- under Demand No. XXV (25) – Women, Child and Disabled Welfare.

MR.SPEAKER: All the Demands are moved. Cut Motions from 1 to 61 are deemed to have been moved.

**(Ref.Annexure No.1)**

సభ వాయిదా పడే ముందు, రేపు శ్రీ మన్మధనామ సంవత్సరం ఉగాది పర్వదినం. ఈ సందర్భంగా శాసనసభ్యులందరికీ, తెలుగు ప్రజలందరికీ కూడా హృదయపూర్వక శుభాకాంక్షలు. రాబోయే సంవత్సరంలో కొత్త రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ, సభను వాయిదా వేయడమైనది. మార్చి 23వ తేది, సోమవారం ఉదయం 9.00 గంటలకు సభ సమావేశమవుతుంది.

(The House then adjourned at 2.11p.m. to meet again at 9.00 a.m. on Monday, the 23rd of March, 2015)

* * *